



GST NO: 36ACPPF9587L2ZM TELTEL/2013/53323

# సమయజ్యోతి

ప్రతీ అక్షరం - ప్రజలకోసం

తెలుగు దిన పత్రిక

CELEBRATING 12TH YEAR ANNIVERSARY


సంపుటి: 12 | సంచిక : 28 | పేజీలు: 12 | ఆదిలాబాద్ | వెల: రూ.01 | ఆదివారం 30 మార్చి 2025 | ఎడిటర్: ఫైసల్ ఖాన్



1959 - 2024
దివంగత షఫీఉల్లా ఖాన్
మాజీ మేనేజింగ్ ఎడిటర్

# సుక్మా జిల్లాలో భారీ ఎన్‌కౌంటర్..

## 20 మంది మావోయిస్టులు మృతి



కొత్తగూడెం సమయజ్యోతి, మార్చి 29:

ఛత్తీస్ గఢ్ దండకారణ్యంలో మరోసారి తుపాకుల మోత మోగింది పచ్చటి ప్రకృతి వనంలో నెత్తు టేర్లు పారాయి. భద్రతా దళాలు, మావోయిస్టులకు మధ్య శనివారం ఉదయం జరిగిన భీకర పోరులో 20 మంది మావోయిస్టులు మృతి చెందారు. సుక్మా జిల్లా గోగుండ అటవీ ప్రాంతంలో మావోయిస్టులు ఉన్నారన్న విశ్వసనీయ సమాచారం మేరకు సీఆర్పీఎఫ్, డీఆర్జీ భద్రతా దళాలు సంయుక్తంగా సెర్చింగ్ ఆపరేషన్ నిర్వహించాయి. ఈ క్రమంలో వారికి తారాసపడిన మావోయిస్టులు.. జవాన్లపై కాల్పులు జరిపారు. అప్పటికే ఆ ప్రాంతంలో భారీగా మోహరించిన భద్రతా దళాలు నలుదిక్కులా చుట్టూ ముట్టి ఎదురుకాల్పులను ప్రారంభించాయి. ఇరు వర్గాల మధ్య విడతలవారీగా ఉదయం నుంచి కాల్పులు కొనసాగుతూనే ఉన్నాయి. మృతుల్లో డీవీసీఎం జగదీశ్ కూడా ఉన్నట్లు సమాచారం. ఇప్పటి వరకు సుమారు 20 మృతదేహాలను స్వాదీనం చేసుకున్నట్లు ప్రాథమికంగా తెలుస్తున్నది. భద్రతా బలగాల కాల్పుల్లో మరికొందరు మావోయిస్టులు తీవ్రంగా గాయపడినట్లు పోలీసు వర్గాలు పేర్కొన్నాయి. ఆపరేషన్ 'కగార్'లో భాగంగా దండకారణ్యంలో మావోయిస్టుల వేట కొనసాగుతున్నది. ఇటీవల ఛత్తీస్‌గఢ్ జిల్లాల్లో జరిగిన పలు ఎన్‌కౌంటర్లను ఉద్దేశించి కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా.. ఎక్స్ వేదికగా ప్రకటన చేశారు.

మిగతా 2 లో








పాఠకులకు, ప్రకటన కర్తలకు, ప్రజా ప్రతినిధులకు, అధికారులకు అనధికారులకు, పత్రికా సిబ్బందికి రంజాన్ పండుగ శుభాకాంక్షలు

ఇట్లు

సమయజ్యోతి
తెలుగు దినపత్రిక

మీ యాజమాన్యం.


# వెనుకాడవద్దు

- హైదరాబాద్‌లో లింక్ రోడ్ల నిర్మాణం
- ట్రాఫిక్ రద్దీని తగ్గించేలా నిర్మాణాలు
- భూసేకరణకు వెనకాడకుండా రోడ్లు
- అధికారులతో సమీక్షలో సీఎం రేవంత్ రెడ్డి



2 లో

# తెలంగాణ జెన్‌కో నామినేషన్

### హిమాచల్ నుంచి విద్యుత్ కొనుగోళ్లు

### సిఎం సుఖ్వీందర్ సమక్షంలో ఎంవోయూ

### నిరంతరంగా విద్యుత్ లభ్యతే కారణమన్న భట్టి

సిమ్లా,మార్చి29(సమయజ్యోతి):

తెలంగాణలో వేగంగా పెరుగుతోన్న విద్యుత్ డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకొని అవసరమైన విద్యుత్ కొనుగోలుకు ప్రభుత్వం సిద్ధమయ్యింది. ఈ మేరకు హిమాచల్‌తో ఒప్పందాన్ని చేసుకుంది. గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఛత్తీస్‌ఘడ్‌తో ఒప్పందం చేసుకోగా ఇప్పుడు హిమాచల్‌తో ప్రబుత్వం ఎంవోయూ కుదుర్చుకుంది. తెలంగాణ క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీ- 2025' ప్రకారం పర్యావరణ పరిరక్షణకు హిమాచల్ ప్రదేశ్‌తో విద్యుత్ ఒప్పందం చేసుకోవడం జరిగిందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. విద్యుత్ భద్రతను పెంచుకునే అంశంలో రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. హిమాచల్‌ప్రదేశ్ రాష్ట్ర భాగస్వామ్యంతో ఆర్థికంగా మేలైనది, స్వచ్ఛమైన విద్యుత్‌ను పొందేందుకు ఈ ఒప్పందం గొప్ప ముందడుగన్నారు. శనివారం ఆయన హిమాచల్ రాజధాని సిమ్లాలో ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి సుఖ్వీందర్ సింగ్ సుఖుతో సమావేశమైన భట్టి.. విద్యుత్ ఒప్పందం కుదుర్చుకున్నారు.థర్మల్ పవర్‌తో పోల్చినప్పుడు జల విద్యుత్ వ్యయం తక్కువగా ఉంటుందని భట్టి అన్నారు. అంతేకాకుండా థర్మల్ పవర్ ఉత్పత్తి ఖర్చు ఏటా పెరుగుతూ ఉండగా.. హైడల్ విద్యుత్ ఉత్పత్తి ఖర్చు క్రమంగా తగ్గుతూ వస్తోందన్నారు. ఎక్కువ జీవనదులు ఉన్న రాష్ట్రం కావడంతో సంవత్సరంలో 9 నుంచి 10 నెలల పాటు నిరంతర హైడల్ పవర్ ఉత్పత్తికి అనువుగా ఉంటుందని అన్నారు. ఇక్కడ విద్యుత్ సరఫరా అధికంగా ఉండడమే ఒప్పందానికి కారణమన్నారు. ఈ ఒప్పందం ద్వారా తెలంగాణ ప్రజలకు తక్కువ ధరకు, పర్యావరణ హితమైన విద్యుత్‌ను అందించేందుకు అవకాశం ఉంటుంది. ఈ ప్రాజెక్టులను తెలంగాణ జెన్‌కో నామినేషన్ విధానంలో చేపడుతుందని భట్టి తెలిపారు. తెలంగాణలో నిరంతర విద్యుత్‌కు అంతరాయం లేకుండా అసవరమైన మేరకు కొనుగోలు చేస్తున్నామని అన్నారు. ప్రజలపై భారం పడకుండా కూడా జాగ్రత్తలు తీసుకున్నామని డిప్యూటి సిఎం భట్టి అన్నారు



### బీసీ రిజర్వేషన్‌పై బీజేపీ చిత్తశుద్ధిని

# చాటుకోవాలి

### నాడు బీసీలకు బీఆర్ఎస్ పెద్దపీట..

### పలు ఉన్నత స్థానాలు

### మోసం చేస్తే గుణపాఠం తప్పదు : కవిత

హైదరాబాద్, మార్చి29(సమయజ్యోతి):



బీసీల రిజర్వేషన్ బిల్లుపై బీజేపీ పార్టీ చిత్తశుద్ధిని చాటుకోవాలని ఎమ్మెల్సీ కవిత అన్నారు. కామారెడ్డిలో శనివారం బీసీ రౌండ్ టేబుల్ సమావేశంలో ఆమె మాట్లాడుతూ రాష్ట్ర చట్టసభలు ఆమోదించిన బీసీ బిల్లుల స్థితిపై ప్రభుత్వం ప్రకటన చేయాలని కోరారు. ఈ బిల్లులను కేంద్రం ఆమోదించడంపై కాంగ్రెస్, బీజేపీ పార్టీలు సమాధానం చెప్పాలని అన్నారు. మాజీ సీఎం కేసీఆర్ నిర్వహించిన సమగ్ర కుటుంబ సర్వేలో బీసీల జనాభా 52 శాతం అని తేలిందని ఎమ్మెల్సీ కవిత గుర్తుచేశారు. కాంగ్రెస్ చేసిన కుల సర్వే ద్వారా బీసీల జనాభా తగ్గించి.. ఓసీల జనాభాను పెంచారని ఎమ్మెల్సీ కవిత మండిపడ్డారు. గ్రామాల వారీగా కులాల వారీగా ప్రభుత్వం జనాభా లెక్కలు బయటపెట్టాలని డిమాండ్ చేశారు. డెడికేటెడ్ కమిషన్ నివేదికను ఎందుకు బయటపెట్టడం లేదని ప్రశ్నించారు. ఎంబీసీ కులాలకు మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిందని అన్నారు. ఇంత వరకు ఎంబీసీ మంత్రిత్వ శాఖ ఎందుకు ఏర్పా చేయలేదని నిలదీశారు. కామారెడ్డి డిక్లరేషన్‌లో కేవలం రాజకీయ రిజర్వేషన్లు పెంచుతామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని తెలిపారు. కానీ తమ పోరాటం వల్ల విద్యా, ఉద్యోగ రంగాల్లో కూడా ప్రభుత్వం బీసీలకు రిజర్వేషన్లను పెంచుతూ చట్టాలు చేసిందని ఎమ్మెల్సీ కవిత గుర్తుచేశారు. పదేళ్ల బీఆర్ఎస్ పార్టీ హయాంలో బీసీలకు లక్షా 55 వేల కోట్లకు పైగా ఖర్చు చేశామని ఎమ్మెల్సీ కవిత చెప్పారు. కులవృత్తులను బలోపేతం చేస్తుంటే కొంత మంది ఎగతాళి చేశారని అన్నారు. కానీ గత 15 నెలలుగా కులవృత్తులు ఏ విధంగా కుదేలయ్యాయో చూస్తున్నామని చెప్పారు. బీసీ నాయకత్వం బలపడడానికి ఐదుగురిని రాజ్యసభకు, 8 మందికి ఎమ్మెల్సీ,58 మందికి కార్పొరేషన్ చైర్మన్ల పదవిని ఇచ్చామని గుర్తుచేశారు. బీఆర్ఎస్ పార్టీ బీసీలకు పెద్దపీట వేసిందని ఉద్ఘాటించారు. ఉస్మానియా యూనివర్సిటీ వీసీ పదవి ఎప్పుడూ బీసీలకు దక్కలేదని ఎమ్మెల్సీ కవిత చెప్పారు. మొట్టమొదటి సారిగా రవీందర్ యాదవ్‌ను కేసీఆర్ వీసీగా నియమించారని ఎమ్మెల్సీ కవిత చెప్పారు. అడ్వొకేట్ జనరల్‌గా బీసీ బిడ్డ అయిన ప్రసాద్‌ను నియమించిన ఘనత కేసీఆర్‌దని తెలిపారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం డబ్ల్యూఎస్ రిజ రేషన్లు తీసు కొచ్చిం దని.. దాంతో తెలం గాణలో రిజర్వేషన్లు 54 శాతం అమలవు తున్నాయని అన్నారు

# సన్నబియ్యంతో అదనంగా

# 2800 కోట్ల భారం

### సన్నబియ్యం పంపిణీ చారిత్రాత్మక నిర్ణయం

### దేశంలో తెలంగాణలో మాత్రమే

### పంపిణీ-నేడు సిఎం రేవంత్ చేతుల మీదుగా ప్రారంభం-పౌర సరఫరాల మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి



సూర్యాపేట,మార్చి29(సమయజ్యోతి):

సన్నబియ్యం పంపిణీ రాష్ట్ర చరిత్రలో నిలిచి పోయే కార్యక్రమమని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా ఉగాది రోజున ఇది ప్రారంభం కానుందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు.

మిగతా 2 లో

# రెండురోజుల్లో రైతు భరోసా నిధులు జమ

### ఖమ్మంలో వ్యవసాయమంత్రి తుమ్మల వెల్లడి

ఖమ్మం,మార్చి29(సమయజ్యోతి):



మరో రెండు రోజుల్లో రైతు భరోసా నిధులు 90 శాతం మంది రైతుల ఖాతాల్లో జమ అవుతాయని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు చెప్పారు. శనివారం మంత్రి ఖమ్మంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, హైదరాబాద్ ఓఆర్ఆర్ లోపల వ్యవసాయ భూములు పరిశీలించడం జరుగుతుందని, అవి మినహా మిగతా వ్యవసాయ భూములకు రైతుబంధు నిధులు మరో రెండు రోజుల్లో జమ అవుతాయని చెప్పారు. ఉగాది రోజున ఖమ్మం జిల్లాలో పామాయిల్ ఫ్యాక్టరీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయనున్నట్లు- మంత్రి చెప్పారు. కొత్తగూడెం పట్టణంలో ఎయిర్ పోర్టు నిర్మించాలని కేంద్రమంత్రిని కలిసి కోరటం జరిగిందని, ఈ ప్రాంతంలో ఎయిర్ పోర్టు ఏర్పాటు- చేస్తే దక్షిణ అయోధ్య గా భాసిల్లుతున్న భద్రాచలం దివ్య క్షేత్రం మరింత ప్రాచుర్యం పెరుగుతుందన్నారు. ఖమ్మం, వరంగల్, హైదరాబాద్, ఆదిలాబాద్ మీదుగా జాతీయ రహదారుల నిర్మాణం వేగంగా జరుగుతోందన్నారు. యాదాద్రి భద్రాద్రి జాతీయ రహదారి వల్ల గోదావరి పరివాహక ప్రాంతాలు మరింత అభివృద్ధి చెందుతాయన్నారు

మొదటి పేజీ తరువాయి

## సుక్మా జిల్లాలో భారీ ఎన్‌కౌంటర్..

2026 మార్చి 31 నాటికి మావోయిజాన్ని పూర్తిగా నిర్మూలించడమే లక్ష్యంగా ఆపరేషన్ కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. ప్రస్తుతం జరుగుతున్న పరిణామాల దృష్ట్యా నక్షలిజాన్ని తుద ముట్టించడమే లక్ష్యంగా కేంద్రం వ్యూహాలు రచించినట్టు అవగతమవుతుంది. బస్తర్ రేంజ్ పరిధిలో జరిగిన ఎదురు కాల్పుల్లో ఇప్పటివరకు సుమారు 100 కి పైగానే మావోయిస్టులు మృతి చెందారు. ప్రస్తుతం సుకుమా జిల్లాలో కొనసాగుతున్న ఈ ఆపరేషన్లో మృతుల సంఖ్య ఇంకా పెరిగే అవకాశం ఉంది. ఆ ప్రాంతంలో ఇంకా ఎదురు కాల్పులు కొనసాగుతున్నాయి. ఈ ఘటనపై ఉన్నతాధికారులు అధికారికంగా ధ్రువీకరించాల్సి ఉంది.

మొదటి పేజీ తరువాయి

# వెనుకాడవద్దు

**హైదరాబాద్,మార్చి 29(సమయజ్యోతి):**

హైదరాబాద్ నగరంలో ప్రజావసరాలకు అనుగుణంగా లింక్ రోడ్ల నిర్మాణం చేపట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. రోడ్ల విస్తరణకు అవసరమైన చోట భూసేకరణ చేపట్టాలని, ధర ఎక్కువైనా వెనక్కి పోవద్దని అన్నారు. ఆయా రహదారుల నిర్మాణంతో ప్రయాణికుల ఇబ్బందులు తొలగిపోవడంతో పాటు వారికి సమయం కలిసి వచ్చేలా ఉండాలని, ఈ క్రమంలో అదనపు భూసేకరణకు కొంత అధిక వ్యయమైనా వెనుకాడవద్దని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. రాజధాని నగరంతో పాటు హెచ్ఎండీఏ పరిధిలో హైదరాబాద్ రోడ్డు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో చేపడుతున్న అనుసంధాన రహదారుల నిర్మాణం, విస్తరణపై ఐసీసీసీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శనివారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా 49 రోడ్ల నిర్మాణం, విస్తరణపై ముఖ్యమంత్రి పలు సూచనలు చేశారు. వివిధ ప్రాంతాల మధ్య అనుసంధానత పెంచడం, ప్రజలు ఎటువంటి అవాంతరాలు లేకుండా రాకపోకలు సాగించేందుకు వీలుగా రహదారుల నిర్మాణం ఉండాలని సీఎం ఆదేశించారు.

ఈ క్రమంలో విశాల ప్రజా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకోవాలని సీఎం అన్నారు. అనుసంధాన రహదారుల నిర్మాణం, ప్రస్తుతం ఉన్న రహదారుల విస్తరణ విషయంలో భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు. సమీక్షలో ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు శ్రీనివాసరాజు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ముఖ్యమంత్రి ప్రిన్సిపల్ కార్యదర్శులు వి.శేషాద్రి, చంద్రశేఖర్‌రెడ్డి, సీఎం స్పెషల్ సెక్రటరీ అజిత్ రెడ్డి, హెచ్ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి దానకిశోర్ తదితరులు పాల్గొన్నారు

మొదటి పేజీ తరువాయి

# సన్నబియ్యంతో అదనంగా 2800 కోట్ల భారం

ఉగాది రోజు ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో పాటు మొత్తం కేబినెట్, ఎంపీలు హాజరు కాబోతున్నారని తెలిపారు. ప్రతి కార్యకర్త కుటుంబ సమేతంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నాలని చెప్పారు. శనివారం మెల్లచెరువు, చింతలపాలెం, మఠంపల్లి, మండలాల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతల సమావేశంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. తెల్లరేషన్ కార్డ్ దారులకు మూడు రంగుల కార్డ్... ఉన్నతులకు గ్రీన్ కార్డ్ అందజేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమైందని అన్నారు. రాష్ట్రంలో 84శాతం జనాభాకు మేలు చేసే కార్యక్రమం చేపట్టబోతున్నామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఉగాది రోజున ఆదివారం హుజూర్‌నగర్ వేదికగా ఈ పథకాన్ని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రారంభిస్తారని తెలిపారు. ఏప్రిల్ 1 నుంచి అర్హులందరికీ రాష్ట్రవ్యాప్తంగా పంపిణీ చేస్తామని చెప్పారు. రాష్ట్రంలో కొత్తగా మరో 30 లక్షల మందిని రేషన్‌కు అర్హులుగా గుర్తించబోతున్నట్లు వెల్లడించారు. పేదలకు త్వరలో ఉప్పు, పప్పు, చింతపండు వంటి సరకుల్ని కూడా రేషన్‌దుకాణాల ద్వారా అందిస్తామని చెప్పారు. దొడ్డుబియ్యం స్థానంలో సన్నబియ్యం పంపిణీ వల్ల రాష్ట్రంపై రూ.2,800 కోట్ల అదనపు భారం పడనుంది. ఆ భారాన్ని భరించాలని కేంద్రాన్ని కోరామని అన్నారు. దేశంలోనే పేదలకు సన్నబియ్యం అందిస్తున్న రాష్ట్రం తెలంగాణ మాత్రమేనని అన్నారు. దేశంలో సన్నబియ్యం పంపిణీ చేస్తున్న తొలి రాష్ట్రంగా తెలంగాణ చరిత్రలో నిలవబోతోందని పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. రాష్ట్రంలో దాదాపు 84 శాతం మంది పేదలకు ఉచితంగా సన్నబియ్యం అందించబోతున్నామని చెప్పారు. ప్రతి లబ్ధిదారుకు 6 కిలోల బియ్యం ఇస్తాం. తెలంగాణ వ్యాప్తంగా ఎక్కడైనా రేషన్ తీసుకోవచ్చని కూడా తెలిపారు. అధికారుల వద్ద ఉన్న జాబితాలో పేరుంటే కార్డులేకపోయినా రేషన్ తీసుకోవచ్చన్నారు. నా సుదీర్ఘ రాజకీయ అనుభవంలో ఇంత మంచి సంక్షేమ పథకాన్ని చూడలేదన్నారు. రేషన్‌కార్డుపై ప్రధాని ఫొటో గురించి ప్రభుత్వం ఇంకా నిర్ణయం తీసుకోలేదని అన్నారు. కొత్తగా జారీచేసే వాటితో కలిపి రాష్ట్రంలో రేషన్‌కార్డుల సంఖ్య కోటికి, లబ్ధిదారులు 3.10 కోట్ల మంది అవుతారని అంచనా వేస్తున్నట్లు వెల్లడించారు. సన్న బియ్యాన్ని రాష్ట్ర అవసరాలకే వాడతాం. ఎఫ్‌సీఐకి ఇవ్వం. దొడ్డు బియ్యం మాత్రమే ఇస్తామని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వివరించారు.

## రవీంద్రభారతిలో ఉదయం పంచాంగ శ్రవణం

### ఉగాది పురస్కారాలు అందచేయనున్న ప్రభుత్వం

### ఉగాది శుభాకాంక్షలు తెలిపిన గవ్నర్, సిఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్,మార్చి29(సమయజ్యోతి):**

విశ్వావసు ఉగాది వేడుకలు రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం పదిగంటలకు రవీంద్రభారతిలో జరుగనున్నాయి. ఈ మేరకు సాంస్కృతిక శాఖ ఏర్పాట్లు చేసింది. పంచాంగ శ్రవణంతో పాటు, ఉగాది పురస్కారాలను సిఎం రేవంత్ రెడ్డి అందచేయనున్నారు. వివిధ రంగాలకు చెందిన వారికి ప్రభుత్వం పురస్కారాలు ప్రకటించింది. ఉగాది వేడుకల నిర్వహణ గురించి వివిధ శాఖల అధికారులతో దేవాదాయ ధర్మాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శ్రీమతి శైలజ రామయ్యర్ చర్చించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎ రేవంత్ రెడ్డి, గౌరవ మంత్రివర్యులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీమతి శాంతికుమారి , ఇతర ప్రముఖులు హాజరుకానున్నారు. ఈ సందర్భంగా ఉగాది పచ్చడి పంపిణీ, పంచాగ శ్రవణం, ఇతర సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయి.. ఇదిలావుంటే ఉగాదిని పురస్కరించుకుని రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ తెలుగు ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. సిఎం రేంవత్ రెడ్డి సహా మంత్రులు, ఇతర నాయకులు ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. విపక్షనేత మాజీ సిఎం కెసిఆర్ ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలిపారు.

## కొడంగల్ ప్రజలు ఇచ్చిన శక్తితోనే పాలన

### వారి సమస్యలు తీర్చేందుకు ఎప్పడూ సిద్దమే

### ఇఫ్తార్ విందులో పాల్గొన్న సిఎం రేవంత్

**కొడంగల్,మార్చి29(సమయజ్యోతి):**

తెలంగాణను పాలించే శక్తిని కొడంగల్ ప్రజలు తనకు ఇచ్చారని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. కొందరికి వాళ్ల కుర్చీ పోయిందన్న బాధ ఉండొచ్చు..వాళ్లను పట్టించుకోవద్దని అన్నారు. తానేం చేస్తానో... ఏం చేయనో... మీకంటే ఎక్కువగా ఎవరికీ తెలియదని చెప్పారు. శనివారం కొడంగల్‌లో సీఎం రేవంత్ రెడ్డి పర్యటించారు. పలు భివృద్ధి కార్యక్రమాల్లో రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ముస్లింలకు ఎక్కువ అవకాశాలు కల్పించింది కాంగ్రెస్ పార్టీనే అని సీఎం రేవంత్ రెడ్డి గుర్తుచేశారు. కొడంగల్‌లో ముస్లింల అభివృద్ధికి.. ఎమ్మెల్యే నిధుల నుంచి 25శాతం మంజూరు చేశామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఒక్క సంతకంతో కొడంగల్‌కు అన్నీ వస్తాయని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. కొడంగల్‌లో ఇఫ్తార్ విందు కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఒక్క సంతకంతో కొడంగల్‌కు అన్నీ వస్తాయని... మీరు వెళ్లి ఎవరినో అడగాల్సిన పని లేదని అన్నారు. చిట్టీ రాసిస్తే చాలు తాను కొడంగల్‌కు వచ్చి అన్నీ సమస్యలు పరిష్కరిస్తానని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

# మయన్మార్‌లో వరుస భూకంపాలు

### భూ ప్రకంపనలతో వణికిపోతున్న జనాలు-ఇప్పటికే వేయి దాటిన మృతుల సంఖ్య

### ము÷-మరంగా సహాయక చర్యలు-భారత్ సాయం అందచేత...ఆపరేషన్ బ్రహ్మగా నామకరణం




**న్యూఢిల్లీ,మార్చి29(సమయజ్యోతి):**

మయన్మార్, థాయ్‌లాండ్‌లో సంభవించిన భూకంపం తీవ్ర విషాదాన్ని మిగలల్చింది. మయన్మార్‌లో మరోమారు శనివారం భూకంపం సంభవించడంతో ప్రజలు వణికిపోయారు. ఇప్పటి వరకు భూకంపంతో 1600మందికి పైగా మృతి చెందినట్లు తెలుస్తోంది. మయన్మార్, థాయ్‌లాండ్ దేశాలను శుక్రవారం రెండు అత్యంత శక్తిమంతమైన భూకంపాలు కుదిపేసిన విషయం తెలిసిందే. నిమిషాల వ్యవధిలోనే చోటు చేసుకున్న భూ ప్రకంపనలతో మయన్మార్, థాయ్ దేశాలు వణికిపోయాయి. రోడ్లు, వంతెనలు, ఎయిర్‌పోర్ట్‌లు దెబ్బతిన్నాయి. అనేక భవనాలు నేలమట్టమయ్యాయి. ఈ విపత్తులో భారీగా ప్రాణ, ఆస్తి నష్టం సంభవించింది. ముఖ్యంగా మయన్మార్ ఈ విపత్తుకు తీవ్రంగా ప్రభావితమైంది. మృతుల సంఖ్య కూడా అక్కడ భారీగానే ఉంది. తాజా సమాచారం ప్రకారం రెండు దేశాల్లో భూకంపం కారణంగా ప్రాణాలు కోల్పోయిన వారి సంఖ్య 1,000 దాటింది. మయన్మార్‌లో కనీసం 1002 మంది మరణించినట్లు మయన్మార్ మిలిటరీ అధికారులు ఓ ప్రకటనలో వెల్లడించారు. మరో, 2376 మంది గాయపడినట్లు పేర్కొన్నారు. శిథిలాల కింద వందల మంది చిక్కుకున్నట్లు తెలిపారు. ప్రస్తుతం ప్రభావిత ప్రాంతాల్లో ముమ్మర సహాయ చర్యలు కొనసాగుతున్నట్లు వెల్లడించారు. శిథిలాల తొలగింపు తరవాత మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది. ఇదిలా ఉండగా.. బ్యాంకాక్ లో 10 మంది మరణించగా.. ఓ భారీ భవంతి కూలిన ఘటనలో దాదాపు 100 మంది నిర్మాణ కార్మికులు గల్లంతయ్యారు. అయితే రెండు దేశాల్లో మరణాల సంఖ్య 10 వేలు దాటే అవకాశం ఉన్నదని అమెరికా ఏజెన్సీ అంచనావేసింది. భూకంపం కారణంగా కూలిన 30 అంతస్థుల భవంతి కింద మరో 43 మంది చిక్కుకుపోయారు. వీరిని వెలికి తీసేందుకు సహాయకచర్యలు జరుగుతున్నాయి. అయితే మయన్మార్‌లో భూకంపం సంభవించిన వెంటనే ప్రధాన నరేంద్ర మోదీ ఆ దేశాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఇప్పటికే భారత్ నుంచి ఆ దేశానికి సహాయపు సామాగ్రిని విమానంలో పంపించారు. భూవిలయంతో వణికిపోయిన మయన్మార్‌ను తాజాగా మరిన్ని ప్రకంపనలు కలవరపెడుతున్నాయి. శుక్రవారం అత్యంత తీవ్రతతో పలుసార్లు కంపించగా.. శనివారం కూడా ప్రకంపనలు వస్తున్నాయి. ఉదయం 11.53 సమయంలో 4.3తీవ్రతతో భూమి కంపించింది. మధ్యాహ్నం 2.30 గంటల తర్వాత 3.8 తీవ్రతతో ఒకసారి, తాజాగా 2.50 గంటల సమయంలో 4.7 తీవ్రతతో మరోసారి ప్రకంపనలు వచ్చినట్లు- భారత్‌లోని నేషనల్ సెంటర్ ఫర్ సెస్మాలజీ వెల్లడించింది. భూకంప బాధిత దేశాన్ని ఆదుకునేందుకు అంతర్జాతీయ సమాజం తమవంతు సాయాన్ని పంపిస్తున్న సమయంలో తాజా ప్రకంపనలు ఆందోళనకు గురిచేస్తున్నాయి. మయన్మార్‌లోని ఓ ప్రాంతంలో భూకంపం తర్వాత భూమిలో నుంచి నీళ్లు ఉబికి వస్తుండటం విస్మయానికి గురిచేసింది. ఒక్కోసారి వందల అడుగులు బోరు వేసినా దొరకని నీళ్లు భూకంపం దెబ్బకు పొంగుకుంటూ వస్తున్నాయని ఈ వీడియో చూసిన వాళ్లంతా నోరెళ్లబెట్టారు. అయితే.. భూకంపం వల్ల వాటర్ లైన్స్ పగిలిపోయి ఇలా అయి ఉండొచ్చని.. అంతేతప్ప ఇవి భూమి లోపల నుంచి వస్తున్న నీళ్లు కావని ఎక్కువ మంది నెటిజన్లు అభిప్రాయపడ్డారు. భూ ఫలకాల్లో మార్పులు సంభవించినప్పుడల్లా భూకంపాలు సంభవిస్తుంటాయి. నేపాల్, టిబెట్, భూటాన్, చైనాలోని ఎత్తైన ప్రాంతాలపై దీని ప్రభావం ఉంటుంది. భవిష్యత్‌లోనూ భూకంప ప్రమాదాలు పొంచి ఉన్నాయని సైంటిస్టులు హెచ్చరిస్తున్నారు. పలుచోట్ల ఎత్తైన ఆలయాలు, గోపురాలు కుప్పకూలాయి. మండాలెలో ఇర్రవడ్డీ నదిపై ఉన్న అతి పురాతన అవా బ్రిడ్జి కూలిపోయింది. ప్రకృతి విలయంతో వణికిన మయన్మార్, థాయ్‌లాండ్‌లను ఆదుకునేందుకు ప్రపంచ దేశాలు ముందుకొస్తున్నాయి. ఇప్పటికే భారత్.. 'ఆపరేషన్ బ్రహ్మ' కింద మయన్మార్‌కు 40 టన్నుల సహాయక సామగ్రిని పంపించింది. టెంట్లు, దుప్పట్లు–, స్లీపింగ్ బ్యాగులు, జనరేటర్లు ఆహార ప్యాకెట్లను అందించింది. 80 మంది ఎన్డీఆర్ఎఫ్ సిబ్బందిని కూడా పంపించింది. అటు– అమెరికా, ఇండోనేషియా, చైనాలు కూడా అవసరమైన సాయం అందిస్తామని ప్రకటించాయి.

## గల్ఫ్ భరోసా డాక్యుమెంటరీ సీఎం చేతుల మీదుగా విడుదల

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి బాల్కొండ**


తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన గల్ఫ్ కార్మికుల సాంఘిక భద్రత, సంక్షేమం, గల్ఫ్ మృతులకు రూ.5 లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లింపు గురించి ప్రవాసీ మిత్ర ప్రొడక్షన్స్ అనే సంస్థ నిర్మించిన 'రేవంత్ సర్కార్ – గల్ఫ్ భరోసా' అనే మినీ డాక్యుమెంటరీని శనివారం ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి విడుదల చేశారు. చిత్ర బృందం ఇటీవల ఉత్తర తెలంగాణలోని పలు గ్రామాలలో పర్యటించి గల్ఫ్ మృతుల కుటుంబాలను, కొందరు ప్రవాసీ కార్మికులు, నాయకుల అభిప్రాయాలను చిత్రీకరించారు. రూ.5 లక్షల ఎక్స్ గ్రేషియా ఆర్థిక సహాయం పొందిన గల్ఫ్ మృతుల కుటుంబ సభ్యుల అభిప్రాయాలను ఈ డాక్యుమెంటరీలో పొందుపర్చారు. ఈ కార్యక్రమంలో డాక్యుమెంటరీ నిర్మాణ సహకారం అందించిన రాష్ట్ర ఖనిజాభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే అనిల్ ఈరవత్రి, నిర్మాత, గల్ఫ్ వలస వ్యవహారాల నిపుణుడు మంద భీంరెడ్డి, డాక్యుమెంటరీకి దర్శకత్వం వహించిన ప్రముఖ చలనచిత్ర దర్శకులు పి. సునీల్ కుమార్ రెడ్డి, గల్ఫ్ జెఏసి నాయకులు చెన్నమనేని శ్రీనివాస రావు, కెమెరామెన్ పి.ఎల్.కె. రెడ్డి, ఎడిటర్ వి. కళ్యాణ్ కుమార్, సౌదీ ఎన్నారై మహ్మద్ జబ్బార్ లు పాల్గొన్నారు.



## 9 రైస్ మిల్లులు జప్తు.. యజమానుల భూములు సీజ్

### - అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్

**సమయజ్యోతి న్యూస్ నిర్మల్ బ్యూరో మార్చి 29.**



జిల్లాలో ప్రభుత్వ నియమాలను పాటించని పలు రైస్ మిల్లుల యజమానులపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకున్నట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వానికి సమయానికి ధాన్యం అందివ్వని రైస్ మిల్లర్లు, అధికారుల తనిఖీల్లో ధాన్యం నిల్వలో తేడాలు ఉన్న 9 రైస్ మిల్లులను జప్తు చేసి, చట్ట ప్రకారం కేసులను నమోదు చేసినట్టు తెలిపారు. ధాన్యానికి సంబంధించి 38 కోట్ల రూపాయల విలువైన సిఎంఆర్ ధాన్యాన్ని స్వాధీనం చేసుకొని, 20 ఎకరాల రైస్ మిల్లర్ల యజమానుల భూములను బ్లాక్ చేసినట్లు తెలిపారు. ప్రభుత్వానికి ధాన్యం బకాయి పడ్డ రైస్ మిల్లర్లపై కఠిన చర్యలు ఉంటాయని ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ హెచ్చరించారు.

## టీడీపీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి కాగజ్ నగర్,**



సిర్పూర్ నియోజకవర్గం, కాగజ్ నగర్‌లో పార్లమెంట్ కన్వీనర్, సిర్పూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి గుల్లపల్లి ఆనంద్ ఆధ్వర్యంలో తెలుగు దేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి, పార్టీ జెండా ఆవిష్కరించి ఘనంగా నివాళులర్పించారు. పార్టీ నేతలు కేక్ కట్ చేసి, శుభాకాంక్షలు తెలుపుకుని, వేడుకలను ఆనందంగా జరుపుకున్నారు. ఆనంద్ మాట్లాడుతూ 1982లో ఎన్టీఆర్ పార్టీని స్థాపించిన విధానం, దాని లక్ష్యం గురించి గుర్తుచేశారు. బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి కోసం ఎన్టీఆర్ పాటుపడ్డారని, ఆయన పాలనలో పటేల్–పట్వారి వ్యవస్థ రద్దు, పేదలకు రూ.2 కిలో బియ్యం, మహిళలకు ఆస్తిలో సమాన హక్కు, వృద్ధులకు పింఛన్లు వంటి పథకాలను అమలు చేసి ప్రజలకు మేలు చేశారని కొనియాడారు. ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మార్గదర్శకత్వంలో, లోకేష్ బాబు సూచనలతో, మళ్లీ తెలంగాణలో అధికారంలోకి తెచ్చేందుకు అన్ని వర్గాలు కలిసి పనిచేయాలని కోరారు. చల్లూరి శంకర్, జె. దేవేందర్, ఎల్. మధుకర్, ఎలామంచిలి శ్రీనివాస్, సంజీవ్, గులాబ్ రావు, సత్యనారాయణ, రాజేష్, మాకూబుల్, సురేందర్, రాంచందర్ పాల్గొన్నారు.

## శ్రీనిధి రుణాల వసూళ్లలో భేష్..

### సిబ్బందిని అభినందించిన కలెక్టర్ అభిలాష అభినవ్

**సమయజ్యోతి న్యూస్ నిర్మల్ బ్యూరో మార్చి 29.**

రాష్ట్రస్థాయిలో శ్రీనిధి రుణ బకాయిల వసూలులో నిర్దేశిత లక్ష్యాన్ని పూర్తిచేసి రాష్ట్రస్థాయిలోనే రెండవ స్థానంలో నిలిచి, ఇటీవలి రాష్ట్ర గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డి.అనసూయ సీతక్క చేతుల మీదుగా అవార్డు, ప్రశంసా పత్రాలు అందుకున్న లోకేశ్వరం మండల ప్రగతి మహిళా సమాఖ్య బృందానికి, అధికారులకు కలెక్టర్ శాలువాతో సన్మానించి ప్రశంసించారు. రాష్ట్రస్థాయిలో జిల్లా తమ స్థానం సంపాదించడం గర్వించదగ్గ విషయమని తెలిపారు. ఇటువంటి అవార్డులను మరిన్ని సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఇన్ చార్జి డిఆర్డిఓ శ్రీనివాస్, మెప్మా పిడి సుభాష్, మండల సమాఖ్య సభ్యులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# ఢిల్లీలో స్కోచ్ అవార్డ్ - 2025 ను అందుకున్న జిల్లా కలెక్టర్ రాజర్షి షా

సమయజ్యోతి న్యూస్ ఆదిలాబాద్ :


జిల్లా పాలనాధికారి రాజర్షి షా రూపకల్పనలో శ్రీకారం చుట్టి రాష్ట్రంలోనే ఆదిలాబాద్ జిల్లాలో తొలిసారిగా ఆరోగ్య పాఠశాలను బాలల దినోత్సవం నాడు ప్రారంభించి ఆరు సూత్రాల పై విద్యార్థులకు అవగాహన కల్పించి,విద్యార్థుల జీవన శైలిలో ఎన్నో మార్పులను తెచ్చిన ఈ కార్యక్రమం జిల్లాలో విజయవంతంగా కొనసాగుతున్నది. ఆరోగ్య పాఠశాల కార్యక్రమం కోచ్ అవార్డుకు ఎంపిక కావడం ఈ సందర్భంగా శనివారం జిల్లా కలెక్టర్ ఢిల్లీలో పద్మశ్రీ డాక్టర్ దీపక్ బి పథక్ మరియు డాక్టర్ గురుశరణ్ దంజల్, వాయిస్ ఛైర్మెన్ స్కోచ్ గ్రూప్ చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. జిల్లా కలెక్టర్ నేతృత్వం లో శ్రీకారం చుట్టిన ఈ కార్యక్రమం జిల్లాల్లోని అన్ని ఉన్నత పాఠశాలల్లో విద్యార్థులు వ్యాధుల బారిన పడకుండా,ఆరోగ్యకరమైన జీవన శైలిని అలవాటు చేసేందుకు,విద్యార్థుల్లో ఆత్మ విశ్వాసం,సామాజిక నైపుణ్యాలు పెంపొందించడం కోసం రూపొందించిన కార్యక్రమమే ఆరోగ్య పాఠశాల.నవంబర్ 14వ తేదీ నుండి అన్ని ఉన్నత పాఠశాలల్లో, కేజీబీవీ, ఇంటర్ కళాశాలల్లో ప్రారంభించడం జరిగిందనీ,ఒక్కో వారం ఒక్కో అంశాన్ని అమలు చేయనున్నారనీ, 4 వారాల పాటు నిర్వహించే ఈ కార్యక్రమలో ప్రతి సోమవారం వ్యక్తిగత పరిశుభ్రత ప్రతి మంగళవారం పోషకాహారం పై అవగాహన ప్రతి బుధవారం ఒత్తిడి నివారించుకునే మార్గాలు,ప్రతి గురువారం డ్రగ్స్ కు దూరంగా ఉండడం,ప్రతి శుక్రవారం కాలానుగత వ్యాధుల నివారణ,ప్రతి శనివారం వ్యక్తిత్వ వికాసం ఇలా ఆరు సూత్రాల పై విద్యార్థులకు అవగాహన కలిగించి,విద్యార్థులు మంచి అలవాట్లను అలవర్చుకోవాలని రేపటి భావిభారత పౌరులు మీరేనని, చెడు వ్యసనాలకు దూరంగా, మద్యం, పొగాకు వంటి వాటికి దూరంగా ఉండి,ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ,చదువులో రానిస్తూ ఉన్నత శిఖరాలకు చేరుకొని ఆదర్శవంతంగా నిలవాలని ఏర్పాటు చేసిన ఈ వినూత్న కార్యక్రమంతో విద్యార్థుల్లో ఎన్నో మార్పులు చోటుచేసుకున్నాయి.ఈ పరిణామాలే జిల్లా కలెక్టర్ కు స్కోచ్ అవార్డును తెచ్చిపెట్టాయి.




## దోమల పెంట వద్ద ఆర్టీసీ బస్సు- కారు ఢీ :ఇద్దరి పరిస్థితి విషమం

సమయజ్యోతి న్యూస్ అచ్చంపేట

శ్రీశైలం– హైదరాబాద్ ప్రధాన రహదారి దోమల పెంట సమీప అటవీ ప్రాంతంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మహారాష్ట్ర ఐపీఎస్ అధికారి సుధాకర్ పటేల్ దుర్మరణం పాలయ్యారు పోలీసుల వివరాలు పోలీసులు అకాడమీలో విధులు నిర్వహిస్తున్న సుధాకర్ పటేల్తో పాటు మరో వ్యక్తి భగవత్ కృష్ణారావు మృతి చెందారు శ్రీశైలం దర్శనానికి వెళుతుండగా హైదరాబాద్ వెళ్తున్న ఆర్టీసీ బస్సు ఢీకొన్న ఘటనలో వీరిరువూరు మృతి చెందారు.



## వివేకానంద సేవా సమితి ఆధ్వర్యము లో ఉత్తములకు రాష్ట్ర స్థాయి పురస్కారాలు

భూపాల్ పల్లి లో స్థానిక పుష్ప గ్రాండ్ కన్వెన్షన్ హాల్ లో వివిధ రంగాల్లో నైపుణ్యత గల వారికి శ్రీ విశ్వా వసు నామ సంవత్సర ఉగాది రాష్ట్ర స్థాయి పురస్కారాలు అందచేస్తున్నట్లు వివేకానంద సేవా సమితి వ్యవస్థాపక అధ్య క్షులు కోలుగూరి సంజీవ రావు అన్నారు ఉగాది రోజు జరిగే ఈ కార్యక్రమం కి గౌరవ భూపాలపల్లి శాసన సభ్యులు శ్గండ్ర సత్యనారాయణ రావు మరియు ట్రేడ్ ప్రమోషన్ కార్పోరేషన్ ఛైర్మన్ శ్రఅయిత ప్రకాశ్ రెడ్డి విశిష్ట అతిథి శ్రీ రాహుల్ శర్మ జిల్లా కలెక్టర్ చే ఇవ్వబడునని కార్యక్రమ నిర్వాహక కమిటీ అధ్యక్షుడు నాయినేని సంపత్ రావు సొసైటీ అధ్యక్షులు శ్రిరికొండ తిరుపతి రావుకార్యక్రమ కన్వీనర్ కొలుగూరి సంజీవరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అతిథిగా సినీ హాస్య నటుడు ఆర్ ఎస్ నంద ప్రముఖ కవులు రచయితలు కళాకారులచే వివిధ అంశాలపై ప్రదర్శనలు ఉంటాయని అలాగే ప్రపంచ ఇంద్రజాల ప్రదర్శకులు మార్త రవి గారిచే మేజిక్ షో నిర్వహించటము జరుగుతుందనఈ కార్యక్రమం మధ్యాహ్నము 2 గంటలకు ప్రారంభమై 6 గంటలకు ముగుస్తుందని సంజీవ రావు తెలిపారు

## ధాన్యం కొనుగోలు కేంద్రాలకు ఎలక్ట్రానిక్ కాంటాలు అందజేత

సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్

రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలము పోతుగల్ మార్కెట్ కమిటీ కార్యాలయంలో శనివారము చైర్మన్ తలారి రాణి నరసింహులు, వైస్ చైర్మన్ వెల్మల రాం రెడ్డి చేతుల మీదుగా ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు ఎలక్ట్రానిక్ కాంటాలు అందజేశారు.




## ఖిజ్రా మస్జిద్ కమిటీ ఇఫ్తార్ విందులో పాల్గొన్న జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

సమయజ్యోతి న్యూస్ ఆదిలాబాద్ :

జిల్లా కేంద్రం ఆదిలాబాద్ లోని కలెక్టర్ చౌరస్తా నందు గల ఖిజ్రా మస్జిద్ కమిటీ వారు ఇచ్చిన ఆహ్వానం మేరకు శనివారం జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు.జిల్లా ఎస్పీ మాట్లాడుతూ శాంతి,సామరస్యం,సోదర భావంతో ముస్లిలందరూ రంజాన్ పండుగను జరుపుకోవాలని అన్నారు.ముందస్తుగా ముస్లిం ప్రజలందరికీ రానున్న రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.ఇఫ్తార్ విందు కార్యక్రమంలో మస్జిద్ కమిటీ అధ్యక్షులు ఖలీల్ అహ్మద్,ఇమామ్ ముఫ్తీ ముస్తఫా,అధిక సంఖ్యలో ముస్లిం సోదరులు పాల్గొన్నారు.




## ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయండి

సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి కొత్తకోట

కొత్తకోట మండల కేంద్రంలో శనివారం రోజు దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి (జిఎంఆర్) కి కొత్తకోట మండల కేంద్రంలో వరి కొనుగోలు కేంద్ర ఏర్పాటుపై వేముల హరీష్ రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కి వినతిపత్రం అందజేయడం జరిగింది. కొత్తకోట మండలంలో యాసంగి వరి ధాన్యం కోతలు మొదలైన సందర్భంగా రైతులకు ఇబ్బందులు లేకుండా తొందర్లోనే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకుపోవడం జరిగిందని ఆయన అన్నారు. ధాన్యం సేకరణలో పారదర్శకంగా పాటించి రైతులందరికీ మద్దతు ధర అందేలా చర్యలు తీసుకొనిరైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని కోరుతున్నాము.



## రాజ్యాంగ పరిరక్షణే ధ్యేయం

### - జనక్ ప్రసాద్,రాష్ట్ర కనీస వేతన సలహా బోర్డు చైర్మన్

సమయజ్యోతి న్యూస్ ఆదిలాబాద్ :

కేంద్రంలోని బీజేపీ సర్కార్ మతపరమైన రాజకీయాలతో నియంతృత్వ పోకడలతో దేశాన్ని భ్రష్టు పట్టిస్తోందని తెలంగాణ రాష్ట్ర కనీస వేతన సలహా బోర్డ్ చైర్మన్, జైబాపు,జైభీం,జైసంవిధాన్ ఇంచార్జి జనక్ ప్రసాద్ అన్నారు.శనివారం ఆదిలాబాద్ పట్టణంలోని కంది శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయం నిర్వహించిన జైబాపు,జైభీం,జైసంవిధాన్ జిల్లా సన్నాహక సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.కాంగ్రెస్ పార్టీ స్వాతంత్ర్యం కోసం ఆవిర్భవించిన పార్టీ అయితే బీజేపీ కేవలం మత పరమైన పార్టీ అన్నారు.అభివృద్ధిని మరిచి మతాన్ని అడ్డం పెట్టుకుని ఓట్లు అడగడమే నైజంగా దేశాన్ని పాలిస్తున్న పార్టీ అని విమర్శించారు.భారత రత్న బీ.ఆర్. అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని మార్చే కుట్ర జరుగుతోందని దాన్ని అడ్డుకుని తీరాలన్నారు.బీజేపీ కబంధహస్తాల కింద దేశం నలిగి పోకుండ కాపాడటం కోసం రాజ్యాంగ పరిరక్షణే ధ్యేయంగా రాహుల్ గాంధీ చేపట్టిన జై బాపు,జై భీం, జై సంవిధాన్ నినాదంతో ప్రతిఒక్కరం ముందుకు సాగుదామని పిలుపునిచ్చారు.భారతీయ సమగ్రత కోసం ప్రాణాలు అర్పించిన చరిత్ర గాంధీ కుటుంబానిది అన్నారు. సమసమాజ నిర్మాణం కోసం రాహుల్ గాంధీ కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు నాలుగువేల కిలోమీటర్ల యాత్ర చేపట్టారని గుర్తు చేశారు.బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అలాంటి పార్టీ బలోపేతం కోసం ప్రతీ నాయకుడు కార్యకర్త పని చేయాలని సూచించారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి




నేతృత్వంలో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సుపరిపాలన సాగుతోందన్నారు. రాజ్యంగ పరిరక్షణ నినాదంతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలను నాయకులు,కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు.అభివృద్ధి అనేదే కాంగ్రెస్ పార్టీ నినాదమని బడగు బలహీన వర్గాల అభ్యున్నతికి,ప్రజా సంక్షేమం కోసం పని చేసే పార్టీని మరింత పటిష్టం చేసే దిశగా పనిచేయాలని పిలుపునిచ్చారు.మనదేశ ఉజ్వల భవిష్యత్తుకోసమే జై బాపు,జై భీం,జై సంవిధాన్ నినాదమన్నారు. నాయకులు కార్యకర్తలు గ్రామగ్రామాన ప్రజల్లోకి ఈ నినాదాన్ని తీసుకెళ్లాలన్నారు. అనంతరం అందరి చేత జై బాపు,జై భీం,జై సంవిధాన్ ప్రతిజ్ఞ ప్రతులను ఆవిష్కరించి ప్రతిఒక్కరికి అందించి అందరి చేత ప్రతిజ్ఞ చేయించారు.అంతకు ముందు ఆదిలాబాద్ అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి సతీమణి కంది మౌనా శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాలని అన్నారు.బీజేపీ రాజ్యాంగాన్ని మార్చే విధంగా చేస్తున్న ప్రయత్నాలను తిప్పి కొట్టాలన్నారు.ఎన్నోభాషలు ఎన్నో మతాలు కులాలున్న దేశం మన దేశం అన్నారు.కులమత బేధాల్లేని పార్టీ కాంగ్రెస్ పార్టీ అన్నారు.అందరం కలసి పార్టీ గొప్పతనాన్ని ప్రజలకు తెలిపి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.అనంతరం పాల్గొన్న వక్తలు జై బాపు,జై భీం,జై సంవిధాన్ కార్యక్రమ ఆవశక్యతను వివరంచారు .కార్యక్రమ చివరిలో కంది శ్రీనివాస రెడ్డి సతీమణి కంది మౌనా శ్రీనివాస రెడ్డి అతిథులను శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కోఆర్డినేటర్ దుర్గం భాస్కర్,ఏఐసీసీ సభ్యులు నరేష్ జాదవ్,ఆత్రం సుగుణ,బోథ్ అసెంబ్లీ ఇంచార్జి ఆడె గజేందర్,నాయకులు దిగంబర్ రావు పాటిల్,గోక గణేష్ రెడ్డి,గుడిపల్లి నగేష్,మునిగెల నర్సింగ్,అల్లూరి అశోక్ రెడ్డి,ఫైజుల్లా ఖాన్,కొండ గంగాధర్,లోక ప్రవీణ్ రెడ్డి,పరమేశ్వర్,భూపెల్లి శ్రీధర్,ఆనంద్ రావు,మాజీ కౌన్సిలర్లు,కాంగ్రెస్ మహిళా విభాగం నాయకురాళు ,,యంపీటీసీలు,సర్పంచ్ లు నియోజక వర్గ నాయకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కృష్ణవేణి పాఠశాల లో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే

సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి బాల్కొండ

బాల్కొండ మండల కేంద్రలోని కృష్ణవేణి ఉన్నత పాఠశాల లో శనివారం గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని పాండురంగఫంక్షన్ హాల్ లో నిర్వహించిన ఈ కార్యక్రమం లో చిన్నారి విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు. చిన్న తనం నుండే విద్యార్థులకు క్రమశిక్షణ అవసరమని, సెల్ ఫోన్ నుండి దూరంగా ఉంచాలని పలువురు వ్యక్తులు సుశీంచారు. విద్యార్థులు నిర్వహించిన అట, పాటలు అతితులను అలరించాయి. ఈ కార్యక్రమం లో పాఠశాల డైరెక్టర్లు కోటగిరి భాను చందర్, ఆకుల లక్ష్మణ్, ప్రిన్సిపాల్ విజయ్ కర్తన్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.



సమయజ్యోతి
తెలుగు దినపత్రిక

## విశ్వావసు ఉగాదికి స్వాగతం !



యుగం ఆరంభం కనుక ఉగాది అన్న అనర్థంలో కొత్త సంవత్సరానికి ఉగాది అని పిలుచు కోవడం పరిపాటి అయ్యింది. మన తిథి, వార, నక్షత్రాలు, గణాలు అన్నీ కూడా ఉగాదితోనే మొదల వుతాయి. అందుకే తెలుగువారికి ఉగాది చాలా ప్రత్యేకమైన పండగ అని చెప్పవచ్చు. చైత్రశుక్ల పాడ్యమినాడు విశాల విశ్వాన్ని బ్రహ్మ దేవుడు సృష్టించాడు కనుక సృష్టి ఆరంభించిన సంకేతంగా ఉగాది జరుపుకుంటామని అంటారు. ఈ విష్వావసునామ సవంత్సరం.మొత్తంగా 60 వసంతాలు ఉంటాయి. ప్రభవతో మొదలై 60 ఏళ్ల తర్వాత మళ్లీ ప్రభవ వస్తుంది. ప్రస్తుతం మనం విశ్వావసులోకి ప్రవేశిస్తున్నాం. ఉగాది అంటే యుగారంభం అని పురాణ ప్రవచనం. మనకు కొత్త వత్సరం ఉగాదితోనే ప్రారంభం అవుతుంది. బ్రహ్మదేవుడు ఇదే రోజున విశ్వాన్ని సృష్టించాడని పురాణోక్తి. భారతీయ సంప్రదాయం ప్రకారం చైత్ర శుక్ల పాడ్యమి నాడు.. అంటే ఉగాది రోజున సృష్టి జరిగిందని పురాణ ఐతిహ్యం. వేదాలను హరించిన సోమకుని వధించి మత్స్యావ తారి యైన విష్ణువు వేదాలను బ్రహ్మకు అప్పగించిన శుభతరుణ పురస్కారంగా విష్ణువు ప్రీత్యర్థం 'ఉగాది' ఆచరణలోకి వచ్చిందన్న పురాణ ప్రచారం కూడా ఉంది. ఏది ఏమైనా జడప్రాయమైన జగత్తులో చైతన్యాన్ని రగిలించి మానవాళిలో నూతనాశయాలను అంకురింప చేసే శుభదినం ఉగాదిని చూడాలి. శిశిర ఋతువు ఆకురాలు కాలం. శిశిరం తరువాత వసంతం వస్తుంది. చెట్లు చిగుర్చి ప్రకృతి శోభాయమానంగా వుంటుంది. కోయిలలు కుహూకుహూ అని పాడుతాయి. ఉగాది రోజు నుండే తెలుగు సంవత్సరం మొదల వుతుంది కాబట్టి ఇది తెలుగువారి మొదటి పండుగ. ఉగాది అని చెప్పాలి. ఉగాది రోజున కొత్తగా పనులు ప్రారంభించుట పరిపాటి. అయితే ద్వాదశ రాసులు ఎలా ఉన్నా ఉగాది నుంచి అంతా మంచే జరుగాలని కోరుకుంటూ ముందుకు సాగడం ఆనవాయితీగా వస్తోంది. చైత్ర శుక్ల పాడ్యమి రోజున బ్రహ్మదేవుడు తన సృష్టి ముగించాడనీ, అదే యుగారంభమనీ చెబుతారు. అయితే, ఆ రోజునే సృష్టి ప్రారంభమయిందనీ అందుకే ఆ రోజు యుగాదిగా పరిగణన పొందిందనీ అంటారు. ఉగస్య ఆది అనేదే ఉగాది. ఉగ అనగా నక్షత్ర గమనం.జన్మ ఆయుష్షు అని అర్థాలు. వీటికి 'ఆది' అనగా మొదలు ఉగాది. అనగా ప్రపంచం జన్మ ఆయుష్షులకు మొదటిరోజు కనుక ఉగాది అయింది. ఇంకొకవిధంగా చెప్పాలంటే, 'యుగం' అనగా రెండు లేక జంట అని కూడా అర్థం. ఉత్తరాయణ, దక్షిణాయనములనబడే ఆయన ద్వయ సంయుతం యుగం సంవత్సరం కాగా, ఆ యుగానికి ఆది యుగాది అయింది. అదే సంవత్సరాది. ఉగాది వసంతాలకు గల అవినాభావ సంబంధం, సూర్యునికి సకల ఋతువులకు ప్రాతః సాయంకాలాది త్రికాలములకు ఉషాదేవత యే మాతృస్వరూపం. ఆ రోజున ప్రాతః కాలమున లేచి ఇళ్లు, వాకిళ్లు, శుభ్ర పరచుకుంటారు. ఇంటి గుమ్మాలకు మామిడి తోరణాలు కట్టి అలంక రిస్తారు. తలంటి స్నానం చేసి, కొత్త బట్టలు ధరించి, ఉగాది పచ్చడితో దినచర్య ప్రారంభిస్తారు. ఉగాది పచ్చడి ఈ పండుగకు ప్రత్యేకమైంది. షడ్రుచుల సమ్మేళనం. తీపి, పులుపు, ఉప్పు, కారం, చేదు, వగరు అనే ఆరు రుచులు కలసిన ఉగాది పచ్చడి తెలుగువారికి ప్రత్యేకం. సంవత్సరం పొడుగునా ఎదురయ్యే మంచి చెడులను, కష్ట సుఖాలను సంయమనంతో స్వీకరించాలన్న సందేశాన్ని ఉగాది పచ్చడి మనకు తెలియజేస్తుంది.. విశ్వావసు నామ సంవత్సరం ఆదివారం నాడు వస్తోంది. కాబట్టి రాజు సూర్యుడుగా పరిగణించాలి. సూర్యుడు మేషరాశిలోకి సంక్రమించే వారాన్ని బట్టి మంత్రిని, సింహరాశిలోకి ప్రవేశించే వారం ఆధారంగా సేనాధిపతిని, కర్కాటక సంక్రమణం చేసే వారాన్ని బట్టి సస్యాధిపతిని, ధనూరాశిలోకి వచ్చే వారం ఆధారంగా ధాన్యాధిపతిని, మిథున సంక్రమణ జరిగే వారాధిపతిని అర్ఘ్యాధిపతిగా, తులలో ప్రవేశించే రోజును బట్టి రసాధిపతిని, మకరరాశిలో ప్రవేశించే వారం ఆధారంగా నీరసాధిపతిని.. ఇలా నవ నాయకులను నిర్ణయిస్తారు. సూర్యుడు.. ఆరుద్ర నక్షత్రంలోకి ప్రవేశించే వారం అధిపతి ఆధారంగా మేఘాధిపతిని నిర్ణయిస్తారు. నవనాయకులను బట్టి.. సంవత్సర ఫలితాలను పంచాగకర్తలు అంచనా వేస్తారు. సంవత్సరాది ఏ వారం వస్తుందో.. ఆ వారానికి అధిపతిని రాజుగా నిర్ణయిస్తారు. రాజు, మంత్రి, సేనాధిపతి పరిపాలనను నిర్ణయిస్తారు. సస్యాధిపతిని బట్టి వర్షపాతం, ధాన్యాధిపతిని బట్టి ధాన్యవృద్ధి, అర్ఘ్యాధిపతిని ఆధారంగా నవ్వులు, మినుములు మొదలైన వాటి దిగుబడి, మేఘాధిపతి ఆధారంగా వర్షాలు, పంటలు ధరలు, రసాధిపతిని బట్టి పులుపు, చేదు మొదలైన పదార్థాల ధరల హెచ్చుతగ్గులు నిర్ణయిస్తారు. ఉగాది అంటేనే రానున్నకాలానికి విషయాలు తెలుసుకునే అవకాశం ఉంటుంది. కాలచక్ర పరిభ్రమణం ఆధారంగా నవనాయకుల నిర్ణయం జరుగుతుంది. ఆ విశేషాలను జ్యోతిషశాస్త్రం తెలియ జేస్తుంది. ప్రతి సంవత్సరానికీ రాజు, మంత్రి, సేనాధిపతి, సస్యాధిపతి, ధాన్యాధిపతి, అర్ఘ్యాధిపతి, మేఘాధిపతి, రసాధిపతి, నీరసాధిపతి అని తొమ్మిదిమంది నాయకులు ఉంటారు. వీరినే నవనాయకులు అంటారు. ఇక ఇళ్లలో కూడా పంచాంగానికి పూజలు చేయడం కూడా ఆనవాయితీగానే వస్తోంది. చంద్రుడి నక్షత్ర యోగాన్ని అనుసరించి చాంద్రమానం, సూర్య సంక్రమణాల ప్రకారం సౌరమానం, గురూదయాన్ని ఆధారంగా చేసుకొని బార్హస్పత్య మానం లెక్కిస్తారు. ఎవరి పరంపరాగతమైన, ప్రాంతాను సౌర మానాలు వారికి ప్రమాణాలు. ఇందులో వైరుధ్యాలేమీ లేవు. గణనలో విభిన్నత్వం ఉన్నా ఫలాల్లో, పంచాంగాల పద్ధతుల్లో పెద్దగా భేదమేదీ ఉండదు. ఈ పండగ రోజంతా కొత్త వాతావరణం స్ఫురిస్తూ ఉంటుంది. నూతనశోభ సర్వత్రా వెల్లి విరుస్తుంది. ప్రకృతిలోని చెట్టు, పుట్ట అంతా ఆనంద మయంగా, ఆహ్లాదకరంగా కనిపిస్తుంది. అలాంటి శుభవేళ మానవాళి అంతా ప్రకృతి పులకింతకు అనుగుణంగా మధురానుభూతులను పరస్పరం పంచుకోవాలన్న ఓ మహత్తర సమసమాజ స్థాపన లక్ష్యం ఉగాది పండగ వెనుక దాగి ఉంది. శాలివాహన చక్రవర్తి చైత్రశుక్లపాడ్యమి నాడే పట్టాభి షిక్తుడై తన శౌర్యపరాక్రమాలతో శాలివాహన యుగకర్తగా భాసిల్లిన కారణాన ఆ యోధాగ్రని స్మృత్యర్థం ఉగాది ఆచరింపబడుతుందని చారిత్రక వృత్తాంతం.

# విశ్వావసు నామ ఉగాదికి స్వాగతం పలుకుదాం




ఉగస్య ఆది అనేదే ఉగాది. "ఉగ" అనగా నక్షత్ర గమనం – జన్మ – ప్రపంచం జన్మ ఆయుష్షులకు మొదటిరోజు కనుక ఉగాది అయింది. ఇంకొకవిధంగా చెప్పాలంటే, 'యుగం' అనగా రెండు లేక జంట అని కూడా అర్థం. ఉత్తరాయణ, దక్షిణాయనములనబడే ఆయన ద్వయ సంయుతం 'యుగం' (సంవత్సరం) కాగా, ఆ యుగానికి ఆది యుగాది అయింది. అదే సంవత్సరాది. ఉగాది – వసంతాలకు గల అవినాభావ సంబంధం, సూర్యునికి సకల ఋతువులకు ప్రాతః సాయం కాలాది త్రికాలములకు ఉషాదేవతయే మాతృస్వరూపం. భారతీయ సంప్రదాయం ప్రకారం చైత్ర శుక్ల పాడ్యమి నాడే అనగా ఉగాది రోజున సృష్టి జరిగిందని పురాణైతికంగా చెప్పబడింది.సంస్థాగత స్థాయిలో అధికారికంగా జరుపుకునే ఆరు పండుగలలో ఇది ఒకటి. ఇతర ఐదు పండుగలు హిందూ సామ్రాజ్య దినోత్సవం, మకర సంక్రాంతి, విజయదశమి, గురుపూర్ణిమ, రక్షాబంధన్ మహోత్సవ్ గా ఉన్నాయి. ఉగాది పుట్టుపూర్వోత్తరాలుఉగాది పచ్చడివేదాలను హరించిన సోమకుని వధించి మత్స్యవతారిదారియైన విష్ణువు వేదాలను బ్రహ్మకప్పగించిన శుభతరుణ పురస్కారంగా విష్ణువు ప్రీత్యర్థం 'ఉగాది' ఆచరణలోకి వచ్చెనని పురాణప్రతీతి. చైత్రశుక్లపాడ్యమినాడు విశాలవిశ్వాన్ని బ్రహ్మదేవుడు సృష్టించాడు కనుక సృష్టి ఆరంభించిన సంకేతంగా ఉగాది జరుపబడుతుందని కూడా చెప్పబడుతుంది. శాలివాహన చక్రవర్తి చైత్రశుక్లపాడ్యమినాడే పట్టాభిషిక్తుడై తన శౌర్యపరాక్రమాలతో శాలివాహన యుగకర్తగా భాసిల్లిన కారణాన ఆ యోధాగ్రని స్మృత్యర్థం ఉగాది ఆచరింపబడుతుందని చారిత్రక వృత్తాంతం. ఏది ఏమైనా జడప్రాయమైన జగత్తులో చైతన్యాన్ని రగుల్కొల్పి మానవాళిలో నూతనాశయాలను అంకురింపచేసే శుభదినం 'ఉగాది'శిశిర ఋతువు ఆకురాలు కాలం. శిశిరం తరువాత వసంతం వస్తుంది. చెట్లు చిగుర్చి ప్రకృతి శోభాయమానంగా వుంటుంది. కోయిలలు కుహూకుహూ అని పాడుతాయి. ఉగాది రోజు నుండే తెలుగు సంవత్సరం మొదలవుతుంది కాబట్టి ఇది తెలుగువారి మొదటి పండుగ. ఉగాది రోజున కొత్తగా పనులు ప్రారంభించుట పరిపాటి. ఆ రోజున ప్రాతః కాలమున లేచి ఇళ్లు, వాకిళ్లు, శుభ్ర పరచుకుంటారు. ఇంటి

సమయజ్యోతి ప్రత్యేకం తెలుగు దినపత్రిక

గుమ్మాలకు మామిడి తోరణాలు కట్టి అలంకరిస్తారు.తలంటి స్నానం చేసి, కొత్త బట్టలు ధరించి, ఉగాది పచ్చడితో దినచర్య ప్రారంభిస్తారు."ఉగాది పచ్చడి" ఈ పండుగకు ప్రత్యేకమైంది. షడ్రుచుల సమ్మేళనం – తీపి (మధురం), పులుపు (ఆమ్లం), ఉప్పు (లవణం), కారం (కటు), చేదు (తిక్త), వగరు (కషాయం) అనే ఆరు రుచులు కలసిన ఉగాది పచ్చడి తెలుగువారికి ప్రత్యేకం. సంవత్సరం పొడుగునా ఎదురయ్యే మంచి చెడులను, కష్ట సుఖాలను సంయమనంతో స్వీకరించాలన్న సందేశాన్ని ఉగాది పచ్చడి మనకు తెలియజేస్తుంది.. ఈ పచ్చడి కొరకు చెరకు, అరటి పళ్ళు, మామిడి కాయలు, వేప పువ్వు, చింతపండు, జామకాయలు, బెల్లం మొదలగునవి వాడుతుంటారు. ఈ పండుగను ద్రావిడ భాషలు మాట్లాడే ప్రజలు మరాఠీ ప్రాంతానికి వ్యాప్తి చేసారు. అక్కడ ఈ పండుగ గుడిపడ్వాగా పేరుపొందింది. హిందువులకు అత్యంత శ్రేష్ఠమైన ఈ ఉగాది ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్ర తదితర ప్రాంతాల్లో విశేషంగా జరుపుకుంటారు. ఆంధ్ర, కర్ణాటకల్లో ఉగాదిగా పరిగణిస్తే మహారాష్ట్రలో 'గుడిపాడ్వా' పేరుతో పిలుస్తారు. తమిళులు "పుత్తాండు" అనే పేరుతో, మలయాళీలు "విషు" అనే పేరుతోను, సిక్కులు "వైశాఖీ" గానూ, బెంగాలీలు "పొయ్‌లా బైశాఖ్" గానూ జరుపుకుంటారు. అయితే పండుగను నిర్వహించడంలో పెద్దగా తేడాలు లేవనే చెప్పవచ్చును.ఉగాది రోజున పంచాంగ శ్రవణం జరుపుట ఆనవాయితీగా వస్తుంది.ఆ సంవత్సరంలోని మంచి చెడులను, కందాయ ఫలాలను, ఆదాయ ఫలాయాలను, స్థూలంగా తమ భావిజీవిత క్రమం తెలుసుకొని దాని కనుగుణమైన నిర్ణయాలు తీసుకోవటానికి ఇష్టత చూపుతారు.ఇట్లు ఉగాది పండుగను జరుపుకుంటారు.ఉగాది సంప్రదాయాను సారంగా రైతులను గౌరవించే వేడుకగా చెప్పడం జరిగింది.రైతులతో పాటుగా తెలుగు వారు ప్రతిఒక్కరు కూడా తమదిగా భావించే పండుగ ఉగాది–పర్వదినం.ఈ సారి ఉగాది విశ్వావసు నామ ఉగాది అందరికీ ఈ ఉగాది సందర్భంగా మంచి కలగాలని ఉభయ తెలుగు రాష్ట్రాలు మరింతగా అభివృద్ధి పథం లోకి వెళ్ళాలని కోరుకుందాం

కామిడి సతీష్ రెడ్డి జయశంకర్
భూపాల్ పల్లి జిల్లా
9848445134

## ఎస్టి హెూదా కోసం ప్రధానమంత్రి అపాయింట్మెంట్ ఇప్పించండి.

### హర్యానా ముఖ్యమంత్రినిం కోరిన మాలి మహా సంఘం నేతలు....

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిది ఆదిలాబాద్**

తెలంగాణ అసెంబ్లీలో మాలిలకు ఎస్టీ హెూదా తీర్మానం పాసై కేంద్రానికి పంపడం జరిగిందని ప్రధానమంత్రిని ఒప్పించి పార్లమెంట్లో బిల్లు ఆముదం కోసం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ యొక్క అపాయింట్మెంట్ ఇప్పించాలని ముఖ్యమంత్రి నాయక్ సింగ్ సైని మాలి నీ అఖిల భారతీయ మాలీ మహా సంఘం రాష్ట్ర అధ్యక్షులు సుకుమార్ పేట్కులే, జిల్లా అధ్యక్షులు దారట్ల విజయ్ శనివారం రాజస్థాన్ రాజధాని జైపూర్ లో జరిగిన సన్మాన సభలో పాల్గొని వినతి పత్రం సమర్పించి కోరారు. దీనికి స్పందించిన హర్యానా ముఖ్యమంత్రి తాను ఒక మాలి నని దేశంలో ఏ ప్రాంతంలో మాలిలకు అన్యాయం జరిగిన ఊరుకోనని మాలీలకు సామాజిక న్యాయం కల్పించడానికి కృషి చేస్తానని అన్నారు మీ స్థానిక ఎమ్మెల్యే ఎంపీలను వెంట తీసుకొని వస్తే తప్పకుండా ప్రధానమంత్రి తో మాట్లాడి పార్లమెంటులో బిల్లు పాస్ అయ్యేలా చూస్తానని మాట ఇచ్చారు కాగా కార్యక్రమం నిర్వాహకులు మరియు అఖిల భారతీయ మాలీ మహా సంఘం రాష్ట్ర అధ్యక్షులు సుకుమార్ పెట్కులే జిల్లా అధ్యక్షులు విజయ్ లను రాజస్థానీ శాలవా తిలకం దిద్ది ఘనంగా సన్మానించారు.



## విశ్వావసు నామ కి స్వాగతం

ఏడాదికో మారు కొత్త పేరుతో చైత్రమాసాదిన వచ్చిన ఉగాది నక్షత్ర గమనానికి శ్రీకారం నవవసంతానికి ఆహ్వానం మానవ జీవన వికాసానికి మావి చిగురు సుగంధ పరిమళాలతోమధురామృత కోకిల స్వరాగాల మణి మాణిక్యాల సమాహారం విశ్వావసునామముసామాజిక చైతన్య ఉద్దీపన సామరస్యానికి మార్గ సూచిక ఆయుర్వేద ఔషధానికి సరితూగే మానవ దేహాన్ని ఆరోగ్యవంతంగా మార్చే జీవితంలో నవరసాలను చిందించే ఆరు రుచులు ఉగాది పచ్చడి శుభ శకునాలను జనావళికి అందించేరాశి ఫలాల జాతక చక్రంపవిత్ర పారాయణ పంచాంగ పఠనం గ్రహదోషాల నివారణ ఫలితం ఆయురారోగ్య యశస్సు వికాసంసకల పాప వినాశకారకం ఉగాది వేల పంచాంగ శ్రవణం కవుల కవన వేదికల మిళితం తెలుగువారి పర్వతేజం భవిష్యత్తు కార్యాచరణ పునాది ఉజ్వల కాంతులను ఇచ్చు ఉగాది మీకిదే స్వాగతం కామిడీ సతీష్ రెడ్డి టీచరు ములుగు పల్లి ఉన్నత పాఠశాలమహా ముత్తారం మండలము భూపాల్ పల్లి జిల్లా 9848445134




## ముందస్తు ఉగాది వేడుకలు

**సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్**

రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలోని జడ్పీ ఉన్నత బాలికల పాఠశాలలో హెచ్ఎం రవీందర్ ఆధ్వర్యంలో ముందస్తు ఉగాది వేడుకలను నిర్వహించారు. విద్యార్థులు షడ్రుచుల ఉగాది పచ్చడి తయారుచేసి సహా విద్యార్థులకు పంపిణీ చేశారు. తెలుగు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఉపాధ్యాయులు శ్రీమతి, వీరస్వామి, లక్ష్మణ్ ,జ్యోతి రాణి, పిఈటి రాజశేఖర్ పాల్గొన్నారు.



## ముందస్తు ఉగాది ఉత్సవాల్లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**సమయజ్యోతి న్యూస్ నిర్మల్ బ్యూరో మార్చి 29.**

జిల్లా కలెక్టరేట్ సమావేశం మందిరంలో అధికారులు ముందస్తు ఉగాది ఉత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలు, అధికారులకు ముందస్తు విశ్వావసునామ ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు. ఉగాది నూతన సంవత్సరం నుంచి రెట్టించిన ఉత్సాహంతో పని చేస్తూ, అధికారులంతా జిల్లాను అన్ని రంగాలలో ముందు నిలిపేలా కృషి చేయాలన్నారు. అధికారులు ప్రజలకు ఆయురారోగ్యాలు కలగాలని కలెక్టర్ కాంక్షించారు. అనంతరం మెప్మా ఆధ్వర్యంలో మహిళలు వేసిన ముగ్గులను పరిశీలించారు.



# ఎంబిబిఎస్ పట్టాను అందుకున్న పేదింటి చదువుల తల్లి ఎస్.స్పందన

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి అమరచింత వనపర్తి జిల్లా.**

అమరచింత పట్టణం 5 వ, వార్డు ఎస్సీ కాలనీ కి చెందిన ఎస్. పుష్పలత, షాలెం రాజ్ దంపతుల ముద్దుల కూతురు ఎస్. స్పందన ఎంబిబిఎస్ పట్టాను అందుకుంది. స్పందన తల్లి పుష్పలత ఆశా వర్కర్, తండ్రి షాలేం రాజ్ ఫొటో గ్రాఫర్ వృత్తి ఉంటూ వారి ఇద్దరూ కూతురులు ఎస్. స్పందన, సహన లను ఉన్నత చదువులు చదివించాలని లక్ష్యం తో పెద్ద కూతురు ఎస్. స్పందన ను ఎంబిబిఎస్ చదివించారు.స్పందన 1 వ, తరగతి నుండి 3 వ, తరగతి వరకు విద్యాభ్యాసం ఎస్వీఎస్ పాఠశాల ఆత్మకూరు 3వ,తరగతి నుండి 10 వ,తరగతి వరకు ఎం. వి. రామన్ పాఠశాలలో సాగింది. ఇంటర్మీడియట్ ప్రతిభ కళాశాల మహబూబ్ నగర్ రిషి కళాశాల లో నీట్ లాంగ్ టర్మ్ కోచింగ్ తీసుకొని 2020 లో ఎంబిబిఎస్ సీట్ ను మమత మెడికల్ కాలేజీ బాచ్ పల్లి హైదరాబాద్ లో సీటు సాదించి కష్టపడి రాత్రనక 5.సంవత్సరాల 6 నెలలు చదివి ఎంబిబిఎస్ ను పూర్తి చేసి కళాశాల వైస్ ఛాన్సలర్ పువ్వాడ అజయ్ చేతుల మీద స్పందన ఎంబిబిఎస్ డాక్టర్ పట్టాను అందుకుంది. చదువుకు పేదరికం అడ్డుగా కాకూడదు.ఉన్నత చదువులు చదవలన్న నాలాంటి పేదింటి బిడ్డలకు ఉన్నత చదువులు చదివేందుకు పేదరికం అడ్డుగా కాకూడదని స్పందన అన్నారు. మా అమ్మ నాన్న కష్టపడి నా చదువు పూర్తి అయ్యేంతవరకు 15 లక్షల రూపాయలు ఖర్చు పెట్టారని అన్నారు. మా అమ్మ ఆశ వర్కర్ గా విధులు నిర్వహిస్తూ నవచైతన్య మహిళా సంఘంలో సభ్యులుగా ఉంటూ డబ్బులు పొదుపు చేస్తూ నెల నెల నా చదువుల నిమిత్తం తన ఖర్చులను తగ్గించుకొని నాకు డబ్బులు పంపేవారని అన్నారు. తల్లిదండ్రుల కళ్ళల్లో ఆనందభాష్పాలు. ఎస్. స్పందన ఎం. బి. బి. ఎస్ డాక్టర్ పట్టాను అందుకోవడంతో స్పందన తల్లిదండ్రులు పుష్పలత, షాలేం రాజ్ కళ్ళలలో ఆనంద భాష్పాలతోభా వోద్వేగానికి వారు లోనయ్యారు. అనంతరం సమయ జ్యోతి న్యూస్ ప్రతినీదితో వారు మా కూతురు డాక్టర్ పట్టాను అందుకోవడం మాకు ఆనందంగా ఉందని అన్నారు. పేద మధ్య తరగతి ప్రజలకు వైద్య సేవలు అందించాలని వారు ఆకాంక్షించారు.. ఎస్ స్పందన అభినందించిన అధికారులు, ప్రజాప్రతినిధులు. పేదింటి చదువుల తల్లి ఎస్ స్పందన ఎంబిబిఎస్ డాక్టర్ పట్టానందుకోవడంతో డిఎంఆర్ఎం ట్రస్ట్. చైర్మన్ దేశాయి ప్రకాష్ రెడ్డి, డీఎస్పీ .ఎస్ సుదర్శన్ తహసీల్దార్ రవి కుమార్, మండల విద్యాధికారి భాస్కర్ సింగ్,. వి. రామన్ పాఠశాల కరస్పాండెంట్ ఎం శ్రీధర్ గౌడ్, టిపిసిసి కల్లుగీత రాష్ట్ర చైర్మన్ కేశం నాగరాజు గౌడ్, మాజీ జెడ్పిటిసి రాజేందర్ సింగ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎస్. ఏ. రాజు, మాజీ మార్కెట్ చైర్మన్ వైస్ చైర్మన్ లు ఎస్. ఎం. అయూబ్ ఖాన్, నాగ భూషణం గౌడ్ ఎస్వీఎస్ పాఠశాల కరస్పాండెంట్ ఖాజాలాల్ అభినందించారు.




# సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేసిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్

**సమయజ్యోతి న్యూస్ మార్చి 29 బజార్ హత్నూర్**

బోథ్ మండలంలోని దన్నూర్ గ్రామానికి చెందిన మాల కిరణ్ కుమార్ కి మంజూరు అయిన రూ. 57,000/- విలువ గల సీఎంఆర్ఎఫ్ చెక్కును బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ నేరడిగొండ మండల కేంద్రంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు జక్క బాపు రెడ్డి, టౌన్ ప్రెసిడెంట్ ప్రశాంత్, రవి, భరత్ తదితరులు పాల్గొన్నారు.



# ఇఫ్తార్ విందు.. ఏఎంసి చైర్మన్.. ముస్లిం సోదరులకు ఈద్ ముబారక్

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి బాల్కొండ**

రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని మెండోరా మండలం వెలగటూరు జామ మసీదులో ప్రభుత్వం అధికారికంగా ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు వేల్పూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తింటి ముత్యంరెడ్డి ముఖ్యఅతిథి హాజరైనారు. కులమత భేదాలకు తావు లేకుండా అందరూ కలిసిమెలిసిగా ఉండాలని ఆకాశించారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులకు ముందస్తు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మైనారిటీ నాయకులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



# కేసీఆర్ కుటుంబ పత్రిక లెక్కలు తప్పింది

## ఎండిసీ చైర్మన్ ఈరవత్రి అనిల్

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి బాల్కొండ**

కేసీఆర్ కుటుంబ పత్రిక లెక్కలు తప్పిందని ఖనిజ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ ఈరవత్రి అనిల్ పేర్కొన్నారు. ఆయన హైదరాబాద్ గాంధీభవన్లో శనివారము విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తెలంగాణ అప్పు సీఎం తప్పు చెబుతున్నారని, తెలంగాణ అప్పు నాలుగున్నర లక్షల కోట్లు అని కవిత చెబుతుంది. ఆమె లెక్క తప్పింది కాబట్టే నిజామాబాద్ లో ఓడించారు. తెలంగాణ ఏర్పాటు తర్వాతా 90వేల కోట్ల మిగులు ఉంది. ఎఫ్ఆర్బీఎం 78వేల కోట్లు, ఎస్పివి 11 వేల కోట్లు, కార్పొరేషన్ లోన్లు 5వేల కోట్లు. రాష్ట్రాన్ని మీకు అప్పగిస్తే.. 7లక్షల 28వేల కోట్ల అప్పు పదేళ్లలో చేశారు. కార్పొరేషన్ లోన్లు ఒక లక్ష 27వేల కోట్లు. కార్పొరేషన్లకు ప్రభుత్వం గ్యారంటీ ఇస్తుంది. అవేకాక ఇతర అప్పులు కూడా కార్పొరేషన్ లు చేశాయి. గతంలో ప్రభుత్వ ఉద్యోగులకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ పదవి విరమణ రోజునే వచ్చేది. కానీ బిఆర్ఎస్ హయంలో అలా చేయలేదు. ఎస్సీ,ఎస్టీ సబ్ ప్లాన్, పెండింగ్ బిల్లులు, అగ్రికల్చర్ ఉచిత కరెంట్ చెల్లించాల్సింది లక్ష కోట్లు.
పదేళ్లలో బిఆర్ఎస్ చేసిన అప్పు 8లక్షల 19 వేల ఒక వంద 58 కోట్లు. లెక్కలు తప్పు చెప్పి..ప్రజలను తప్పదోవ పట్టిస్తామంటే... మేము లెక్కలు చెప్పాల్సి వస్తుందని అన్నారు.



# మత సామరస్యానికి ప్రతీక రంజాన్ పండుగ బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

**సమయజ్యోతి న్యూస్ మార్చి 29 బజార్ హత్నూర్**

ఇచ్చోడ మండల కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వం తరపున ఈద్గాలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ముఖ్యఅతిథిగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ముస్లిం పెద్దలు, యువకులు ఎమ్మెల్యే కి ఘన స్వాగతం పలికి సన్మానించారు. అనంతరం ముస్లిం సాంప్రదాయం ప్రకారం టోపి మరియు రుమాల్ కప్పారు. ఇఫ్తార్ కి దువా చేసి ముస్లిం సోదరులకు ఖజుర్ తినిపిస్తూ రోజా విరమింపజేశారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులు ఎమ్మెల్యే అనిల్ జాధవ్ కి ఖజుర్ మరియు ఫ్రూట్స్ తినిపించారు. అనంతరం ఎమ్మెల్యే అనిల్ జాధవ్ మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ముస్లింలను గౌరవించి రంజాన్ కు తోఫా మరియు ఇఫ్తార్ విందు ప్రభుత్వం నుంచి ప్రారంభించారని అన్నారు. మత సామరస్యానికి ప్రతీక రంజాన్ పండుగ అని ముస్లిం సోదరులు కఠోరమైన ఉపవాసం నేల రోజాలు చేపడుతూ భక్తిని చాటడం గొప్ప విషయమన్నారు. ఇఫ్తార్ విందులో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# రాహుల్ గాంధీ యే కాబోయే ప్రధానమంత్రి.

**సమయజ్యోతి మహబూబ్ నగర్ జిల్లా.**



2029 ఎన్నికల్లో రాహుల్ గాంధీని ప్రధానమంత్రిగా చేసే దిశగా నాయకులు, కార్యకర్తలు అడుగులు వేయాలని టిపిసిసి ఓబీసీ రాష్ట్ర వైస్ చైర్మన్ టి సి శ్రీనివాస్ ముదిరాజ్ అన్నారు. జై బాపూ జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమాన్ని విజయవంతం చేసి రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే లక్ష్యంగా కార్యక్రమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. జై బాపూ జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమాన్ని ప్రతి గ్రామంలో ప్రతి గడపకు చేరే దిశగా అడుగులు వేయాలని అన్నారు. బీసీ రిజర్వేషన్లు 42%, ఎస్సీ వర్గీకరణను సాధించి, రాజీవ్ యువ వికాసంతో యువతకు జీవనోపాధి కొరకై కృషి చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం వెంటే ప్రజలు ఉండాలని కోరారు.

# పేద ముస్లింలకు రంజాన్ సరుకుల అందజేత

## - సామాజిక కార్యకర్త ముడుపు మౌనిష్ రెడ్డి

**సమయజ్యోతి న్యూస్ ఆదిలాబాద్ :**

పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని శనివారం ఉర్దూ ఘర్ షాదీఖాన,భుక్తపూర్,న్యూ హౌసింగ్ బోర్డు కాలనీ,సుభాష్ నగర్,బంగారి గూడా కాలనీ లలో 600 నిరుపేద ముస్లిం కుటుంబాలకు తన వంతుగా రంజాన్ సరుకులను అందజేసిన సామాజిక కార్యకర్త,ముడుపు మౌనిశ్ రెడ్డి.మౌనిష్ రెడ్డి మాట్లాడుతూ లౌకిక దేశంలో కులమతాలకు అతీతంగా ప్రతి ఒక్కరి కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ, ఒకరికొకరు సహాయం గాని నిలుస్తూ, ప్రతి పండుగను సెలబ్రేట్ చేసుకోవాలని చెప్పారు.ఇందులో పేదవాళ్ళు సైతం పండుగ ఆనందాన్ని పాలుపంచుకునేలా వారికి ఉచితంగా సరుకులు అందజేస్తున్నామని తెలిపారు.వారివెంట అజీజ్,షఫీ,అశ్ఫాక్,ఆశన్న యాదవ్,మోరేష్,షకీల్,జహీర్,సురేందర్ రెడ్డి,సాగర్ రెడ్డి,వైభవ్ రెడ్డి,అతర్వ,దినేష్ రెడ్డి,శ్రీకాంత్ రెడ్డి తదితరులు ఉన్నారు.



# కలెక్టర్.. టెన్త్ పరీక్షా కేంద్రం తనిఖీ

**సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్**

రాజన్న సిరిసిల్ల పట్టణం గీతానగర్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి పరీక్షా కేంద్రాన్ని శనివారం కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఆకస్మికంగా తనిఖీ చేసి, పరీక్ష జరుగుతున్న సరళిని క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.



# ప్రజా సేవ కేంద్రం ఆధ్వర్యంలో చలివేంద్రము ప్రారంభము

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిది ఆదిలాబాద్**

బేల మండల కేంద్రంలోని స్థానిక ఆర్టీసీ బస్టాండ్ వద్ద ప్రజా సేవ కేంద్రం ఆధ్వర్యంలో శనివారం చలివేంద్రాన్ని బేల మాజీ జడ్పీటీసీ రాందాస్ నాక్లే జైనథ్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విలాస్ పటేల్ తో కలిసి యువజన కాంగ్రెస్ అసెంబ్లీ ఉపాధ్యక్షుడు సామ రూపేష్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ప్రజా సేవ కేంద్రం వ్యవస్థాపకులు గట్ల రవి మాట్లాడుతూ వేసవి ఎండల దృష్ట్యా ప్రయాణికుల సౌకర్యార్థం దాహం తీర్చేందుకు వీలుగా ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు.కాగా ప్రయాణికుల కోసం దాహార్తి తీర్చడానికి చలివేంద్రం ఏర్పాటు చేయడం పట్ల పలువురు సంతోషం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నానాజీ పాటిల్,యువజన కాంగ్రెస్ బేల మండల అధ్యక్షుడు గోడే అవినాష్,ఎస్సీ సెల్ బేల మండల అధ్యక్షుడు విట్టల్ దౌతుడే,మంచికంటి సాయి,సుమిత్,తదితరులు పాల్గొన్నారు



# ఉగాది పండుగకు సిద్ధమైన శ్రీ మహాశక్తి దేవాలయం.

- ప్రత్యేక పూజలు, పంచాంగ శ్రవణానికి ఏర్పాట్లు పూర్తి
- పంచాంగ శ్రవణానికి హాజరుకానున్న కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్

**కరీంనగర్ సమయజ్యోతి**

కరీంనగర్ పట్టణం చైతన్యపురిలోని మహిమాన్విత శ్రీ మహాదుర్గ, శ్రీ మహాలక్ష్మి, శ్రీ మహాసరస్వతి అమ్మవార్ల దివ్య క్షేత్రం శ్రీ మహాశక్తి దేవాలయం తెలుగు నూతన సంవత్సర ఉగాది వేడుకలకు సిద్ధమైంది. తెలుగు నూతన సంవత్సరం ఉగాది వేడుకలను పురస్కరించుకొని శ్రీ మహాశక్తి దేవాలయానికి కరీంనగర్ జిల్లాతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల నుండి తరలివచ్చే అశేష భక్తులకు కనువిందు చేసేలా అమ్మవార్లకు ప్రత్యేక అలంకరణతో పాటు దేవాలయ ప్రాంగణాన్ని సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు.

శ్రీశ్రీశ్రీ జగద్గురు శంకరాచార్య హంపి విరూపాక్ష విద్యారణ్య పీఠాధిపతులు శ్రీ విద్యారణ్య భారతి స్వామి వారి ఆశీస్సులతో ఆదివారం రోజున ఉగాది పండుగను పురస్కరించుకుని దేవాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరగనున్నాయి. ఉదయం 4:30 గం.లకు శ్రీ మహాదుర్గ,శ్రీ మహాలక్ష్మి,శ్రీ మహా సరస్వతి అమ్మవార్లకు అభిషేకం అనంతరం అమ్మవార్లకు ప్రత్యేక అలంకరణ చేపట్టనున్నారు. ఉదయం 7 గంటలకు ఉగాది పచ్చడి వితరణ, సాయంత్రం 6 గంటల 30 నిమిషాలకు పంచాంగ శ్రవణ కార్యక్రమాలు నిర్వహించనున్నారు. దేవాలయంలో జరుగునున్న పంచాంగ శ్రవణ కార్యక్రమానికి కేంద్ర మంత్రివర్యులు శ్రీ బండి సంజయ్ కుమార్ గారు హాజరుకానున్నారు. ప్రజల ఆశలు, ఆకాంక్షలకు ప్రతిరూపంగా విచ్చేస్తున్న ఉగాది (తెలుగు నూతన సంవత్సరం) విశ్వావసు నామ సంవత్సరంలో దేవాలయంలో జరుగుతున్న ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో సమస్త హిందూ బంధువులంతా పాల్గొని అమ్మవార్ల కృపకు పాత్రులు కాగలరని ఆలయ నిర్వాహకులు కోరారు.

# కెటిఆర్ సేన మండల అధ్యక్షులుగా మురహరి తిరపతి

**చిట్యాల మార్చి 29 సమయజ్యోతి**

కెటిఆర్ సేన రాష్ట్ర అధ్యక్షులు మెంగాని మనోహర్ అదేశాలమేరకు చిట్యాల మండల కేటీఆర్ సేన మండల అధ్యక్షులు గా మురహరి తిరుపతి (ట్రిమ్స్) ను నియమించినట్టు కెటిఆర్ సేన జిల్లా అధ్యక్షుడు వీసం భరత్ రెడ్డి మరియు నియోజకవర్గ అధ్యక్షులు పిన్నింటి మణిదీప్ రావు ప్రకటించారు. నియమకపత్రాన్ని చిట్యాల బీఆర్ఎస్ మండల అధ్యక్షులు అల్లం రవీందర్ తో కలిసి చిట్యాల మండల కేంద్రంలో అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ ఎదుగుదల నిరంతరం పాటుపడుతని అన్నారు అలాగే కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఎ ఒక్క హమి పూర్తిగా అమలు చేయలేదని ప్రభుత్వం పై ఒత్తిడి తెచ్చి ప్రజా లకు వివరించి ప్రభుత్వం చేస్తున్న వ్యతిరేకంగా విదానాలపై పోరాడుతామని అన్నారు నా నియామకానికి సహకరించిన మండల జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పిట్ట సురేష్, మాజీ జడ్పీటిసి గొర్రె సాగర్, పిఎసిఎస్సి చైర్మన్ కుంభం క్రాంతి కుమార్ రెడ్డి, ఏరుకొండ రాజేందర్, పెరుమాండ్ల రవీందర్, దూదిపాల తిరుపతి రెడ్డి, ఆరె పల్లి సమ్మయ్య, యూత్ నాయకులు గుండు నగేష్ తదితరులు. పాల్గొన్నారు...

# 31వ డివిజన్లో ఇంటింటికి కాషాయ ధ్వజం పంపిణీ.

**కరీంనగర్ సమయజ్యోతి**

కరీంనగర్ పట్టణం 31 డివిజన్ పరిధిలోని లక్మినగర్ నివాసి దేవసాని సరస్వతిసత్యనారాయణ ఆధ్వర్యంలో స్వస్తిశ్రీ విశ్వవసు తెలుగు నూతన సంవత్సరం ఉగాది సందర్భంగా ప్రతి ఇంటికి కాషాయ ధ్వజం పంపిణీ చేశారు.

ఇట్టి కార్యక్రమంలో కరుణాకర్, రాజేష్, శంకర్,రామారావు,పాపన్న, పవన్ ,బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ నాంపల్లి శ్రీనివాస్, ఓబీసీ రాష్ట కార్యవర్గ సభ్యులు అడిచెర్ల రాజు,ఈస్ట్ జోన్ అధ్యక్షులు అవదుర్తి శ్రీనివాస్, సెంట్రల్ జోన్ కన్వీనర్ తణుకు సాయికృష్ణ, మాసం గణేష్, పసుపులేటి శివానందం, గర్దాస్ సతీష్, వంగ సంపత్ పటేల్, వంశీ. శశికాంత్ రాకేష్ సంతోష్ తిరుపతి, తదితరులుపాల్గొన్నారు.

# ముందస్తుగా..విశ్వావసు నామ సంవత్సర ఫలితాలు

## విశ్లేషించిన వేద పండితులు శాస్త్రుల మెట్టు రామ శర్మ

**సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్**

విశ్వావసు నామ సంవత్సర ఫలితాలను రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం మద్దికుంట వేదపండితులు శాస్త్రుల మెట్టు రామ శర్మ పేర్కొన్నారు. రాజు రవి చంద్రుడు మంత్రి మిగతా నవ నాయకులలో ఎక్కువగా పాప ఆధిక్యత ఉండడంతో రాజులకు ప్రజలకు మధ్య వ్యత్యాసంతో పరస్పర ద్వేషం కలిగి ఉంటారు. రాజకీయ నాయకులు స్వార్థ చింతనతో చంచల స్వభావంతో సరైన నిర్ణయాలు తీసుకోక పోవడంతో, ప్రజలకు రాజులకు పరస్పర విరోధం కలుగుతుంది.

14 జనవరి పుష్య శుద్ధ ఏకాదశి రాత్రి 9 గంటలకు మకర సంక్రమణ ప్రవేశం. ఈ యేడు సూర్య గ్రహణాలు లేవు. భారతదేశానికి కనిపించవు.

**వాతావరణం:** చైత్రమాసం (ఏప్రిల్ మాసం) అక్కడక్కడ వడగండ్ల వర్షాలు కురిసే అవకాశం ఉంది. మే నెలలో వడగాలులు, వడగండ్ల వర్షాలు, కొన్ని ప్రాంతాల్లో ఒక మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసి వృక్షాలు నేలకొరికే అవకాశం ఉంది. జూన్ 20 ఆశ్లేష నుంచి పుష్యమి కార్తె వరకు సమృద్ధిగా వర్షాలు కురిసి, వరదలు వాగులు పొంగిపొర్లుతాయి.

సెప్టెంబర్ లోనూ అధిక వర్షాలు కురిసే అవకాశం ఉంది. ధాన్యాల ధరలు పెరుగుతాయి. వర్షాలు అనుకూలించక ధాన్యాల ధరలు పెరుగుతాయి. ఈ సంవత్సరం ఎర్రని భూముల్లో ఎర్రని పంటలు ఎక్కువగా పండి, ధరలు తగ్గుతాయి.

**ప్రమాదాలు జన నష్టాలు:** వైశాఖ మాసంలో ప్రజల సంక్షోభము కలహాలు పెరుగుతాయి. ఉష్ణోగ్రత వలన జన నష్టం జరిగే అవకాశం ఉంది. రైలు రోడ్డు విమాన ప్రమాదాలు అగ్ని ప్రమాదములు జరుగుతాయి. ప్రాణ నష్టం తక్కువగా ఉన్నా, ప్రమాదాలు జరుగుతుంటాయి. బట్టలు బంగారం వ్యాపారులకు నష్టాలు కలిగే అవకాశం ఉంది. పండితులకు సన్యాసులకు మఠాధిపతులకు పీఠాధిపతులకు అవమానములు జరిగే అవకాశాలు ఉన్నాయి. స్త్రీలు అన్ని రంగాల్లో రాణించినప్పటికీ క్రీడా రంగంలో విశేషంగా ప్రతిభ చూపుతారు. స్త్రీ పురుషులు అనుచిత ప్రవర్తనతో కులాంతర వివాహాలు ఎక్కువగా జరుగుతాయి. భార్యాభర్తలు మధ్య సమయానం లేక వివాదాలు పెరుగుతాయి.



# ఒవైసీసహా ఎవరు అడ్డుపడ్డా.... వక్ఫ్ బోర్డు సవరణ బిల్లు ఆగదు

- అతి త్వరలోనే పార్లమెంట్ ఆమోదించడం తథ్యం
- మజ్లిస్ దేశద్రోహ పార్టీ
- మతం కోణంలో అడ్డుకుంటే ప్రజలే తిరగబడతారు
- దేశం కోసం కఠిన నిర్ణయాలు తీసుకునేందుకు వెనుకాడబోం
- దేశ ప్రజలను, ఆస్తిపాస్తులను కాపాడాల్సిన బాధ్యత మాపై ఉంది
- కరీంనగర్ లో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ హాట్ కామెంట్స్...
- కరీంనగర్ లో బండి సంజయ్ ను సన్మానించిన న్యాయవాదులు
- న్యాయవాదుల కాన్ఫరెన్స్ హాలు కోసం రూ.50 లక్షలిస్తానని హామీ

**కరీంనగర్ బ్యూరో సమయజ్యోతి**

భారత రాజ్యాంగానికి భవిష్యత్‌లో ఆర్ఎస్ఎస్ భావజాలంతోనే ముప్పు పొంచి ఉందంటూ మజ్లిస్ అధినేత అసదుద్దీన్ ఒవైసీ చేసిన వ్యాఖ్యలపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మండిపడ్డారు. మజ్లిస్ పార్టీయే అసలైన దేశద్రోహ పార్టీ అని ఆగ్రహం వ్యక్తం చేశారు. మోదీ ప్రభుత్వం జాతీయవాద భావజాలంతో పనిచేస్తోందన్నారు. వక్ఫ్ బోర్డు బిల్లు పై దేశవ్యాప్తంగా మద్దతు లభిస్తోందన్నారు. ఒవైసీసహా కుహనా లౌకిక వాదులు ఎంత అడ్డుకున్నా పార్లమెంట్ లో అతి త్వరలోనే వక్ఫ్ బోర్డు సవరణ బిల్లును ఆమోదం పొందుతుందని స్పష్టం చేశారు. దేశం ప్రజల కోసం మోదీ ప్రభుత్వం మరిన్ని కఠిన నిర్ణయాలు తీసుకునేందుకు వెనుకాడబోదని ఉద్ఘాటించారు.

ఈరోజు కరీంనగర్ లోని జిల్లా కోర్టు కాంప్లెక్స్ లోని న్యాయవాదుల డిజిటల్ లైబ్రరీ కోసం బండి సంజయ్ రూ.15 లక్షలు మంజూరు చేశారు. ఈ సందర్భంగా న్యాయవాదులంతా బండి సంజయ్ ను సన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అంజిరెడ్డి, మాజీ మేయర్ సునీల్ రావు, బార్ అసోసియేషన్ అధ్యక్షులు రాజ్ కుమార్, కార్యదర్శి బేతి మహేందర్, బాస సత్యనారాయణ, కోమాల ఆంజనేయులు తదితరులు హాజరై ప్రసంగించారు. అనంతరం బండి సంజయ్ మాట్లాడుతూ ఏమన్నారంటే...

ప్రజల కోసం ఎన్నో పోరాటాలు చేసి కేసులు ఎదుర్కొన్న. 109 కేసులు నాపై ఉన్నాయి. పలుమార్లు జైలుకు పోయిన. ప్రతిసారి నన్ను కాపాడుతోంది న్యాయవాదులే. వారి సంక్షేమం కోసం అన్ని విధాలా సహకరిస్తా. న్యాయవాదుల కాన్ఫరెన్స్ కోసం సీఎస్సార్ ఫండ్స్ నుండి మరో రూ.50 లక్షల సాయం చేసేందుకు నావంతు క్రుషి చేస్తా..

వక్ఫ్ బోర్డు బిల్లు పై మజ్లిస్ నేత ఒవైసీ అడ్డగోలుగా మాట్లాడుతున్నడు. దేశమంతా వక్ఫ్ బోర్డు బిల్లుకు మద్దతు పలుకుతున్నరు. ఒవైసీలాంటి ఎంత మంది వచ్చినా వక్ఫ్ బోర్డు సవరణ బిల్లు ఆగదు. పార్లమెంట్ లో ఆమోదించి తీరుతాం. ఈ దేశ ప్రజల ఆస్తిపాస్తులు కాపాడాల్సిన బాధ్యత మాపై ఉంది. వక్ఫ్ బోర్డు సవరణ బిల్లుపై అందరి అభిప్రాయాలు తీసుకున్నాం. దేశమంతా తిరిగి అభిప్రాయాలను సేకరించాం. పార్లమెంట్ సంఘం సమావేశమై నివేదిక కూడా సమర్పించింది. అతి త్వరలో వక్ఫ్ బోర్డు సవరణ బిల్లు ఆమోదం పొందడం తథ్యం. మతం కోణంలో ఆలోచించి





దీనిని అడ్డుకోవడం సరికాదు. అలాంటి వారిపై ప్రజలు తిరగబడే ప్రమాదం ఉంది.

వక్ఫ్ బోర్డు పేరు తీరుతో పేదలు ఎన్ని ఇబ్బందులు పడ్డారో నాకు తెలుసు. ఈ కరీంనగర్ లోనే ఓ పేద వ్యక్తి తరతరాల నుండి ఇంటిని నిర్మించుకున్నరు. వాళ్ల తాత, ముత్తాతలు ఆ ఇంట్లోనే ఉంటున్నారు. కానీ వక్ఫ్ బోర్డు స్థలమని చెప్పి అనుమతులన్నీ రద్దు చేసి ఇబ్బంది పాల్జేశారు. ఇలాంటివి దేశవ్యాప్తంగా ఉన్నాయి. అందుకే దేశ ప్రజలను, ఆస్తిపాస్తులను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని సవరణ బిల్లు రూపొందించాం. దీనిని మతం కోణంలో చూపి రెచ్చగొట్టాలని కుహనా లౌకిక వాదులు చూస్తున్నారు. ఒవైసీ సహా కుహనా లౌకిక వాదులు ఎవరు అడ్డుకున్నా ఈ బిల్లు ఆగదు... దేశ శ్రేయస్సు కోసం మోదీ ప్రభుత్వం మరిన్ని కఠిన నిర్ణయాలు తీసుకునేందుకు సిద్ధంగా ఉంది

# ఉగాది పర్వదినాన ప్రతి ఇంటిపై కాషాయ జెండా ఎగరవేయాలి!

## - సామాజిక కార్యకర్త మిట్టపల్లి ప్రవీణ్ కుమార్

సుల్తానాబాద్ పట్టణంలోని సంతాన వేణుగోపాలస్వామి ఆలయం లో ఉగాది పర్వదినం సందర్భంగా హిందువుల ఐక్యత చాటడం కోసం శ్రీరాముడి ఆశీస్సులు ప్రతి ఒక్కరి ఇంటి లో ఉండాలనే ఉద్దేశం తో ప్రతి ఇంటిపై కాషాయం జెండా ఎగరవేయాలని సామాజిక కార్యకర్త మిట్టపల్లి ప్రవీణ్ కుమార్ అన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుల్తానాబాద్ పట్టణంలో ప్రతి ఇంటింటికి కాషాయం జెండాను ఉచితంగా ఇస్తున్నామని దీని ద్వారా మన హిందువుల ఐక్యత చాటేందుకు ఇది మంచి సమయమని భారతదేశం హైందవదేశమని, అన్ని మతాల కంటే హైందవ మతం గొప్పదని అన్నారు. అనంతరం సామాజిక కార్యకర్త తుమ్మ రాజ్ కుమార్ మాట్లాడుతూ హిందూ ధర్మం పట్ల చిన్న వయసు లోనే అవగాహన తెచ్చుకోవాలని ప్రతి ఒక్కరు దేవాలయాలను సందర్శించి దేవుళ్లను పూజించాలని సుల్తానాబాద్ పట్టణ ప్రజలకు మిట్టపల్లి ప్రవీణ్ కుమార్ ఈ కాషాయం జెండాను శ్రీరాముని ఫోటోతో కూడిన జెండాను ఉచితంగా ఇవ్వడం చాలా సంతోషకరమని దీన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకొని ఈ ఉగాది పండుగ రోజున ప్రతి ఇంటిపై కాషాయం ధ్వజాన్ని ఎగురవేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో హిందూ వాహిని నాయకులు కామనీ రాజేంద్రప్రసాద్, బండారి సూర్యం, కందునూరి కుమార్, ఎలగందుల మల్లేశం, శెట్టి శ్రీనివాస్, రామిడి రవి, రాపోలు ధర్మేందర్, బ్రహ్మాచారి, వైద్య లక్ష్మణ్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు..



# శాంతి సంక్షేమ కమిటీ సమావేశం నిర్వహించిన కరీంనగర్ టౌన్ డివిజన్ పోలీసులు.

## - కరీంనగర్ అడిషనల్ డీసీపీ ఏ లక్ష్మీనారాయణ.

**కరీంనగర్ సమయజ్యోతి**

రాబోయే పండుగలను కుల మతాలకు అతీతంగా స్నేహపూర్వకంగా నిర్వహించుకోవాలని కరీంనగర్ అడిషనల్ డీసీపీ ఏ లక్ష్మీనారాయణ కోరారు. శనివారం కరీంనగర్ పోలీసు కమిషనరేట్ కేంద్రంలోని అస్త్ర కన్వెన్షన్ హాలు నందు పలు మతాలకు చెందిన పెద్దలతో శాంతి సంక్షేమ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అడిషనల్ డీసీపీ మాట్లాడుతూ రానున్న ఉగాది , రంజాన్ , శ్రీరామనవమి మరియు హనుమాన్ జయంతి సందర్భంగా ప్రజలంతా పండుగలను కలిసిమెలిసి స్నేహపూర్వక వాతావరణంలో జరుపుకోవాలని కోరారు. ఇతర వర్గాలకు ఇబ్బందికలిగే విధంగా ఆకతాయిలు సామజిక మాధ్యమాల్లో పెట్టు పోస్టులను నమ్మవద్దని వాటిని వాస్తవాల కాదా గమనించాలని , అటువంటివి ఏదైనా దృష్టికి వస్తే సంబంధిత పోలీసు అధికారులకు సమాచారం అందించాలని వారు కోరారు. ఇటువంటి చర్యలకు పాల్పడే బాధ్యులను గుర్తించి చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టౌన్ ఏసీపీ వెంకటస్వామి , ఇన్స్పెక్టర్లు బిల్లా కోటేశ్వర్ కరీంనగర్ వన్ టౌన్ , సృజన్ రెడ్డి కరీంనగర్ టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఇతర మత పెద్దలు అధికారులు పాల్గొన్నారు.



# ఆదిత్యహృదయ పఠనం ఆరోగ్యకరం

## పంచాంగ శ్రవణంతో కాలగతుల వెల్లడి

**యాదగిరిగుట్ట,మార్చి29(సమయజ్యోతి):**

ఏ మతంలో లేనన్ని పండగలు ఆచారాలు హిందూ సంప్రదాయంలో ఉన్నాయి. ఉగాది అనగానే ముందుగా స్ఫురణకు వచ్చేది పంచాంగ శ్రవణం. పండగ రోజు సాయంత్రం దేవాలయాల్లో జరిగే పురాణ శ్రవణం వినడం వల్ల కూడా సామాజిక సమభావన స్ఫూర్తి కలుగుతుంది. ఇక తిథి, వార, నక్షత్ర, యోగ, కరణాలు- అనే అయిదు అంగాలను జ్యోతిషశాస్త్ర రీత్యా గణించిన గ్రంథమే 'పంచాంగం'. సంవత్సర ఆరంభంలో గ్రహ, నక్షత్ర, వారాదులు అనుసరించి కాలగమనాన్ని తెలుసుకోవడమే పంచాంగ శ్రవణం. నిత్యం అనుష్ఠానం చేసుకొనేటప్పుడూ దేశ, కాల సంకీర్తన అనే సంప్రదాయం ఉంది. ఆ సమయంలో మనం ఉన్న ప్రాంతం; అక్కడి నది, పర్వతాల ప్రస్తావన; దేశ సంకీర్తన; ఆనాటి తిథి, వార, నక్షత్రాది స్మరణ కాల సంకీర్తన ఉంటుంది. అనునిత్యం ఈ సంప్రదాయాన్ని పాటించడం వల్ల, ఆ రోజుకు సంబంధించిన కాలభాగాలు జ్ఞప్తిలో ఉంటాయి. ఉగాదినాడు నూతన సంవత్సర ఆరంభాన్ని కాలస్వరూపుడైన భగవంతుడి ఆరాధనతో పవిత్రంగా ఆచరించడం భారతీయుల సంప్రదాయం. వివిధ వ్యాధులు దాడి చేస్తున్న క్రమంలో ఉగాది రోజు ఆదిత్యహృదయ పఠనం మంచిదని ఆర్యోక్తి. ఈ యేడు విశ్వావసు ఆదివారం రావడం,రాజు సూర్యుడు కావడం వల్ల సూర్యారాధన మంచిదని పండితులు చెబుతున్నారు. ఇది మనిషిలో శక్తికి కారణమవుతుందన్నారు. సూర్యోదయంతో మన ఉగాది ప్రారంభం రోజు ఆదిత్యహృదయ పఠనం మంచిదని పెద్దల ఉవాచ. ఉత్సాహం, ఆశాభావం, దేశహిత కాంక్షతో నూతన వత్సర విశ్వావసును స్వాగతిద్దాం. సమస్త ప్రాణికోటికి జీవన శక్తిని, ఆరోగ్య భాగ్యాన్ని ప్రసాదించే ప్రత్యక్ష దైవం సూర్యనారాయణుడు. ఆయనకు రవి, భాస్కరుడు, దినమణి, దివాకరుడు, ఆదిత్యుడు ఇలా అనేక పేర్లు ఉన్నాయి. అవన్నీ సూర్యుడి ప్రాభవాన్ని తెలియజేస్తాయి. సూర్య మహిమను 31 శ్లోకాల్లో 'ఆదిత్య హృదయం' పేరిట వాల్మీకి మనకు అందజేశారు. ఇది రామాయణం 'యుద్ధకాండ'లో ఉంది. రామరావణ యుద్ధాన్ని ఆకాశం నుంచి దేవతలు, మహర్షులు, గంధర్వులు ఉత్కంఠగా చూస్తుంటారు. వారిలో అగస్త్య మహర్షి ఉంటాడు. తపోశక్తితో పరమేశ్వరుడి అనుగ్రహం పొందిన రావణుణ్ని సంహరించడం ఎలా అని ఆలోచిస్తూ రాముడి వద్దకు వెళతాడు. వెళ్ళి ఆదిత్య హృదయాన్ని ఉపదేశించడంతో, దాన్ని రాముడు పఠించి యుద్ధంలో విజయం సాధిస్తాడు. శాస్త్ర విధిని అనుసరించి ముందురోజే శుభ్రం చేసుకున్న గృహాన్ని మామిడి తోరణాలు, రంగవల్లులు, పసుపు గుమ్మాలతో అలంకరించడం సంప్రదాయం. బ్రాహ్మీ ముహూర్తంలో అభ్యంగన స్నానం చేసి గణపతిని, ఇష్టదేవతను పూజించాలి. వాణీ హిరణ్యగర్భ థ(సరస్వతి, బ్రహ్మ)లు, లక్ష్మీ నారాయణులు, ఉమా మహేశ్వరులతో పాటు దిక్పాల కులను, నవగ్రహాలను యథాశక్తి అర్చించాలి. సంవత్సరం, పగలు, రాత్రి, పక్షం, మాసం, అయనం, యుగం, కల్పం... వీటన్నింటికీ పేర్లు, లక్షణాలు ఉన్నాయి. వీటి పరిజ్ఞానమే సంస్కృతి సంబంధ వారసత్వంగా భారతీయులందరి కర్తవ్యం. ఈ కర్తవ్య పాలనలో ఉగాది ఒక మధుర ఘట్టం. పంచాంగ శ్రవణ అనంతరం ఉగాది పచ్చడిని నివేదించి, ప్రసాదంగా స్వీకరించడం విధి. వేప పూత, మామిడి, బెల్లం దీని ప్రధాన ద్రవ్యాలు అని శాస్త్రం చెబుతోంది. కాలం ఎటువంటివాటిని సూచిం చినా సంకల్ప బలం, సత్కర్మ ఆచరణ, సద్భావనతో సవరించుకోగలం అనే చక్కటి విషయాన్ని పలు ధార్మిక, జ్యోతిష గ్రంథాలు చెబుతున్నాయి.

# పాతబస్తీలో రంజాన్ సందడి

## జోరుగా షాపింగ్ చేసిన ప్రజలు

## రాత్రిపూట వెలుగులో షాపంగ్ మజా

**హైదరాబాద్,మార్చి29(సమయజ్యోతి):**

ముస్లిం సోదరులు రంజాన్ పర్వదినంసందర్భంగా హైదరాబాద్ మార్కెట్లు కళకళలాడాయి. గత వారం పదిరోజులుగా హైదరాబాద్ మార్కెట్లు రాత్రిళ్లు కళకళలాడాయి. వెలుగులు విరజిమ్మే కాంతుల్లో పండగ సందడి నెలకొంది. ఇలా కొనుగోళ్లతో హైదరాబాద్ మార్కెట్లు కళకలలాడాయి. అర్ధరాత్రి వరకూ దీపాల వెలుగులో పాతబస్తీ పులకించింది. పండుగ షాపింగ్ చేసుకోవడానికి ముస్లింలు ప్రాధాన్యం ఇస్తారు. అర్ధరాత్రి దాటాక నగరంలో మార్కెట్లు జనరద్దీతో కిటకిటలాడాయి. పండుగకు ఒక్క రోజు మాత్రమే మిగిలి ఉండడంతో చార్మినార్ పరిసరాలలో బట్టలు, చెప్పులు ఇతర వస్తువులు చౌకగా లభిస్తుండడంతో ప్రజలు తండోపతండాలుగా తరలివచ్చారు. దీంతో పాతబస్తీలోని మార్కెట్లన్నీ కొనుగోలుదారులతో కిటకిటలాడాయి. రంజాన్ కొనుగోళ్లు చివరి దశకు చేరుకోవడంతో క్రయవిక్రయాలు జోరందుకున్నాయి. వ్యాపారులు కొనుగోలుదారులను ఆకర్షించేలా ఏర్పాట్లు చేసుకున్నారు. రంజాన్ పండుగ సందడితో ముస్లిం సోదరుల కొనుగోళ్ళతో చార్మినార్ పరిసరాలు కిక్కిరిసిపోయాయి. పాతబస్తీలోని ప్రతి బస్తీ, ప్రతి వాడలో ఇదే పరిస్థితి. అఫ్జల్‌గంజ్ నుంచి బార్కస్ వరకు ప్రధాన రహదారులలో ఉండే దుకాణాలే కాకుండా గల్లీల్లో ఉండే చిన్నచిన్న దుకాణాలు కూడా రద్దీగానే మారుతున్నాయి. రాత్రి 10 గంటల నుంచి ఇంకా ఎక్కువగా కొనుగోళ్ళు పెరుగుతుండడం, తెల్లవారు జామున 4గంటల సమయంలో కూడా దుకాణాలు కొనుగోలుదారులతో కిక్కిరిసి ఉండడం విశేషం. సహజంగా పాతబస్తీలో ప్రజల అలవాట్లు, సంస్కృతి విభిన్నంగా ఉంటుంది. పెళ్ళిళ్లు, శుభకార్యాలు, షాపింగ్‌లు ఏవైనాసరే ఇక్కడ రాత్రిపూటే మొదలవుతాయి. ఇది తరతరాలుగా వస్తున్న పాతబస్తీ సంస్కృతి. పురుషులు పగటిపూట ఉద్యోగాలు, వ్యాపారాలు చేసుకొని సాయంత్రం ఇంటికి చేరుకుంటాయి. మహిళలు పగలు ఇంటి పనులు చూసుకొని సాయంత్రం ఇఫ్తార్ ముగించుకుని తీరిగ్గా షాపింగ్‌కు బయలుదేరి తెల్లవారుజాము వరకు తమకు కావాల్సిన వస్తువులు కొనుగోలు చేసుకుంటారు.

# రంజాన్ ప్రార్తనలకు ఏర్పాట్లు

## పాతబస్తీలో భారీ బందోబస్తు

**హైదరాబాద్,మార్చి29(సమయజ్యోతి):**

రంజాన్ పండుగ సందర్భంగా నగరంలో ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈనెల 31న ఈదుల్ ఫితర్ ప్రత్యేక ప్రార్థనలు చేయడానికి భారీ సంఖ్యలో ముస్లింలు తరలిరానున్న మీరాలం ఈద్గా, మక్కామసీదు, పాతబస్తీలోని చౌక్ మసీదు, వజీర్‌అలీ మసీదు, హాఫీజ్‌డంకా మసీదు, అఫ్జల్‌గంజ్ జామా మసీదు, సిద్దిఅంబర్ బజార్ మసీదులతోపాటు మాసాబ్‌ట్యాంక్‌లోని హాకీ స్టేడియం వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. సెవెన్ టూంబ్స్, లంగర్‌హౌజ్, సికింద్రాబాద్, మాదన్నపేట్, కొత్తపేట్, కులీకుతుబ్‌షా స్టేడియం, ఎన్టీఆర్ స్టేడియంలతో పాటు వివిధ ఈద్గాలు, మైదానాల్లో ప్రత్యేక నమాజ్‌లు సాగుతాయి. రంజాన్ పండుగ భారత్‌లో సోమవారం జరుగనుందని సమాచారం. తెలంగాణలో కూడా అదేరోజు జరపాలని మతపెద్దలు నిర్ణయించారు. పండగ నిర్ధారణకు హేతువైన నెలవంక దర్శనంతో ఈదుల్ ఫితర్‌కు సిద్ధం అవుతారు. ఈ క్రమంలో సోమవారం రోజున పండుగను జరుపుకోవడానికి సిద్ధంగా ఉన్నారు. స్లిం ఉలేమాలు, ముఫ్తీలతో కూడిన రుహితే హిలాల్ కమిటీ నిర్ణయం మేరకు దీనిని జరుపుకుంటారు. వివిధ ప్రాంతాల నుంచి చంద్రవంకకు సంబంధించి సమాచారం సేకరించారు. సూర్యుడు అస్తమించిన తరువాత రాష్ట్రంలోని వివిధ జిల్లాలు, పొరుగు రాష్ట్రాలకు చెందిన పలు ప్రాంతాల నుంచి ముస్లింలు ఫోన్లు చేసి చంద్రవంక దర్శనం గురించి తెలుసుకుంటారు. ఈ విషయాన్ని ధ్రువీకరించుకున్న తరువాత కమిటీ పండగ ఏరోజు జరుగుతుందని ప్రకటిస్తారు. సౌదీఅరేబియా, దుబాయ్ తదితర గల్ఫ్‌దేశాల్లో కూడా ఇదే పద్దతిన పండుగను జరుపుకునే అవకాశాలు ఉన్నాయి.



# ఉగాది పచ్చడిలో ఔషధ గుణాలు

## షడ్రుచుల్లో ఔషధ ప్రభావం

**తిరుమల,మార్చి29(సమయజ్యోతి):**

ఉగాది పచ్చడిలో ఉపయోగించే పదార్థాలన్నీ ఆరోగ్య పరిరక్షణకు ఉపయుక్తమయ్యే దివ్య ఔషధాలే. ఉగాది అనగానే పచ్చడి గుర్తుకు రావటం అతి సహజం. ఈ పచ్చడిలో ఉండే షడ్రుచులు ఎంతో ప్రాముఖ్యత కలిగి ఉన్నాయి. అలాగే ఔషధ గుణాలూ ఉన్నాయి. ఉగాది పచ్చడి సేవనం వల్ల ఆరోగ్యం బాగుంటుందని నమ్మకం. ఉగాది రోజు మనం తినే ఆహారంలో షడ్రుచులు ఉంటాయి. వీటిలో ఏది లేకున్నా ఉగాది పచ్చడి సంపూర్ణం కాదు. ఆరోగ్యం పరిపుష్టం కోసమే ఇలా పెట్టారని పెద్దలు ఏనాడో చెప్పారు. మనశరీరం ఓ పద్ధతి ప్రకారం నిర్మితమై ఉంటుంది. అందుకే ఈ రుచులను సమపాళ్లల్లో ఎల్లవేళలా తీసుకోవచ్చు. శరీర అవయవాలు పనిచేయాలంటే దానికి తగ్గట్లుగా అవసరమైన ఆహారాన్ని ఇవ్వాల్సి ఉంటుంది. అందుకే పండగల రోజు అయినా వీటిని ఖచ్చింతంగా ఇవ్వాలని పెద్దలు నిర్ణయించి పెట్టారు. ఆరోగ్యానికి హాని కలిగించే సూక్ష్మ క్రిములను సంహరించే శక్తి వేపపూతకి ఉందని అందరికీ తెలిసిన విషయమే. ఉగాది ఆరోగ్యకరమైన పండగానే చెప్పుకోవాలి. శక్తి పెరుగుతుందని అంటున్నారు. అంటే కష్టం వచ్చినా, సుఖం వచ్చినా సమానంగా స్వీకరించాలనే చక్కటి సూచన చేస్తూ మన పెద్దలు ఈ పచ్చడిని ప్రసాదంగా స్వీకరించే అలవాటును పెట్టారు. అయితే ఉగాది రోజు వీటన్నిటిని మిశ్రనమంగా పచ్చడి చేసుకుని తీసుకోడం ఆచారంగా వస్తోంది. ఉగాది రోజు చేసుకునే వంటకాలు, పచ్చడి వెనక ఆరోగ్య రహస్యాలు దాగి ఉన్నాయి. ఉగాది రోజున చేసే ఉగాది పచ్చడిలో అన్నీ ఆరోగ్య లక్షణాలు ఉంటాయి. తీపి, చేదు, వగరు, ఉప్పు, కారం, పులుపుల మేళవింపుతో చేసే ఈ పచ్చడి అందించే రుచుల్లో దాగివున్న ఆరోగ్య రహస్యాలు ఉన్నాయని వైద్యులు సూత్రీకరిస్తారు. ఈ పచ్చడి కోసం నోరూరని తెలుగువారు ఉండరు. ఆయుర్వేదం ప్రకారం షడ్రుచులు మధుర, ఆమ్ల, లవణ, ఉప్పు, కటు, తిక్త రసాలు. మధుర రసం అంటే తీపి కూడా శరీరానికి అవసరం. ఇది వాతాన్ని తగ్గిస్తుంది, అవయవాలకు శక్తినిస్తుంది. శరీరానికి బలం, వర్ణం ఇస్తుంది. పైత్యం, దప్పికలను తగ్గిస్తుంది. చర్మానికి, కంఠానికి మృదుత్వాన్నిస్తుంది. దీన్ని ఎక్కువగా తీసుకుంటే శరీరంలో కొవ్వు తద్వారా బరువును పెంచు తుంది. అధిక నిద్రకు దారితీస్తుంది. చర్మ సమస్యలు, క్రిములు పెరుగుతాయి. కఫాన్ని పెంచుతుంది. ఆమ్ల రసం అంటే పులుపు నోటిలో లాలాజలాన్ని పెంచుతుంది. ఆహారానికి రుచిని, శరీర పుష్టిని ఇస్తుంది. వాత, కఫాలను తగ్గిస్తుంది. శరీర బరువును నియంత్రిస్తుంది. మానసికోల్లాసాన్ని ఇస్తుంది. లవణ రసం చాలా తక్కువ ప్రమాణంలో తీసుకోవాలి. కణజాల పనితీరుకు లవణం అవసరం. జ్వరం, వడదెబ్బలు రాకుండా నివారిస్తుంది. వచ్చినప్పుడు లవణరసం ఉన్న పదార్థాలను తీసుకుంటే నీటిశాతం సమతుల్యం అవుతుంది. ఆహారం త్వరగా అరిగేటట్లు చేస్తుంది. విసర్జన సక్రమంగా ఉండేట్లు చేస్తుంది. దీన్ని మోతాదు మించి తీసుకుంటే గుండె, కిడ్నీలకు ప్రమాదం. ఉప్పు కఫాన్ని బయటకు పంపుతుంది. ఎక్కువైతే చర్మం, వెంట్రుకలు, దంతాలకు హాని చేస్తుంది. కారం శరీరంలోని కణాలను ఉద్రేకపరిచి, వేడిని పెంచుతుంది. మంటను పుట్టిస్తుంది. నోటిని పొడిబారేలా చేస్తుంది. ముక్కు, కళ్ల నుంచి స్రావాలను పుట్టిస్తుంది. అలసట, వాపు, శరీర వృద్ధిని తగ్గిస్తుంది. చెమటను శరీరంలోని కఫాన్ని తగ్గిస్తుంది. అధికంగా తీసుకుంటే వాపు, మంట, పోటును కలిగిస్తుంది. శుక్రహరం, దౌర్బల్యం. శరీర కాంతి తగ్గుతుంది. అందుకే కారం మితంగా వాడాలంటారు. చేదు ప్రధానంగా షుగర్‌ను కంట్రోల్ చేస్తుంది. ఇది మనసు, నాలుకలకు అయిష్టతను కలిగించినప్పటికీ శరీరానికి మేలు చేస్తుంది. నాలుకకు రుచిని పుట్టిస్తుంది. కాలేయ పనితీరును మెరుగుపరుస్తుంది. చర్మవ్యాధులను నివారిస్తుంది. గ్రంథుల స్రావాలను పెంచుతుంది.

# వేర్వేరు ప్రాంతాల్లో ఉగాది

## ద్రావిడుల నుంచి మారాఠీలకు చేరిక

**బాసర,మార్చి29(సమయజ్యోతి):**

భారతీయ పండగల పరమార్థమే వేరు. కాలమానం ప్రకారం, ప్రకృతికి దగ్గరగా పండగల పరమార్థం ఉంటుంది.ఉగాది పండుగను ద్రావిడ భాషలు మాట్లాడే ప్రజలు మరాఠీ ప్రాంతానికి వ్యాప్తి చేసారు. అక్కడ ఈ పండుగ గుడిపడ్వాగా పేరుపొందింది. హిందువులకు అత్యంత శ్రేష్ఠమైన ఈ ఉగాది ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్ర తదితర ప్రాంతాల్లో విశేషంగా జరుపుకుంటారు. ఆంధ్ర, కర్ణాటకల్లో ఉగాదిగా పరిగణిస్తే మహారాష్ట్రలో 'గుడిపాడ్వా' పేరుతో పిలుస్తారు. తమిళులు 'పుత్తాండు' అనే పేరుతో, మలయాళీలు 'విషు' అనే పేరుతోను, సిక్కులు 'వైశాఖీ' గానూ, బెంగాలీలు 'పొయ్‌లా బైశాఖ్' గానూ జరుపుకుంటారు. అయితే పండుగను నిర్వహించడంలో పెద్దగా తేడాలు లేవనే చెప్పవచ్చును.ఉగాది రోజున పంచాంగ శ్రవణం జరుపుట ఆనవాయితీగా వస్తుంది.ఆ సంవత్సరంలోని మంచి చెడులను, కందాయ ఫలాలను, ఆదాయ ఫలాయాలను, స్థూలంగా తమ భావిజీవిత క్రమం తెలుసుకొని దాని కనుగుణమైన నిర్ణయాలు తీసుకోవటానికి ఇష్టత చూపుతారు.ఇట్లు ఉగాది పండుగను జరుపుకుంటారు. ఉగాది సంప్రదాయాను సారంగా రైతులను గౌరవించే వేడుకగా చెప్పడం జరిగింది. రైతులతో పాటుగా తెలుగు వారు ప్రతిఒక్కరు కూడా తమదిగా భావించే పండుగ ఉగాది పర్వదినం. ఇక పోతే కాలానుగుణంగా పరిశీలిస్తే వసంత ఆగమనానికి, కొత్త చివుళ్లకు సంకేతంగా చెప్పుకోవాలి. ఉగాది నుంచే వసంతోత్సవాలు నిర్వహించడం సంప్రదాయంగా వస్తోంది. అంతేగాక ప్రకృతికి సంబంధం కూడా దాగి ఉంటుంది. మన సంప్రదాయం, పండగల వెనుక పరమార్థం తప్పకుండా ఉంటుంది. అంతే గాకుండా ప్రతి పండగ వెనకా ఓ సామాజిక చైతన్యం కూడా కనిపిస్తుంది. ఉగాది పండగ ఉత్సాహ, ఉల్లాస భరిత వాతావ రణంలో జరుపుకునే చేదుతీపిల కలయిక. కొత్తచిగుర్లు వేస్తున్న తరుణమిది. వసంతాన్ని స్వాగతిస్తూ సర్వత్రా ఆనందమయ సుఖజీవనాన్ని కలిసి కట్టుగా గడపాలన్నది ఉగాది లక్ష్యం. సంవత్స రానికి ఆరు ఋతువులుగా కాలమానాన్ని వెల్లడిస్తోంది.. నాటి ఋషులు కాలమానాన్ని తొమ్మిది విధాలుగా విభజించారు. ప్రస్తుతం అయిదు కాలమానాలే ప్రాచుర్యంలో ఉన్నాయి. వాటిలో చాంద్రమాన, సూర్య మానాలు ప్రాధాన్యాన్ని సంతరించుకున్నాయి. సూర్య, చంద్రుల సంచారాన్ని బట్టి ఈ మానాలు ఏర్పడ్డాయి. కాలక్రమంలో యుగాది అనే మాట ఉగాదిగా ప్రాచుర్యం పొందింది. 'ఉగం' అంటే నక్షత్ర సంచారం. అది మొదటి నక్షత్రమైన అశ్వినితో ప్రారంభమవుతుంది. శ్రీ విష్ణోత్తర పురాణాన్ని అనుసరించి... భూమధ్య రేఖ పైనుంచి చైత్ర శుక్ర పాడ్యమి అశ్వని నక్షత్రంలో సూర్యుడు ఉదయించాడు. అదే యుగా రంభం అని వేద, పురాణాలు చెప్పాయి. చాంద్రమానాన్ని అనుసరించేవారు తెలుగువారు, కన్నడిగులు, మహారాష్ట్ర వాసులు, మరికొన్ని ప్రాంతాలవారు ఈ రోజును ఉగాది సంవత్సరాదిగా పండుగ జరుపు కొంటున్నారు. ఆ రోజునే వసంత ఋతువు ప్రారంభం కావడం సంవత్సరాదికి మరో విశేషం. కొత్త సంవత్సరం ఆరంభ మైనప్పుడు... దాన్ని ఎలా పాటించాలో కూడా ఆనాడే ఋషులు నిర్ణయించారు. విధి విధానాలను స్పష్టంగా చెప్పారు. ఆ ప్రకారం... ప్రాతఃకాలంలో తైలాభ్యంగన స్నానం చెయ్యాలి. దైవాన్ని ఆరాధించే సమయంలో నూతన పంచాంగాన్ని పూజించాలి. ఉగాది పచ్చడి నివేదించాలి.ఆయుర్వేద పరంగా ఇది గొప్ప ఔషధం. దీని వల్ల ఏడాది కాలం వాత, పిత్త, కఫ దోషాలు దరి చేరవని ఆయుర్వేదం చెబుతోంది. ఇంట్లో కానీ, దేవాలయాలలో కానీ పంచాగ శ్రవణం చేయాలి. మిగిలిన పండగలకన్నా ఉగాది ఎంతో ప్రత్యేకమైంది. సాధారణంగా పర్వదినాలన్నీ ఏదో ఒక దేవత లేదా దేవుడి పూజలకి సంబంధించి ఉంటాయి. ఉగాది ఇందుకు పూర్తి భిన్నంగాఉంటుంది. ఉగాది మనిషి జీవనంలో కీలకంగా, మూలకంగా ఆవిర్భవించింది. అంతేకాదు ఈ పర్వదినం పునరుజ్జీవనానికి సంకేతం. అప్పటివరకు మోడుబారిన చెట్లు, తీగెలు ఉగాది రాకతో మళ్లీ చిగురించి పూలు, కాయలతో కళకళలాడినట్లు కష్టనష్టాలతో కుంగిపోతున్న మనిషి జీవితం ధైర్యంతో, ఆశతో ముందుకుసాగాలనే సందేశాన్ని అందిస్తుంది. సంవత్సరం తొలిరోజున ప్రతివ్యక్తీ శుభమే కలగాలని కోరుకుంటూ నిష్కల్మష హృదయంతో, ఆనంద పరవశ భావంతో ఉండటం సహజం. అలాంటి సంతోషవేళ తీసుకునే నిర్ణయం కూడా మంచి నిర్ణయమే అవుతుంది. షడ్రుచులు, పంచాంగ శ్రవణం, తీపివంటకాలు ఇవన్నీ కూడా మన బాధలను మరచి జీవితాన్ని కొత్తగా ఆరంభించ డానికి కొత్తగా ఆలోచించడానికి దోహదపడే చర్యలుగా గుర్తించాలి.ఈ సద్భావన ఉద్భవానికి పంచాంగ శ్రవణం దోహదం చేస్తుంది. కొత్త సంవత్సరం అంటే మనమంతా ఇక కొత్తగా ముందుకు సాగాలని అనుకోవడం. అలా ప్లవనామ సంవత్సరం అందరికీ శుభఫలితాలు ఇవ్వాలని కోరుకుందాం. మార్పు కోరుకునే సందర్భంలో అంతా కొత్త ఆలోచనలతో ముందుకు సాగాలని కోరుకోవడం సహజం.ంది.

# పండగలతో కొత్త ఉత్సాహం

## నిత్యనూతనత్వంతో సాగే చోదకశక్తి

**శ్రీశైలం,మార్చి29(సమయజ్యోతి):**

కొత్త జీవితాన్ని లేదా కొత్తగా వసంత వేళ నూతన ఆవిష్కరణలకు ఉగాదిని వేదికగా చేసుకుంటాం. ప్రకృతిలోని ప్రతి చర్యా కొన్ని సూత్రాలకు లోబడి ఉంటుంది. స్థిరపడటానికి కొంత సమయమూ అవసరమవుతుంది. ఎటువంటి సంఘర్షణైనా సద్దుమణ గడానికి సమయం కావాలి. పాతగాయం మానడానికి కొంత సమయం పడుతుంది. గాయాల బాధలను అధిగమించి మనోధైర్యంతో సాగడానికి పండగలు, పూజలు, తిథి,వార,నక్షత్రాలు ఎంతగానో దోహద పడతాయి. మనలో కొత్త ఉత్సాహాన్ని నింపుతాయి. మనిషిని ఎప్పటికప్పుడు కొత్తశక్తితో ముందుకు తీసుకుని వెళ్లగల చోదకం పండగలదే. కాలానికి ఎటువంటి గాయాలనైనా మాన్పగలిగే శక్తి ఉంది. అందుకే కాలం గడిచిన కొద్దీ పాత జ్ఞాపకాలు పోయి కొత్త ఉత్సాహం నిండుతుంది. ఇలాంటి వాటి కోసమే పండగలు ఉన్నాయి. ఒక్కో అవసరానికి అనుగుణంగా ఒక్కో పండగ ఉంటుంది. ఉగాది కూడా ఇందులో భాగంగానే చూడాలి. కొత్తగా సాగుదామన్న ఆలోచనతో లేదా ఉత్సాహంతో ఉగాది మనకు శక్తిని ఇస్తుంది. పండగలకు లేదా కాలనికి అంత శక్తి ఉంది. ఉగాది కూడా అందులో భాగంగానే భావించాలి. షడ్రుచుల పచ్చడి, భక్ష్యం, పులిహోర ఇలా విభిన్న రుచులతో పండగ చేసుకుంటాం. కొద్ది రోజులు... సంవత్సరాలు... కొన్నిసార్లు జీవితకాలంలో ఆ గాయం మానకపోవచ్చు! ప్రతి ఒక్కరూ ఎవరికి వారుగా జీవించడంతో పాటు- వ్యక్తిగత అవసరాలు, అభిప్రాయాలు భిన్నంగా ఉండటం, ఒక్కొక్కరు ప్రపంచాన్ని చూసే దృక్పథం ఒక్కోలా ఉండటం సంభవిస్తుంటాయి. భారతీయ సంప్రదాయంలో పండలకు విశిష్ట స్థానం ఉంది. మనుషుల భావావేశాలకు సంబంధించిన విషయాల్లో గాయం, బాధ, దుఃఖాల నివారణ వారి జ్ఞాపకాలను బట్టి ఉంటుంది. నిజానికి కాలం పాత్ర ఇక్కడ పెద్దగా లేదనే అనిపిస్తుంది. వ్యక్తి ఆ బాధ నుంచి బయటపడాలి అనుకొని కూడా తగినంత దృష్టి పెట్టకపోతే, కాలం ఏమీ చేయలేదు. ఆలోచనల వల్ల, మానసిక స్థైర్యం వల్ల అన్నీ సాధ్యపడతాయి. ఇంద్రియాలు ఎంత త్వరగా కొత్త ఆలోచనల్ని గ్రహిస్తాయో, అంత త్వరగా పాత జ్ఞాపకాలు కనుమరుగవుతాయి. సంకల్పబలమే విజయానికి కారణమవుతుంది. క్లిష్ట పరిస్థితులు ఎదుర్కొనే టప్పుడు, మనిషిలో నిరాశ చోటు చేసుకుంటూ ఉంటుంది. అటువంటప్పుడు, అసలు ఆ స్థితిని ఎదుర్కోగలమా అనే భయం, ఆందోళన కలుగుతాయి. పరిస్థితి ఎటువంటిదైనా, అది మనిషి ఎదుర్కోలేనంత పెద్దదేమీ కాదు. ఒక్కోసారి, కదలకుండా స్థిరంగా ఉండిపోయినట్లు కాలం భ్రాంతి కలిగిస్తుంది. అది కదిలి వెళ్లిన ప్రతిక్షణం, విజయం దిశగా పయనించే అవకాశాన్ని మనిషికి కల్పిస్తుంది. అవగాహనతో సమస్యను పరిష్కరించు కోవాలనే సంకల్పం అతడిలో దృఢంగా ఉంటే చాలు. అప్పుడు ఎంత జటిల సమస్యనైనా సులువుగా ఎదుర్కోగలిగే శక్తి మనిషికి ఏర్పడుతుంది! బాధల నుంచి బయటపడటానికి, మనిషికి తగిలిన గాయం మానడానికి ఎంతకాలం పడుతుందో ఎవరూ చెప్పలేరు. ప్రశాంతత లోపించినప్పుడు, సంతోషం దూరమైనప్పుడు మనిషి బాధపడటం సహజమే. తిరిగి ప్రశాంతత ఏర్పడి సంతోషం కలిగినప్పుడే మానసిక ఉల్లాసం ఉంటుంది. అందుకోసం పండగలు మనకు బాగా తోడ్పడతాయి. దీనికి మానసిక అనుభవాలు, దైవశక్తి ఎంతగానో తోడ్పడతాయి. ఓ మనిషి జీవితకాలంలోని కొన్ని జ్ఞాపకాల కూర్పు. కొత్త జ్ఞాపకాలు పాతవాటిని వెనక్కి తోస్తుంటాయి. అప్పుడు చూస్తే, ఆ పాతజ్ఞాపకాలు మరో కోణంలో తక్కువ తీవ్రతతో కనపడతాయి. కొత్త అనుభవాల ప్రభావం ఆ గాయం మాన్పే పక్రియను వేగవంతం చేస్తుంది. అయినా కాలం గాయాన్ని మాన్పుతుందని చెప్పు కోవడానికి పండగలతో ఆనందాన్ని ఆస్వాదిస్తాం.

# నకిలీ విత్తనాలతో జాగ్రత్త

## గుర్తింపు దుకాణాల నుంచే కొనాలి

## ధాన్యం సేకరణకు సజావుగా ఏర్పాట్లు

నిజామాబాద్,మార్చి29(సమయజ్యోతి):

విత్తనాల విషయంలో రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని, లైసెన్స్ కలిగిన ఫర్టిలైజర్ దుకాణాల్లోనే విత్తనాలు కొనుగోలు చేయడంతోపాటు విధిగా బిల్లు తీసుకోవాలని వ్యవసాయాధికారులు సూచించారు. రూ.5 లక్షల రైతు బీమా పథకంపై గ్రామాల్లో రైతులకు ఏఈఓలతో విస్తృతంగా అవగాహన కల్పించేందుకు కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. వ్యవసాయ వానాకాలం సీజన్‌లో రైతులకు అందజేసేందుకు విత్తనాలు సిద్దంగా ఉన్నాయని తెలిపారు. వరి, జీలుగు, పెసర, కందులు తదితర విత్తనాలను ఆయా మండలకేంద్రాల్లోని సహకార సంఘాలు, గ్రోమోర్ కేంద్రాల ద్వారా రైతులకు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ప్రైవేటుగా కొనుగోలు చేసేందుకు గానూ హైబ్రీడ్‌కు చెందిన పత్తి విత్తన ప్యాకెట్లు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. ఇదిలావుంటే జిల్లాలోధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడంతో పాటు రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకున్నారు.రైతులు పండించిన ప్రతి ధాన్యంగింజ కొనడానికి అధికారులు ఏర్పాట్లు చేశారు. మండల కేంద్రాల నుంచి ధాన్యం కొనుగోలు చేస్తున్న మిల్లర్లు, ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌లో ధాన్యం కొనుగోలు వివరాలు పొందుపరిచేలా చర్యలు తీసుకున్నారు. ప్రతిరోజు ఎంత ధాన్యం వచ్చింది, ఎంత నిలువ చేసింది, రైతులకు ఏ రోజు బిల్లులు చెల్లించనున్నారనే సమాచారాన్ని ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేశారు. ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల ఫలితంగా రైతులు ప్రైవేటు వ్యక్తులకు ధాన్యం అమ్మకుండా కొనుగోలు కేంద్రాలకు తరలించడానికే మొగ్గుచూపారు. జిల్లాలో రైతులు పండించిన పంట దళారుల భారీన పడి నష్టపోకుండా చర్యలు తీసుకున్నారు. రైతులు పండించిన పంటను నేరుగా కొనుగోలు కేంద్రాలకు తరలించేలా జిల్లా అధికారులు చర్యలు తీసుకున్నారు. ధాన్యానికి మంచి మద్దతు ధర ఇవ్వడంతోపాటు దళారుల బారిన పడకుండా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ధాన్యం కొనుగోలు చేసింది. యాసంగి కోతలు మొదలు కాగానే జిల్లావ్యాప్తంగా సహకార శాఖ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసింది. ధాన్యం కొన్నాక రైతుల బ్యాంకు ఖాతాల్లో డబ్బులు జమ చేస్తారు. ప్రభుత్వం రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర చెల్లిస్తూ ధాన్యాన్ని కొనుగోలు చేసిన వెంటనే రైతు ఖాతాల్లో డబ్బులను జమ చేస్తోంది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రైతుల కోసం సీఎం కేసీఆర్ ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టడమే కాకుండా రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పిస్తూ ధాన్యం కొనుగోలు చేసిన తరవాత రైతు ఖాతాల్లో డబ్బులు జమ చేస్తున్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధరతో పాటు కొనుగోలు చేసిన వెంటనే రైతు ఖాతాల్లో డబ్బులు జమ చేయడం పట్ల రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూశామని చెప్పారు.

# టాప్ మెహందీ ఆర్టిస్ట్ పింకీ ఆత్మహత్య

## కుటుంబ కలహాలతోనేనని పోలీసుల అనుమానాలు

హైదరాబాద్, మార్చి28(సమయజ్యోతి):

టాప్ మెహందీ ఆర్టిస్ట్ పింకీ చున్నీతో ఉరివేసుకొని బలవన్మరణానికి పాల్పడింది. స్థానికులు ఇచ్చిన సమాచారం అందుకున్న అత్తాపూర్ పోలీసుల హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. సంవత్సరం క్రితం అమిష్ లోయాతో పింకి కోర్టు మ్యారేజ్ చేసుకున్నారు. అయితే కుటుంబ కలహాల కారణంగానే ఆత్మహత్య చేసుకున్నట్లు తెలియవచ్చింది. మరో ఘటన.. న్యూస్ లైన్ నిర్వాహకుడు యూట్యూబర్ శంకర్‌పై అంబర్‌పేట పోలీస స్టేషన్‌లో ఆత్యాచారం కేసు కేసు నమోదు అయింది. శంకర్ తనను ప్రేమ పెళ్లి పేరుతో మోసం చేశాడని, మాయ మాటలు చెప్పి అత్యాచారం చేశాడని ఓ మహిళ పిర్యాదు చేశారు. పెళ్లి చేసుకోమని అడిగినందుకు తనను బెదిరిస్తున్నాడంటూ ఆమె పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చేసింది. దీంతో శంకర్‌పె బీఎన్ఎస్ సెక్షన్ల కింద కేసు నమోదు చేసిన పోలీసులు శంకర్‌ను అదుపులోకి తీసుకున్నారు. ప్రభుత్వ ఆస్పత్రిలో వైద్య పరీక్షలు నిర్వహించిన అనంతరం కోర్టులో హాజరు పరుస్తారు. కాగా నిజామాబాద్, ముబారక్ నగర్‌కు చెందిన బింగి కమల అనే మహిళ హత్య చేసుకుంది. పద్మ అనే మహిళతో గత 11 సంవత్సరాలుగా పరిచయం ఉంది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన ప్రదేశానికి చేరుకుని పరస్థితిని సమీక్షించారు. మృత దేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి.. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పద్మ పెద్ద కుమారుడు కమలను కారులో తీసుకెళ్లి హత్య చేసినట్టు పోలీసులు భావిస్తున్నారు. కమల మెడలో ఉన్న బంగారం దొంగిలించడానికి హత్య చేసినట్టు ఆమె కుటుంబ సభ్యులు ఆరోపించారు. దాస్ నగర్ చెరువు దగ్గరలో ఉన్న చెట్ల పొదల్లో డెడ్ బాడీ దొరికింది. మృతురాలికి ఒక కుమారుడు ఒక కుమార్తె ఉన్నారు. పోసులు దర్యాప్తు చేస్తున్నారు.



# బీసీ రిజర్వేషన్ బిల్లుపై బీజేపీ రివర్స్‌గేర్

హైదరాబాద్, మార్చి29(సమయజ్యోతి):



బీసీలకు 42శాతం రిజర్వేషన్ల బిల్లుపై తెలంగాణ బీజేపీ రివర్స్ గేర్ వేసింది. అయితే ఈ బిల్లు ఇప్పటికే శాసన సభలోను, శాసన మండలిలో ఆమోదం పొందింది. ఇప్పటి దాకా విద్య ఉద్యోగ, రాజకీయ అవకాశాల్లో బీసీలకు అమల్లో ఉన్న 29 శాతం రిజర్వేషన్లను 42 శాతానికి రిజర్వేషన్ల పెంచుతూ రేవంత్ సర్కార్ నిర్ణయం తీసుకుంది. దీని కోసం రాష్ట్రవ్యాప్తంగా కుల గణన నిర్వహించింది. ఈ గణనలో 56.36 శాతం బీసీలు రాష్ట్రంలో ఉన్నట్లు తేలింది. ఈ మేరకు బీసీలకు 42శాంత రిజర్వేషన్ బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టినపుడు బీజేపీ ఎమ్మెల్యేలు మద్దతు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఈ బిల్లును ఆమోదించదని కొన్ని పార్టీలు ప్రచారం చేస్తున్నాయని.. అది తప్పుడు ప్రచారమని అసెంబ్లీలో బీసీ రిజర్వషన్ల బిల్లుపై చర్చ సందర్భంగా బీజేపీ ఎమ్మెల్యే పాయల్ శంకర్ స్పష్టం చేశారు. అసెంబ్లీలో బీసీ బిల్లుకు మద్దతు తెలిపిన తెలంగాణ బీజేపీ నేతలు ఇప్పుడు మాట మారుస్తున్నారు. రాష్ట్ర బీజేపీ వైఖరి మార్చుకోవడం వెనక అమిత్ షా ఎఫెక్ట్ ఉందని ప్రచారం జరుగుతోంది. ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలిచిన అభ్యర్థులతో ఢిల్లీ వెళ్లిన రాష్ట్ర బీజేపీ నేతలు కేంద్ర హెూంమంత్రి అమిత్ షాను కలిశారు. ఆ సమావేశంలో బీజేపీ కేంద్ర పార్టీ విధానానికి వ్యతిరేకంగా బీసీ బిల్లుకు ఎలా మద్దతు ప్రకటించారని అమిత్ షా ప్రశ్నించారని సమాచారం..తెలంగాణ బీజేపీ నేతలపై షా ఎఫెక్ట్ పడటంతో ముస్లింలను బీసీల్లో కలిపి ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ బిల్లు రూపొందించడం తప్పని తెలంగాణ బీజేపీ నేతలు అభ్యంతరం తెలుపుతున్నారు. మొత్తానికి బీసీ రిజర్వేషన్ల బిల్లుకు అసెంబ్లీలో సంపూర్ణ మద్దతు తెలిపిన తెలంగాణ బీజేపీ అమిత్ షా ఎఫెక్ట్‌తో ఇప్పుడు ఇరకాటంలో పడినట్లు కనిపిస్తోంది.

# మరోసారి మల్లారెడ్డి వివాదాస్పద వ్యాఖ్యలు

## ఓ ఈవెంట్‌లో హీరోయిన్‌పై అసభ్యకర కామెంట్-మండిపడుతున్న పలువురు

హైదరాబాద్, మార్చి28(సమయజ్యోతి):

బీఆర్ఎస్ మాజీ మంత్రి, ఎమ్మెల్యే మల్లారెడ్డి ఎప్పుడు ఏదోఒక సంచలన వ్యాఖ్యలు చేస్తూనే ఉంటారు. ఈ క్రమంలోనే ఓ సినిమా ఆడియో ఫంక్షన్‌కు వెళ్లిన మల్లారెడ్డి హీరోయిన్‌పై అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారు. హీరోయిన్ పేరు కసీ కపూర్ అంట.. ఆమె మాత్రం కసికసిగా ఉందంటూ నోరు పారేసుకున్నారు. మల్లారెడ్డి వ్యాఖ్యలతో ఈవెంట్‌కి వచ్చిన ప్రేక్షకులంతా పగలపడి మరీ నవ్వారు. ఆ సినిమా హీరో సైతం నవ్వేశారు. ఈ వ్యాఖ్యలు ప్రస్తుతం తీవ్ర దుమారం రేపుతున్నాయి. మల్లారెడ్డి వ్యాఖ్యలపై మహిళా సంఘాలు మండిపడుతున్నాయి. ఆయన తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు సోషల్ మీడియా వేదికగానూ పెద్దఎత్తున విమర్శలు వస్తున్నాయి. చట్టసభల్లో ఉండే వ్యక్తులు మహిళల గురించి ఇలా మాట్లాడడం ఏంటని పలువురు మండిపడుతున్నారు. మల్లారెడ్డి నోరు జారడం కొత్తేమీ కాదంటూ కామెంట్లు చేస్తున్నారు. సినిమా ఆడియో ఫంక్షన్‌కు వెళ్లిన ఎమ్మెల్యే మల్లారెడ్డిని నిర్వాహకులు స్టేజ్ పైకి ఆహ్వానించారు. స్టేజ్ పైకి వెళ్లిన ఆయన మైక్ తీసుకుని మాట్లాడడం ప్రారంభించారు. హీరోయిన్ ప్రస్తావన వచ్చినప్పుడు సంచలన వ్యాఖ్యలు చేశారు. "హీరోయిన్ పేరు కసీ కపూర్ అంట.. కసికసిగా ఉంది. ఈ సినిమా హీరో మా స్టూడెంట్. మా స్టూడెంట్



హీరో కావడం సంతోషంగా ఉందన్నారు. అతను ఇక్కడే చదివాడు, ఇక్కడే హీరో అయ్యాడు, ఇక్కడే సినిమా ప్రమోషన్ కూడా జరుగుతుండటం చాలా సంతోషమని పేర్కొన్నారు. హీరో ఫాదర్ మా కాలేజీ ప్రిన్సిపల్ అన్నారు. ఇదిలా ఉండగా మల్లారెడ్డి కామెంట్‌పై పలువురు మండిపడుతున్నారు.

# ఫోన్ ట్యాపింగ్ కేసులో శ్రవణ్‌కుమార్‌ను విచారించిన అధికారులు

హైదరాబాద్, మార్చి28(సమయజ్యోతి):



ఫోన్ ట్యాపింగ్ కేసులో నిందితుడిగా ఉన్న ఐన్యూస్ ఎండీ శ్రవణ్‌కుమార్ మొన్నటి వరకు విదేశాల్లో ఉండి విచారణకు హాజరు కాలేదు. ఈక్రమంలో ఆయన ముందస్తు బెయిల్ కోసం దరఖాస్తు చేసుకోవగా కోర్టు మంజూరు చేసింది. ఈక్రమంలో దేశానికి వచ్చిన ఆయనను పోలీసులు విచారించారు. స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్ ఇన్వెస్టిగేట్ చేస్తున్నారు. 2 గంటలుగా శ్రవణ్ రావును విచారించారు. ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావుతో శ్రవణ్ రావుకు ఉన్న సంబంధాలపై ఆరా తీసింది. ఎన్నికల సమయంలో కొందరు కీలక రాజకీయ నేతల ఫోన్లు ట్యాప్ చేయాలనే ఆదేశాలు ఎవరి ద్వారా వచ్చేవి అని శ్రవణ్‌ను పోలీసులు ప్రశ్నించినట్టుగా తెలిసింది. దుబ్బాక, మునుగోడు ఉప ఎన్నికల్లో భారీ మొత్తంలో నగదు స్వాధీనం వెనుక అప్పటి టాస్క్‌ఫోర్స్‌ను మీరు అప్రమత్తం చేశారా.. విదేశాల నుంచి ఫోన్ ట్యాపింగ్ చేసేందుకు సాంకేతిక పరికరాలు కొనుగోలు చేశారా.. ఆ ఆదేశాలు మీకు ఇచ్చింది ఎవరు.. అని ప్రశ్నలు అని ప్రశ్నల వర్షం కురిపించినట్లు తెలుస్తోంది. ఫోన్ ట్యాపింగ్‌లో ఎస్ఐబీ మాజీ డీఎస్పీ ప్రణీత్ రావు టీమ్స్ ఏర్పాటు వెనుక మీ పాత్ర ఏంటి.. ప్రభుత్వంతో ప్రత్యక్ష ప్రమేయం లేని మీరు అసలు ఫోన్ ట్యాపింగ్‌లో ఎందుకు ఇన్వాల్వ్ అయ్యారు.. అంటూ పలు భిన్న కోణాల్లో శ్రవణ్ రావును సిట్ బృందం విచారణ చేపట్టింది.

# ముమ్మరంగా కొనసాగుతున్న ఎస్ఎల్‌బీసీలో గాలింపు చర్యలు

నాగర్‌కర్నూల్, మార్చి29(సమయజ్యోతి):

ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో చిక్కుకున్న వారిని వెలికితీసేందుకు రెస్క్యూ బృందాలు నిర్విరామంగా కృషిచేస్తున్నాయి. ప్రమాదం జరిగి 36 రోజులు గడుస్తున్నా.. ఇప్పటికీ ఇద్దరు ఇంజనీర్ల మృతదేహాలు మాత్రమే లభించాయి. మిగిలిన ఆరుగురి కోసం తీవ్రంగా శ్రమిస్తున్నారు. రోజు మాదిరిగానే శనివారం ఉదయం సైతం ఎస్‌డీఆర్ఎఫ్, ఎన్‌డీఆర్ఎఫ్, సింగరేణి, ఆర్మీ, కేరళ పోలీస్ క్యాడవార్ డాగ్స్ వంటి రిస్క్యూ టీంలు సహాయ చర్యలు చేపట్టేందుకు సొరంగంలోకి వెళ్లాయి. ఇంత శ్రమిస్తున్న శ్రమకు తగిన ఫలితం దక్కడం లేదన్న ఆవేదనతో అధికారులు, రెస్క్యూ బృందాలు, కార్మికులు ఉన్నారు. సొరంగంలోకి ఉబికి వస్తున్న నీటి ఊటను నిలువరిస్తే తప్ప సహాయక చర్యలు ముందుకు సాగవనేది రెస్క్యూ బృందాలు చర్చించుకుంటున్నట్టు తెలుస్తుంది. ప్రత్యేక అధికారి శివశంకర్ ఎప్పటికప్పుడు అధికారులతో సమీక్ష నిర్వహిస్తూ సలహాలు సూచనలు చేస్తూ అత్యాధునిక పరికరాలతో సహాయక చర్యలు చేపడుతున్నప్పటికీ టన్నెల్లో చిక్కుకున్న కార్మికులను బయటకు తేలేకపోతున్నారు. జీఎస్ఐ అధికారుల సూచనలకు అనుగుణంగా ప్రమాద ప్రదేశం నుంచి 30 మీటర్ల వరకు బారికేడింగ్ చేశారు. టెలిటెల్, బాక్స్ క్రీప్ స్ట్రక్చర్ లాంటి అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం ద్వారా నిరంతరం పర్యవేక్షణ జరుపుతున్నా మృతదేహాలు బయటకు తీయలేకపోతున్నామనే నిరాశ రెస్క్యూ బృందాలో నెలకొంటుంది. ప్రమాద ప్రదేశం సమీపంలో మట్టి కింద ఉన్న లోకో ట్రైన్ క్యాబిన్లను తొలగించి లోకో ఇంజిన్‌ను బయటకు తీసేందుకు ప్రయత్నిస్తున్నారు. శనివారం ఆ పనులు పూర్తయే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

# నాగర్‌కర్నూల్ ర్యాగింగ్ కలకలం

## విద్యార్థులకు కౌనెల్సింగ్..విచారణ చేపట్టిన పోలీసులు

## వచ్చేనెల 2వతేదీన విద్యార్థుల తల్లితండ్రులతో సమావేశం

నాగర్‌కర్నూల్, మార్చి29(సమయజ్యోతి):



ర్యాగింగ్‌పై ఎన్ని చర్యలు తీసుకుంటున్నా కొన్నిచోట్ల ర్యాగింగ్‌లకు పాల్పడుతూనే ఉన్నారు. దీంతో విద్యార్థులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈక్రమంలోనే ఈ నెల 25న రాజస్థాన్‌కు చెందిన మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థిపై సీనియర్ విద్యార్థులు ర్యాగింగ్ చేశారు. అతని సెల్‌ఫోన్ తీసుకుని వీడియోలు సెండ్ చేసుకున్నారని అనంతరం తనపై దాడి చేశారని పోలీస్ స్టేషన్‌లో బాధిత విద్యార్థి ఫిర్యాదు చేశారు. ఈ ర్యాగింగ్ ఘటనపై కాలేజీ వైస్ ప్రిన్స్‌పాల్ సుగుణ స్పందించారు. ర్యాగింగ్ జరిగింది వాస్తవమేనని విద్యార్థుల తల్లిదండ్రులకు సమాచారం ఇచ్చామన్నారు. వచ్చేనెల 2న వారితో సమావేశం ఏర్పాటు చేశామని చెప్పారు. ర్యాగింగ్ చేసిన విద్యార్థులకు కౌన్సెలింగ్ నిర్వహించామని, మళ్లీ ఇలాంటి ఘటనలు జరగకుండా చర్యలు తీసుకుంటామని ప్రిన్స్‌పాల్ సుగుణ తెలిపారు. తెలంగాణలోని నాగర్‌కర్నూలు జిల్లా, ప్రభుత్వ మెడికల్ కాలేజీలో జరిగిన ఈ ఘటన ఆలస్యంగా వెలుగుచూసింది. మూడు రోజుల క్రితం రాత్రి సమయంలో ఫస్టియర్ ఇయర్ విద్యార్థిపై సీనియర్ విద్యార్థులు ర్యాగింగ్‌కు పాల్పడ్డారు. అతనిపై వికృత చేష్టలకు పాల్పడ్డారు. దీనిపై బాధిత విద్యార్థి కాలేజీ ప్రిన్స్‌పాల్, పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారు. మెడికల్ కాలేజీల్లో చాలా వరకు జరుగుతున్నాయి. అయితే బయటకు రావడంలేదు. ఈ కాలేజీలో మొదటి సంవత్సరం విద్యార్థి ధైర్యం చేసి ఫిర్యాదు చేశాడు. ఈ ఘటన గోప్యంగా ఉంచేందుకు యత్నించినప్పటికీ.. వెలుగులోకి వచ్చింది. పోలీసులు దీనిపై విచారణ చేస్తున్నారు. బాధితుడు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో తనకు మెడికల్ కాలేజీ హాస్టల్‌కు తీసుకెళ్లి ర్యాగింగ్ చేశారని.. గోడ కుర్చీ వేయిం చడంతోపాటు.. లేని గ్యాస్ సిలిండర్‌ను ఉన్నట్లు ఫీలవుతూ మోయాలని అవహేళన చేసినట్లు తెలిపాడు. అయితే.. సీనియర్ల టాస్క్‌ను మధ్యలో ఆపేసినందుకు లెదర్ బెల్ట్‌తో దాడి చేశారని వెల్లడించాడు. ముఖంపై పిడిగుద్దులు గుద్దడంతో నోటి నుంచి రక్తం బయటకు వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశాడు. అంతేకాదు.. మొబైల్ ఫోన్ లాక్కొని పర్సనల్ ఫోటోలు, వీడియోలు షేర్ చేసుకొని తనను బ్లాక్ మెయిల్ చేశారని విద్యార్థి పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొనడం సంచలనం సృష్టించింది. బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి మెడికల్ కాలేజ్‌కు వెళ్లి ఆరా తీశారు.

# సోషల్‌మీడియా అకౌంట్లపై దృష్టిపెట్టండి

## బీఆర్ఎస్ నాయకులపై కక్షతోనే అక్రమ కేసులు

## ఫొటోలు మార్ఫింగ్ చేస్తున్నా కొందరిపై ఎందుకు చర్యల్లేవ్ : ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్

హైదరాబాద్, మార్చి29(సమయజ్యోతి):

బీఆర్ఎస్ నాయకులపై కేసులు పెట్టడంలో ఉన్న శ్రద్ధ మరే విషయంలో ఎందుకు ఉండటం లేదని, తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో సైబర్ పెట్రోలింగ్ చేస్తున్నదా అని బీఆర్ఎస్ నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ప్రశ్నించారు. కాంగ్రెస్, బీజేపీ సోషల్‌మీడియా అకౌంట్ల మీద ఒక్క కేసు కూడా ఎందుకు పెట్టడం లేదని నిలదీశారు. సైబర్ సెక్యూరిటీ బ్యూరోకి కేవలం బీఆర్ఎస్ సోషల్‌మీడియా అకౌంట్లే కనిపిస్తున్నాయా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ ఎంపీలు మార్ఫింగ్ ఫొటోలను పోస్టు చేస్తున్నారని, కాంగ్రెస్ సోషల్‌మీడియా అకౌంట్ల నుంచి దారుణంగా ట్రోల్ చేస్తున్నారని తెలిపారు. రేవంత్ సైన్యం పేరిట కేటీఆర్‌పై దారుణమైన పోస్టులు పెడితే ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. కాంగ్రెస్, బీజేపీ ఎంపీలు ఎన్ని దారుణమైన పోస్టులు పెడుతున్నా చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని అడిగారు. గౌతమ్, దిలీప్ కొణతం, మన్నె క్రిశాంక్ సోషల్‌మీడియా పోస్టుల్లో ఎలాంటి అసభ్యత ఉండదని.. అయినా వారిపై కేసులు ఎలా నమోదు చేస్తున్నారని ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ నిలదీశారు. దిలీప్ కొణతం, జర్నలిస్టు రేవతిపై వ్యవస్థీకృత నేరాల నిరోధక చట్టం కింద కేసులు నమోదు చేస్తున్నారని, వారంతా ఏం తప్పు చేశారని ప్రశ్నించారు. సోషల్‌మీడియాలో ప్రజల బాధను పోస్టు చేస్తే.. అది ఆర్గనైజ్డ్ క్రైమ్ ఎలా అవుతుందని నిలదీశారు. ఇవాళ తెలంగాణలో ఆర్గనైజ్డ్ క్రైమ్ చేస్తున్నది కాంగ్రెస్, బీజేపీలు అని, వాటి మీద కేసులు పెట్టాలని సూచించారు. వాటిపై బీఆర్ఎస్ నేతలు ఎన్ని ఫిర్యాదులు చేసినా పోలీసులు ఎఫ్ఐఆర్‌లు నమోదు చేయడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.



# హఫీజ్‌పేట్‌లో భారీ క్రికెట్ బెట్టింగ్ ముఠా

## బెట్టింగ్ నిర్వహిస్తున్న దంపతుల అరెస్ట్

**హైదరాబాద్,మార్చి 29(సమయజ్యోతి):**

హైదరాబాద్‌లోని హఫీజ్‌పేట్‌లో భారీ క్రికెట్ బెట్టింగ్ ముఠాను మియాపూర్ ఎస్‌ఓటి పోలీసులు బట్టబయలు చేశారు. ఫేక్ కంపెనీల పేరిట బ్యాంక్ ఖాతాలను ఓపెన్ చేసి, ఆన్‌లైన్ క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్న భార్యభర్తలను పోలీసులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. మాడిశెట్టి అజయ్, అతని భార్య సంధ్య కలిసి మూడు క్రికెట్ బెట్టింగ్ యాప్స్ ద్వారా భారీ స్థాయిలో బెట్టింగ్ నిర్వహిస్తున్నట్లు గుర్తించారు. పోలీసులు వీరి అకౌంట్లను పరిశీలించగా, ఏకంగా 40 లక్షల రూపాయల విలువైన బెట్టింగ్ లావాదేవీలు జరిగినట్లు గుర్తించారు. పోలీసులు బెట్టింగ్ ముఠాను పట్టు-కునే క్రమంలో నిందితుల నుంచి రూ. 55,000 నగదు, బ్యాంక్ ఖాతాల్లో రూ.22 లక్షలు స్వాధీనం చేసుకున్నారు.. అంతేకాకుండా.. మొత్తం 7 అకౌంట్లను గుర్తించారు. అజయ్ గతంలోనే నాలుగు సార్లు క్రికెట్ బెట్టింగ్ కేసుల్లో పట్టు-బడ్డాడు. అయినప్పటికీ, మరోసారి బెట్టింగ్ నిర్వహిస్తూ పోలీసులకు దొరికిపోయాడు. పోలీసులు ఈ బెట్టింగ్ ముఠాతో సంబంధమున్న ముగ్గురు ఘంటర్లను అదుపులోకి తీసుకుని, వారిని మియాపూర్ పోలీసులకు అప్పగించారు. ఈ ఘటనతో హైదరాబాద్‌లో ఆన్‌లైన్ బెట్టింగ్ మాఫియా భారీగా విస్తరించిందని స్పష్టమవుతోంది. అధికారులు అలాంటి అక్రమ కార్యకలాపాలపై మరింత నిఘా ఉంచాలని కోరుతున్నారు.

# వడ్డీ రాయితీ గడువు పొడిగించాలి

## వరుసగా రెండ్రోజులు పండగలతో ఇబ్బందులు

## ఇప్పటికే వేయికోట్లకు పైగా పన్ను వసూళ్లు

**హైదరాబాద్,మార్చి29(సమయజ్యోతి):**

రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న కార్పొరేషన్లు, మున్సిపాలిటీల్లో ఆస్తి పన్నుపై 'వన్ -టైమ్ సెటిల్‌మెంట్'కు మరో రెండు రోజులే గడువు ఉంది. ఇప్పటికే వేయికోట్ల మేర పన్నులు వసూలైనట్లు పురపాలక శాఖ తెలిపింది. ఆదివారం ఉగాది, సోమవారం రంజాన్ కారణంగా ప్రజలు పండగ బిజీలో ఉన్నారని, మరో వారం రోజుల పాటు పొడిగించాలని పలువురు కోరుతున్నారు. గడువును ఏప్రిల్ మొదటి వారం వరకు పొడిగించాలని పలుచోట్ల వినతులు అందిస్తున్నారు. తమకు కలిసిన నేతల ముందు వివరిస్తున్నారు. ఈ నెల 31 వరకు పన్ను బకాయిలు చెల్లిస్తే 90శాతం వడ్డీ రాయితీ ఇస్తూ తెలంగాణ ప్రభుత్వం అవకాశం కల్పించింది. జీహెచ్ఎంసీ తరహాలో ఆస్తి పన్నుపై వడ్డీలో 90శాతం రాయితీ ఇవ్వాలని పురపాలక శాఖ నిర్ణయించింది. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవడంతో ఆస్తిపన్ను వసూళ్లు రూ.వెయ్యి కోట్లు దాటిందని రాష్ట్ర పురపాలక శాఖ తెలిపింది. రాష్ట్రంలోని కార్పొరేషన్లు, మున్సిపాలిటీల్లో కలిపి ఇప్పటివరకు రూ.1010 కోట్ల మేర ఆస్తిపన్ను వసూలైనట్లు అధికారికంగా వెల్లడించింది. మార్చి 31 నాటికి ఆస్తిపన్ను బకాయిలపై 10 శాతం వడ్డీ చెల్లించిన వారికి ఓటీఎస్ వర్తిస్తుందని పురపాలకశాఖ ఉత్తర్వుల్లో పేర్కొంది. ఈ నేపథ్యంలో మార్చి 30, 31న సెలువులై నప్పటికీ ప్రజలు ఆస్తి పన్ను చెల్లించవచ్చని తెలిపింది. రెండు రోజుల్లో ఆస్తిపన్ను చెల్లించి వడ్డీపై 90శాతం రాయితీ సద్వినియోగం చేసుకోవాలని పురపాలక శాఖ సూచించింది. ఈ రెండు రోజులు చెల్లింపులను తీసుకుంటామని అన్నారు. ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని అధికారులు కోరారు.

# భూకంపంతో అనూహ్య ఘటన

## వీధిలోని పార్క్ వద్ద గర్భిణికి డెలివరీ

**న్యూఢిల్లీ,మార్చి29(సమయజ్యోతి):**

మయన్మార్, థాయ్‌లాండ్ దేశాలను శుక్రవారం రెండు అత్యంత శక్తిమంతమైన భూకంపాలు కుదిపేసిన విషయం తెలిసిందే. ఈ ప్రకృతి విపత్తులో వెయ్యి మందికిపైగా ప్రాణాలు కోల్పోయారు. వేల సంఖ్యలో గాయపడ్డారు. అయితే, ప్రకంపనల సమయంలో చోట చేసుకున్న కొన్ని అనూహ్య ఘటనలు ఆలస్యంగా వెలుగులోకి వస్తున్నాయి. పురిటినొప్పులతో బాధపడుతున్న ఓ మహిళకు వైద్యులు వీధుల్లోనే డెలివరీ చేసిన ఘటన తాజాగా వెలుగులోకి వచ్చింది.ఈ ఘటన థాయ్‌లాండ్ రాజధాని బ్యాంకాక్ లో చోటు చేసుకుంది. భూ ప్రకంపనల నేపథ్యంలో బీఎన్‌హెచ్, కింగ్ చులాలాంగ్‌కార్న్ మెమోరియల్ ఆస్పత్రుల్లోని రోగులను వైద్యులు దగ్గర్లోని పార్కుకి తరలించారు. రోగులకు అక్కడే వైద్య సదుపాయాలు అందిస్తున్నారు. ఈక్రమంలో ఓ మహిళకు పురిటి నొప్పులు వచ్చాయి. దాంతో ఆమెను స్ట్రెచ్చర్‌పై ఉంచి పార్క్ వద్ద డెలివరీ చేశారు. ఇందుకు సంబంధించిన వీడియో ఒకటి ప్రస్తుతం వైరల్ అవుతోంది.

# అర్ధరాత్రి వరకు మెట్రో సర్వీసులు

**హైదరాబాద్,మార్చి29(సమయజ్యోతి):**

మెట్రో రైలు ప్రయాణ వేళలు మారాయి. రాత్రి11.45గంటల వరకు రైళ్లు నడపాలని నిర్ణియంచారు. ఈ మేరకు ప్రయాణికులకు మెట్రో ఎండీ ఎన్‌వీఎస్ రెడ్డి శుభవార్త అందించారు. ఇప్పటివరకూ మెట్రో నడిచే సమయాన్ని పొడిగిస్తున్నట్లు ఆయన ప్రకటించారు. ప్రస్తుతం ఆఖరి రైలు రాత్రి 11 గంటల వరకే అందుబాటులో ఉంటుందనే విషయం తెలిసిందే. ఇప్పుడు ఈ సమయాన్ని రాత్రి 11.45 గంటల వరకూ పొడిగిస్తున్నట్లు- ఎన్‌వీఎస్ రెడ్డి ప్రకటించారు. ఏప్రిల్ 1వ తేదీ నుంచి ఈ సేవలు అందుబాటులో ఉండనున్నట్లు వెల్లడించారు. అయితే ప్రతి సోమవారం నుంచి శుక్రవారం వరకే ఈ సమయ వేళలు అమలులో ఉండనున్నాయి. అంతేకాక ప్రస్తుతం విద్యార్థులకు ఇస్తున్న సూపర్ సేవర్ హాలిడే ఆఫర్ మార్చి 31తో ముగియనుంది. ఈ నేపథ్యంలో విద్యార్థులు 20 ట్రిప్పుల డబ్బులతో 30 ట్రిప్పులు వెళ్లే ఆఫర్‌ను మరో ఏడాది పొడిగించారు.

# ఎల్ఆర్ఎస్ దరఖాస్తులకు

# వెసులుబాటు

## 31న పనిచేయనున్న

## సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు

**హైదరాబాద్,మార్చి29(సమయజ్యోతి):**

తెలంగాణలో మార్చి 31న రంజాన్ సెలవుగా ప్రకటించినప్పటికీ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు పనిచేస్తాయని రాష్ట్ర ప్రభుత్వం తెలిపింది. ఎల్ఆర్ఎస్‌ను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులోనే నేరుగా క్రమబద్ధీకరణ ఫీజును చెల్లించి రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని సూచించింది. మార్చి 31లోగా ఫీజు చెల్లించిన వారికి ఈ రాయితీ వర్తిస్తుందని వెల్లడించింది.ఈ మేరకు స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. లే అవుట్ల క్రమబద్ధీకరణ పథకం ఎల్ఆర్ఎస్ అమల్లో భాగంగా ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. గత నాలుగేళ్లుగా పెండింగులో ఉన్న ప్లాట్లకు రిజిస్ట్రేషన్ చేసుకునే వీలు కల్పించింది. ఎల్ఆర్ఎస్ ఫీజులోనూ 25శాతం రాయితీ ఇవ్వనుంది. ఈ నెల30, 31 ఉగాది, రంజాన్ సెలవు దినాలు కావడంతో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు పనిచేసేందుకు అవకాశం లేకుండా పోయింది. దీంతో ఎల్ఆర్ఎస్ ఫీజు చెల్లింపునకు 31న కూడా అవకాశం కల్పించాలని ప్రజల నుంచి విజ్ఞప్తులు రావడంతో ప్రభుత్వం స్పందించింది. 31న బ్యాంకులు కూడా పనిచేయనున్న నేపథ్యంలో ఆ రోజు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు పనిచేస్తాయని ప్రభుత్వం వెల్లడించింది. ఎల్ఆర్ఎస్ కోసం 25,67,107 మంది దరఖాస్తు చేసుకోగా.. మార్చి 28 వరకు 3,25,538 మంది ఫీజు చెల్లించినట్లు పురపాలక పేర్కొంది. ఈ క్రమంలోనే తాజాగా మరో 20,00,493 మందికి ఎల్ఆర్ఎస్ ఫీజు చెల్లించాలని పురపాలక శాఖ లేఖలు రాసింది. దీంతో 31న రిజిస్ట్రార్ కార్యాలయాలు పనిచేస్తాయని ప్రభుత్వం పేర్కొంది.

# చేనేత ప్రదర్శనకు విశేష ఆదరణ

## 50 లక్షల వరకు అమమకాలు: మంత్రి

**విజయవాడ,మార్చి29(సమయజ్యోతి):**

చేనేత ఎగ్జిబిషన్ కు విశేష ఆదరణ లభించడం హర్షణీయమని రాష్ట్ర చేనేత, జౌళీ శాఖ కమిషనర్ రేఖారాణి అన్నారు. విజయవాడ పట్టణంలోని శేషసాయి కళ్యాణ మండపంలో ప్రదర్శిస్తున్న చేనేత వస్త్ర ప్రదర్శన, అమ్మకాల స్టాల్స్ ను శనివారం అధిక సంఖ్యలో ప్రజలు సందర్శించారని చేనేత, జౌళీ శాఖ కమిషనర్ రేఖారాణి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా చేనేత, జౌళీ శాఖ కమిషనర్ రేఖారాణి మాట్లాడుతూ నగర ప్రజల ఆదరణతో ఇప్పటి వరకు రూ. 50లక్షల అమ్మకాలు జరగాయని, అందుకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఆదివారంతో చేనేత ఎగ్జిబిషన్ ముగియనుందని, పట్టణ వాసులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. అందరికీ అందుబాటు- ధరలో మన్ని-కై-న చేనేత వస్త్రాలు ఎగ్జిబిషన్ లో ప్రదర్శనలో ఉన్నాయన్నారు. ఈ ఎగ్జిబిషన్ లో రాష్ట్రానికి చెందిన పొందూరు, ఉప్పాడ, అంగర, పులగర్త, బందరు, మంగళగిరి చీరలు మరియు డ్రెస్ మిటీరియల్స్, చీరాల చీరలు, డ్రెస్ మెటీ-రీయల్స్, వెంకటగిరి, ధర్మవరం, మదనపల్లి, ఎమ్మిగనూరు, గద్వాల్, కాంచీపురం, పోచంపల్లి, చీరల స్టాల్స్, తెలంగాణ, తమిళనాడు, పశ్చిమబెంగాల్, జమ్మూకాశ్మీర్, బీహార్, జార్ఖండ్, ఉత్తరప్రదేశ్ లకు చెందిన 89 స్టాల్స్ ప్రదర్శనలో ఉన్నాయన్నారు. ప్రతీ ఒక్కరూ చేనేత వస్త్రాలను ఆదరించాలని ఆమె పిలుపునిచ్చారు. చేనేత వస్త్రాల అమ్మకాల ప్రోత్సాహకంలో భాగంగా రాష్ట్రంలోని ప్రధాన నగరాల్లో ఎగ్జిబిషన్లు ఏర్పాటు- చేయనున్నామని తెలిపారు. నేతన్నలకు ఏడాదిపాటు- పని కల్పించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేస్తున్నదన్నారు. చేనేత వస్త్రాలకు మరింత మార్కెటింగ్ సౌకర్యం కల్పించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటు-న్నదని రాష్ట్ర చేనేత, జౌళీ శాఖ కమిషనర్ రేఖారాణి అన్నారు.

# మొగల్తూరు, చెరుకుపల్లి హైస్కూల్స్ అభివృద్ధి

## పవన్ వినతితో మంత్రి లెకేశ్ ఆదేశాలు

**అమరావతి,మార్చి29(సమయజ్యోతి):**

గ్రామాల అభివృద్ధి స్వరూపం మార్చాలనే దృఢమైన సంకల్పంతో ఉప ముఖ్యమంత్రివ పవన్ కళ్యాణ్ చొరవతో ఈ నెల 28వ తేదీన మొగల్తూరు, పెనుగొండ గ్రామాల్లో చేపట్టిన గ్రామ అభివృద్ధి సభల ప్రతిఫలాలు వెంటనే కనిపిస్తున్నాయి. రెండు సభల్లోనూ గ్రామస్థులు పాఠశాలలను బాగు చేయాలని కోరారు. దీనికి సంబంధించి అధికారులకు వినతులు అందజేశారు. ఇందుకు సంబంధించిన వివరాలను ఉప ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్ళారు. విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ కుపవన్ కళ్యాణ్ మొగల్తూరు, చెరుకుపల్లి హైస్కూల్స్ అభివృద్ధి అంశం తెలియచేశారు. నారా లోకేష్ దిశా నిర్దేశంతో అధికారులు సత్వరం స్పందించారు. మొగల్తూరు జడ్పీ హైస్కూలు సమగ్ర అభివృద్ధికి రూ.1.71 కోట్లు-, పెనుగొండ మండలం, చెరుకువాడ జడ్పీ హైస్కూలు అభివృద్ధి కోసం రూ.1.49 కోట్లతో విద్యాశాఖ అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. అభివృద్ధి సభలో పాఠశాలలను బాగు చేయాలని ప్రజల నుంచి వినతులు అందిన వెంటనే 'మన బడి - మన భవిష్యత్తు' కార్యక్రమం కింద విద్యా శాఖ అధికారులు రెండు పాఠశాలలను సందర్శించి, అక్కడ పెండింగ్ లో ఉన్న పనులు, కావాల్సిన సౌకర్యాలను గుర్తించారు. దీనికి సంబంధించి వెనువెంటనే ఆయా పనులకు ఎంత మేర నిధులు అవసరమవుతాయో ప్రతిపాదనలు సిద్ధం చేసి, నివేదికలు పంపారు. త్వరలోనే ఈ రెండు పాఠశాలల్లోనూ అభివృద్ధి పనులు మొదలు కానున్నాయి. నరసాపురం ఎమ్మెల్యే శ్రీ బొమ్మిడి నాయకర్ గారు, ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ ఈ పనులు వేగవంతంగా పూర్తి చేసేందుకు సహకరించనున్నారు.

# ఎపిలో మండుతున్న ఎండలు

## పలు జిల్లాల్లో వడగాలులు

## వీచే అవకాశం

**అమరావతి,మార్చి29(సమయజ్యోతి):**

ఎపిలో ఎండలు మండుతున్నాయి. శనివారం రాష్ట్ర వ్యాప్తంగా 35 మండలాల్లో తీవ్ర వడగాలులు వీచే అవకాశం ఉందని, 223 మండలాల్లో ఓ మోస్తరు వడగాలులు వీస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించినట్లుగానే ఎండల తీవ్రత పెరిగింది. శ్రీకాకుళం జిల్లా -6, విజయనగరం-9, పార్వతీపురంమన్యం -12, అల్లూరి సీతారామరాజు-3, కాకినాడ-3, తూర్పుగోదావరి-2 మండలాల్లో తీవ్రవడగాలులు (35) ప్రభావం చూపే అవకాశం ఉంది.ఆదివారం 85 మండలాల్లో వడగాలులు వీచేందుకు అవకాశం ఉందని ఎపి విపత్తు నిర్వహణ సంస్థ హెచ్చరించింది. నేడు రాష్ట్ర వ్యాప్తంగా 15 మండలాల్లో తీవ్ర వడగాలులు, 90 మండలాల్లో వడగాలులు వీచే అవకాశం ఉంది. శుక్రవారం ప్రకాశం జిల్లా తాటిచెర్ల, వైఎస్సార్ జిల్లా కమలాపురంలో అత్యధికంగా 42.6 డిగ్రీలు ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. నంద్యాల జిల్లా ఆలమూరులో 42.5 డిగ్రీలు, తిరుపతి జిల్లా వెంకటగిరిలో 42.2 డిగ్రీలు, అనకాపల్లి జిల్లా రావికమతంలో 42.1 డిగ్రీలు, అన్నమయ్య జిల్లా వతలూరులో 42 డిగ్రీలు, అనంతపురం జిల్లా గుంతకల్లు, పల్నాడు జిల్లా నడిగడ్డలో 41.9 డిగ్రీలు, విజయనగరం జిల్లా నెలివాడలో 41.8 డిగ్రీలు, నెల్లూరు జిల్లా నెల్లూరుపాలెంలో 41.5 డిగ్రీలు, చిత్తూరు జిల్లా నగరి, కర్నూలు జిల్లా ఉలిందకొండలో 41.1 డిగ్రీల చొప్పున అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. అలాగే నిన్న 181 ప్రాంతాల్లో 40 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు రికార్డు మోత మోగించాయి.

# తప్పిపోయిన పిల్లల

# జాడను కనిపెట్టిన పోలీసులు

**కోనసీమ,మార్చి29(సమయజ్యోతి):**

తల్లిదండ్రులు మందలించారని అలిగి ఇంటి నుంచి వెళ్లిపోయిన ఆరుగురు విద్యార్థుల జాడను పోలీసులు 24 గంటలు గడవకుండానే తెలుసుకున్నారు. ఆలమూరు ఖండ్రిగ పేటకు చెందిన ఆరుగురు విద్యార్థులు ఈనెల 24వ తేదీన ఇంటి నుంచి వెళ్లిపోగా శుక్రవారం తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో కొత్తపేట డీఎస్పీ సుంకర మురళీ మోహన్ పర్యవేక్షణలో రావులపాలెం రూరల్ సిఐ విద్యాసాగర్, ఎస్సై ఎం.అశోక్ గాలింపు చర్యలు చేపట్టారు. సిఐ విద్యాసాగర్ బృందం బాలలను గుర్తించి ఆలమూరు తీసుకుని వస్తున్నారు. విద్యార్థుల జాడ కనుక్కోవడానికి కృషి చేసిన మీడియాకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# మూకాంబికను

# దర్శించుకున్న నటుడు జెన్నీ

**కోనసీమ,మార్చి29(సమయజ్యోతి):**

ఆలమూరు మండలంలోని చింతలూరు నూకాంబికా అమ్మవారిని ప్రముఖ సినీ నటుడు, రచయిత, మూకాభినయ కళాకారుడు పోలాప్రగడ జనార్ధన్ రావు (జెన్నీ) శనివారం దర్శించుకున్నారు. అమలాపురంలో జరుగుతున్న ఒక సినిమా షూటింగ్ కు వచ్చిన ఆయన తన అమ్మమ్మ గారి ఊరు అయిన చింతలూరు వచ్చి ఉత్తర ముఖ వేంకటేశ్వరస్వామివారిని, నూకలమ్మ అమ్మవారి ఆలయాలను దర్శించుకున్నారు. ఆయనకు దేవస్థానం ఈవో ఉండవల్లి వీర్రాజు చౌదరి, చింతలూరు ఫణీంద్ర కుమార్, ఉత్సవ కమిటీ- అధ్యక్షులు గన్ని వెంకట్రావు, శ్రీమన్నారాయణ తదితరులు సాదర స్వాగతం పలికారు. అమ్మవారిని దర్శించుకున్న అనంతరం జెన్నీ మీడియాతో మాట్లాడుతూ తన చిన్ననాటి సంగతులను గుర్తు చేసుకున్నారు. ఒకప్పుడు ఊరు చివరగా ఉన్న అమ్మవారి ఆలయం ఇప్పుడు ఎంతో అభివృద్ధి చెందిందని సంతోషం వ్యక్తం చేశారు. ప్రజల సహకారంతో అమ్మవారి ఆలయం దినదినాభివృద్ధి చెందడం శుభపరిణామం అన్నారు. దేవాలయంలో జరుగుతున్న అభివృద్ధి పనులకు యాత్రికులు సహకారం అందించాలని, నూకాలమ్మ ఆలయం మరింతగా అభివృద్ధి చెందాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సతీష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# గుడిమల్కాపూర్‌లో కాల్పులు

## విచారణ చేపట్టిన పోలీసులు

**హైదరాబాద్, మార్చి29(సమయజ్యోతి):**

నగరంలో మళ్లీ కాల్పుల ఘటన గుడిమల్కాపూర్‌లో చోటుచేసుకుంది. దీంతో ఆప్రాంతవాసులు భయాందోళనకు లోనయ్యారు. ఆనం మీర్జా ఏర్పాటు చేసిన ఎక్స్‌పోలో వ్యాపారులు దుకాణాలు భారీగా ఏర్పాటు చేశారు. ఇద్దరు దుకాణాదారుల మధ్య ఓ విషయంలో వాగ్వాదం జరిగింది. ఘర్షణ తారాస్థాయికి చేరడంతో ఒక షాప్ కీపర్ గాలిలో కాల్పులు జరిపాడు. ఈ ఘటన జరగడంతో ఎక్స్‌పో చూడటానికి వచ్చిన సందర్శకులు అక్కడి నుంచి భయటకు పరుగులు తీశారు. కాల్పులు జరగడంతో ఆ ప్రాంతంలో హై టెన్షన్ వాతావరణం నెలకొంది. స్థానికులు పోలీసులకు సమాచారం అందజేశారు. సమాచారం తెలియడంతో వెంటనే సంఘటన జరిగిన స్థలానికి పోలీసులు వచ్చారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు. గాలిలో కాల్పులు జరిపిన వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నిందితుడు రెండు రౌండ్లు కాల్పులు జరిపినట్లు పోలీసులు నిర్ధరించారు. కాల్పుల ముందు అసలు ఏం జరిగిందనే విషయంపై పోలీసులు ఆరా తీశారు. కాల్పుల సంఘటనకు సబంధించి సీసీ కెమెరాలను పోలీసులు పరిశీలిస్తున్నారు.

# పదో పేపర్ల తరలింపులో

# పోస్టల్ సిబ్బంది నిర్లక్ష్యం

## జవాబు పత్రాలు డ్యామేజ్

## ఆందోళనలో విద్యార్థులు.. తల్లిదండ్రులు

**ఖమ్మం, మార్చి29(సమయజ్యోతి):**

ముఖ్యమైన పరీక్షల్లో అధికారులు ఎన్ని చర్యలు తీసుకుంటున్నా.. ఎక్కడో ఒకచోట కొందరు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. దీంతో అధికారులు, విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే పదో తరగతి పరీక్షలకు సంబంధించిన సైన్స్ పేపర్ 1 ఆన్సర్ షీట్లను తరలించడంతో పోస్టల్ సిబ్బంది నిర్లక్ష్యంపై విద్యార్థులు, తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కనీస జాగ్రత్తలు పాటించకుండా టెన్త్ పరీక్షల ఆన్సర్ పేపర్లు తరలిస్తుండటంతో అవి నలిగి పోయి డ్యామేజ్ అయ్యాయి. దీంతో పదో తరగతి విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎంతో జాగ్రత్తగా, భద్రంగా తీసుకెళ్లాల్సిన పదో తరగతి ఆన్సర్ పేపర్లను చిత్తు కాగితాల మాదరిగా మూటగట్టి తీసుకెళ్లడం పట్ల విద్యార్థులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విద్యార్థుల భవిష్యత్‌కు సంబంధించిన ప్రశ్నాపత్రాలను ఎంతో జాగ్రత్తగా తీసుకెళ్లాల్సి ఉండగా.. ఈ విధంగా పోస్టల్ సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరించడం దారుణమని మండిపడుతున్నారు. తాము రాసిన ఆన్సర్ షీట్లు ఎక్కడ చిరిగిపోయాయో అని.. వాల్యూయేషన్ చేసే సమయంలో సిబ్బంది వీటిని ఏవిధంగా పరిగణలోకి తీసుకుంటారో అని, మార్కులు ఏ విధంగా వేస్తారో అని భయపడుతున్న పరిస్థితి. కారేపల్లిలో పదో తరగతి పరీక్షలు జరిగిన తర్వాత సైన్స్ పేపర్ 1కు సంబంధించి ఆన్సర్ పేపర్లను పోస్టల్ సిబ్బంది జాగ్రత్తగా ప్యాక్ చేసి తరలించాల్సి ఉంది. అయితే ఆన్సర్ పేపర్లను సరైన విధంగా ప్యాక్ చేయకుండా పేపర్లను తరలించడం పట్ల సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. పరీక్షలు రాసిన విద్యార్థులు కూడా భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎగ్జామ్ పేపర్లను పోలీసు భద్రతతో తీసుకెళ్లి పరీక్షా కేంద్రాల్లో ఇచ్చి, విద్యార్థుల చేత పరీక్షలు రాయిస్తారో.. అదే విధంగా పరీక్ష రాసిన పేపర్లను కూడా అంతే జాగ్రత్తగా తీసుకెళ్లాల్సి ఉంటుంది. కానీ ఆన్సర్ పేపర్లను తరలించడంతో విద్యాశాఖ అధికారులు, పోస్టల్ సిబ్బంది మాత్రం పూర్తి నిర్లక్ష్యంగా వ్యవహరించారు. డ్యామేజ్ అయిన ఆన్సర్ పేపర్ల పరిస్థితి ఏంటి అని విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు.

# తెలుగు ప్రజల గుండెల్లో

# చిరస్థాయిగా నిలిచిన టిడిపి

## అడిపి అడ్రస్‌ను సవాల్ చేసిన వారే కనుమరుగు

## కోటిమంది సభ్యత్వం కలిగి ఉండడం సామాన్యం కాదు

## కేంద్రమంత్రి రామ్మోమన్ నాయుడు

**న్యూఢిల్లీ,మార్చి 29(సమయజ్యోతి):**

తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు కష్టపడి పనిచేయాలని.. కూటమి ప్రభుత్వ ఆలోచనలు ప్రజలకు వివరించాలని కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపారు. దేశ చరిత్రలో ఎన్నో పార్టీ వచ్చాయని.. పోయాయి కానీ తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన పార్టీ టీడీపీ అని చెప్పారు. తెలుగుదేశం పార్టీ తనకు కన్నతల్లితో సమానమని అన్నారు. బడుగు, బలహీన వర్గాలకు సీఎం చంద్రబాబు టీడీపీలో సముచిత స్థానం కల్పించారని ఉద్ఘాటించారు. దేశంలో చరిత్రలో నిలిచిపోయేలా కోటి మంది సభ్యత్వాలతో నడుస్తున్నది అంటే దానికి కారణం యువనేత లోకేష్ అని తెలిపారు.రెండు తెలుగు రాష్ట్రాల అభివృద్ధి కోసం చంద్రబాబు ఆధ్వర్యంలో కృషి చేస్తామని ఉద్ఘాటించారు. టీడీపీ అడ్రస్‌ను సవాల్ చేసిన వ్యక్తులే ప్రస్తుతం చరిత్రలో అడ్రస్ లేకుండా పోయారని అన్నారు. తమ కుటుంబానికి రాజకీయంగా అవకాశాలు కల్పించింది టీడీపీ మాత్రమేనని స్పష్టంచేశారు. కార్యకర్తలు తెలుగుదేశం పార్టీ రథసారథులని... వారి సంక్షేమం కోసం కృషి చేస్తామని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు. ఒక ప్రాంతీయ పార్టీగా ఎన్నో విజయాలు సాధించి.. జాతీయ రాజకీయాల్లో టీడీపీ కీలక పాత్ర పోషించిందని తెలుగుదేశం పార్లమెంటరీ పార్టీ నేత లావు శ్రీకృష్ణదేవరాయలు వ్యాఖ్యానించారు. తెలుగువారికి జాతీయ స్థాయిలో తెలుగుదేశం పార్టీ గుర్తింపు తెచ్చిందని చెప్పారు. ఒక ప్రాంతీయ పార్టీ జాతీయ స్థాయిలో ప్రధాన ప్రతిపక్షంగా ఎదిగిన ఘనత తెలుగుదేశం పార్టీకి దక్కుతుందని అన్నారు. ఒక ప్రాంతీయ పార్టీలో కోటిమంది సభ్యత్వాలు తీసుకోవడం సామాన్యమైన విషయం కాదన్నారు. కార్యకర్తలకు కేవలం టీడీపీ పార్టీలో మాత్రమే గుర్తింపు లభిస్తుందని తెలిపారు.రాబోయే కాలంలో రాష్ట్ర ప్రయోజనాల కోసం అందరూ కలిసి కష్టపడి పనిచేయాలని సూచించారు. రాష్ట్రాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలని... దానికోసం కార్యకర్త స్థాయి నుంచి ప్రతి ఒక్కరూ కష్టపడి పనిచేయాలని లావు శ్రీకృష్ణదేవరాయలు పేర్కొన్నారు.



# పవిత్రతకు ప్రతిరూపం రంజాన్

## నియమ బద్ధమైన జీవితానికి నిదర్శనం

**కడప,మార్చి29(సమయజ్యోతి):**

పవిత్రత అన్నది ప్రతి మతంలోనూ ఉంటుంది. ఆచార వ్యవహారాలు కూడా ఓ క్రమపద్ధతిలో మనిషిని నిలబెడుతాయి. ఇందుకు ముస్లింల ఉపావాసలు సాగించే రంజాన్ ప్రత్యక్ష ఉదాహరణ. పవిత్ర రంజాన్ సందర్భంగా నెలరోజులపాటు కఠిన ఉపవాసదీక్ష చేసి ముగించడం ఓ అరుదైన పవిత్ర కార్యక్రమం. ఇది కేవలం ముస్లిం మతంలోనే ఉంది. రంజాన్ మాసం సందర్భంగా నెలరోజులు ప్రతి ఒక్కరూ దీనిని పవిత్ర కార్యంగా అల్లాహ్ కోసం నియమ నిబంధనలతో పాటించడం బహుశా అరుదైన విశేషమైన ప్రక్రియగా చూడాలి. ఇందులో ఆరోగ్య సూత్రాలూ ఇమిడి ఉన్నాయి. భగవంతుడిపై ప్రేమా ఉంది. కఠిన ఆచారమూ ఉంది. రోజా మనలో ఉన్న మాలిన్యాన్ని కడిగేయడానికి ప్రయత్నిస్తుంది. చెడుకు దూరం చేసి.. సత్ప్రవర్తనవైపు నడిపిస్తుంది. ఖురాన్‌లో రోజా అంటే ఉపవాసం ప్రాధాన్యాన్ని అల్లాహ్ వెల్లడించారు. దీని ప్రకారం ప్రతి ముస్లిం తప్పక ఉపవాసం పాటించాల్సిందే. పేద వారి ఆకలి ఎలా ఉంటుందో తెలియజేయడమే దీని పరమార్థం. గత మాసం రోజులుగా ముస్లింలు రంజాన్ ఉపవాస దీక్షలు చేసి అత్యంతం నియమనిష్టలను ప్రదర్శించారు. ఆదివారం పాడ్యమి రోజు చంద్రవంక దర్శనంతో సోమవారం రంజాన్ పండుగను జరుపుకుంటారు. ఓ నియమబద్ధమైన జీవితానికి రంజాన్ తార్కారణంగా నిలుస్తుంది. ఇంతటి పవిత్రమైన ఈ మాసం ముగింపు సందర్భంగా ఈదుల్ ఫితర్ జరుపుకోవడం ద్వారా పవిత్ర రంజాన్ మాసం ముగుస్తుంది. ఈ నెలరోజుల కఠిన ఉపవాసంలో అనుసరించి న సన్మార్గాన్ని యేడాదంతా కొనసాగించాలని మహ్మద్ ప్రవక్త ఆదేశం. ఆ మేరకు అతి పవిత్ర రంజాన్ మాసం ముగిసింది. అల్లాహ్‌తో మన సంబంధాలు మరింత దృఢం చేసుకొనే అవకాశాన్ని రంజాన్ అందించింది. అల్లాహ్‌ను మన్నింపు కోరుకోవడానికీ, మనం ఎలాంటి స్థితిలో ఉన్నామో విశ్లేషించు కోవడానికీ, మన జీవిత లక్ష్యం, మన జీవిత గమ్యం గురించి ఆలోచించడానికీ, దైవాదేశాల ప్రకారం మన జీవితాల్ని చక్కదిద్దుకోవడానికీ అవసరమైన అవకాశాన్ని రంజాన్ మాసం కల్పించింది. ఆ అవకాశాన్ని మనం ఎంతవరకూ ఉపయోగించుకున్నామన్నది ఆలోచించుకోవడానికి ఈ నెల రోజులు ప్రతి ఒక్కరూ దీనిని సద్వినియోగం చేసుకోవడం ద్వారా భగవంతుడి ఆదేశాలను పాటిస్తారు. ఉపవాస నియమాలు ఎలా ఉంటాయంటే.. వేకువజామున 4 గంటల లోపు (సహర్) భోజనాది కార్యక్రమాలు పూర్తిచేయాలి. మళ్లీ సాయంత్రం 6.30 వరకు (ఇఫ్తార్) వరకు ఎటువంటి ఆహారం, నీరు తీసుకోకూడదు. లాలాజలం కూడా మింగకూడదు. రోజూ సుమారు 14 గంటల వరకు ఈ ఉపవాస దీక్ష ఉంటుంది. సహర్‌తో మొదలై ఇఫ్తార్‌తో రోజా ముగుస్తుంది. రోజాలకు సహర్, ఇఫ్తార్‌లు ప్రాణప్రదం. ముస్లింలు ఉపవాసం పాటించడానికి ముందు తెల్లవారుజామున భుజించడాన్ని సహర్ అంటారు. ఫజర్ నమాజ్‌కు ముందే లేచి తినడం వల్ల రోజంతా ఉత్సాహంగా గడపవచ్చు. దైవారాధనలు, ఖురాన్ పారాయణం చురుగ్గా చేసుకోవచ్చు. ఇదే సహర్‌లో ఉన్న శుభం. అల్లాహ్ అనుమతించిన వేళలో ఆహారం తీసుకోవడం ద్వారా.. ఉపవాసం పాటించాలన్న దైవాజ్ఞను నిర్వర్తించగలిగే శక్తి వస్తుంది. ఉపవాసం అంటే శరీరాన్ని కృశింపజేసుకోవడం కాదు. దైవంపై మనసు నిలపడం అని గ్రహించాలి. అందుకే సహర్ భుజించి సాయంత్రం వరకు దైవారాధనలో కాలం గడపాలి. బాలింతలకు, ప్రయాణంలో ఉన్నవారికి, రోగగ్రస్థులకు ఈ ఉపవాసం నుంచి మినహా యింపు ఉంటుంది. ఉపవాసం ఉన్న వ్యక్తి చెడుతలంపులకు దూరంగా ఉండాలి. అబద్ధాలు చెప్పకూడదు. ఘర్షణలకు దిగకూడదు. ఎవరైనా ఘర్షణకు దిగినా.. నేను ఉపవాసంలో ఉన్నానంటూ చెప్పుకుని తప్పుకోవాలి. ఇకపోతే ఖురాన్ ఘనమైన రాత్రిలో అవతరింపజేశారు. ఆ రాత్రి ఆత్మ, దైవదూతలు తమ ప్రభువు అనుమతితో ప్రతిఆజ్ఞను తీసుకొని అవతరిస్తారు. ఆ రాత్రి తెల్లవార్లూ పూర్తిగా శాంతి, శ్రేయాలే అవతరిస్తుంటాయి. ప్రవక్త ముహమ్మద్‌కు వినిపించిన దైవవాణి ఇది. అది వినిపించిన రాత్రి మరేదో కాదు లైలతుల్ ఖద్ర్. అదృష్ట, దురదృష్టాల నిర్ణయాల అమలుకు అల్లాహ్ దైవదూతలకు ఫర్మానాలు అందజేసే రాత్రి ఇది. ఖద్ర్ అంటే శ్రేష్ఠమైన అని మరో అర్థం ఉంది. అందుకే దీనిని శ్రేష్ఠమైన రాత్రిగా కూడా అభివర్ణించారు. రంజాన్ నెలలో చివరి పది రోజులు ఆయన మసీదులోని నాలుగు గోడలకే పరిమితం అయ్యేవారు. పూర్తిగా దైవారాధనలో మునిగిపోయేవారు. ఇలా పది రోజులు మసీదులోనే గడపడాన్ని 'ఏతికాఫ్' అంటారు. లైలతుల్ ఖద్ర్‌లో పూర్ణ విశ్వాసంతో, దైవం ప్రసాదించే ప్రతిఫలాన్ని ఆశించి ఆరాధన చేసిన వారి గత అపరాధాలన్నిటినీ దైవం క్షమిస్తాడు అని ప్రవక్త ఉపదేశించారు. అందుకు అనుగుణంగా రంజాన్ చివరి పదిరోజులు ముస్లింలు ఏతికాఫ్ పాటిస్తారు. ఖురాన్ పారాయణం చేస్తారు. రాత్రంతా దైవారాధనలో గడుపుతారు. పండుగ రోజున తలస్నానం చేయడం, సుగంధ ద్రవ్యాలు పూసుకోవడం, కొత్త దుస్తులు ధరించడం ఉత్తమం. ఇది మహా ప్రవక్త వారి ఆచరణ విధానం. నమాజ్ చదివిన తరువాత సలాములు చేస్తూ, పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ ఉత్సాహంగా, ఉల్లాసంగా బంధు, మిత్రులతో గడపాలి. ఎలాగైతే రంజాన్ నెలవంకను చూసి మనం ఉపవాసాలు ఉండడం మొదలుపెడతామో, అలాగే షవ్వాల్ నెలకు చెందిన నెలవంకను చూడగానే ఉపవాసాలను ఆపేసి, మరుసటి రోజు ఈదుల్ ఫిత్ర్ పండుగను జరుపుకోవాలి.

# టిడిపి ఆవిర్భావం రోజు చంద్రబాబు ఎక్కడ

## కాంగ్రెస్‌లో ఉంటూ..మామ ఎన్టీఆర్‌పై పోటీ చేస్తానన్నారు

## మాజీమంత్రి అంబటి రాంబాబు సెటైర్లు

**గుంటూరు,మార్చి 29(సమయజ్యోతి):**

టీడీపీ 43వ ఆవిర్భావ దినోత్సవాలను పార్టీ శ్రేణులు ఘనంగా జరుపుకున్న వేళ మాజీమంత్రి అంబటి రాంబాబు చంద్రబాబుపై సంచలన వ్యాఖ్యలు చేశారు. నిజమైన తెలుదేశం కార్యకర్తలకు, అభిమానులకు శుభాకాంక్షలు అని తెలిపారు. టీడీపీ తెలుగు ప్రజలకు ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు తేవటానికి పుట్టిన పార్టీ అని చెప్పారు.. ఆయన చెప్పిన చరిత్ర మామూలు చరిత్ర కాదు.. టీడీపీ ఆవిర్భవించిన రోజు చంద్రబాబు కాంగ్రెస్ జెండా మోస్తున్నారు.. ఇందిరాగాంధీ ఆజ్ఞాపిస్తే ఆయన మామ చంద్రబాబు మీదే పోటీ చేస్తా అన్నాడు.. ఎన్టీఆర్ పెట్టిన టీడీపీ జెండా పక్కన భారతదేశంలో ఉన్న అన్నీ పార్టీల జెండాలు పెట్టారు.. అధికారంలో లేనప్పుడు సూపర్ సిక్స్ అన్నారు.. వచ్చాక చేయలేమంటున్నారు.. చంద్రబాబు ఊసరవెల్లి రాజకీయాలకు పెట్టింది పేరు.. చంద్రబాబు జైల్లో ఉన్నప్పుడు వణికిపోయిన లోకేష్.. నాలుగుసార్లు ముఖ్యమంత్రి అయిన చంద్రబాబు తాను చేసిన గుర్తుంచుకునే పని చెప్పగలరా.. వైఎస్ఆర్ మీ కన్నా తక్కువకాలం చేసినా ఆయన పేరు చెబితే అనేక కార్యక్రమాలు గుర్తుకు వస్తాయి.. చంద్రబాబు పేరు చెబితే వెన్నుపోటు తప్ప ఏమీ గుర్తు రాదు.. ఈ పార్టీ కాదు ఇంకొక పార్టీ వీటిని తోసేస్తాడు.. రెండెకరాల చంద్రబాబు రెండువేల కోట్లకు పడగలెత్తాడు..చంద్రబాబు కుమారుడు కాబట్టే లోకేష్ మంత్రి అయ్యాడు.. కాంట్రాక్టర్ల కోసం చంద్రబాబు పోలవరాన్ని తాకట్టు పెట్టారు.. సంపద సృష్టిస్తానని చెప్పిన చంద్రబాబు ఇప్పుడు పీ4 అంటున్నారు.. అమరావతిని కూడా పరిపూర్ణం చేసే శక్తి చంద్రబాబుకు లేదు.. ప్రభుత్వం వచ్చి ఏడాదైనా ఇంకా మా ప్రభుత్వం మీదే నిందలు వేస్తారు.. దోచుకోవటం.. దాచుకోవటం తప్ప చంద్రబాబుకు ఏమీ తెలియదు.. ఓటుకు నోటులో టక్కున దొరికిపోయిన చంద్రబాబు.. ఏపీలో ఎన్నికలకు ఇంత ఖర్చు అవుతుంది అంటే అది చంద్రబాబు పుణ్యమే.. ఎక్కడి వెళ్ళినా రెడ్ బుక్ చర్చ జరుగుతుంది అని వ్యంగ్యం చేస్తున్న లోకేష్.. స్కిల్ స్కాం కేసులో చంద్రబాబు జైలుకు వెళ్లిన సమయంలో మీరు ఎన్ని పాట్లు పడ్డారు.. ఎన్నో ఆరోపణలు చేసి వణికిపోయారు.. అంత అహం పనికి రాదు రాజా.. అందరి బుక్ లో నీ పేరే రాస్తున్నారు పసి రాజా.. టీడీపీకి పని చేసిన మాకు పనులు చేయాలని మీ చుట్టూ తిరుగుతున్నారు.. కోర్టులు ఏ విధంగా స్పందిస్తున్నారో చూడాలి.. మీ రెడ్ బుక్ రాజ్యాంగం చూసి భయపడే వాళ్ళు లేరు.. టీ-డీపీని కబ్జా చేసి మాట్లాడుతున్నారు.. అవకాశవాద రాజకీయాలతో నడుస్తున్న పచ్చ పార్టీ.. సింగిల్ గా వస్తే మీరు ఏమీ చేయలేరు అని' అంబటి రాంబాబు వెల్లడించారు.



# పవిత్ర ప్రాంతాన్ని విహారయాత్రకు అడ్డా చేస్తారా

## పాపవినాశనం బోటింగ్ ఆలోచనపై మండిపడ్డ భూమన

**తిరుపతి,మార్చి 29(సమయజ్యోతి):**

తిరుమల పాపవినాశనం ఘటనపై టీటీడీ బోర్డు మాజీ చైర్మన్, వైకాపా నేత . భూమన కరుణాకర్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. భూమన కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ.. 'తిరుమల పాపవినాశనం జలాశయంలో బోటింగ్ చేస్తామని మళ్ళీ వెనక్కి తగ్గారు.. వైసిపి అధికారంలో ఉన్నప్పుడు చిన్న సమస్యను కూడా పెద్దగా చూపించారు.. పవిత్రమైన ప్రాంతాన్ని విహార యాత్రకు అడ్డాగా మార్చాలని చూశారు.. పవిత్రమైన పాపవినాశనం జలాలను అపవిత్రం చేశారు.. సనాతన ధర్మం కోసం నడుము బిగించినప్పటి నుండి పవన్ కల్యాణ్ కు నడుము నొప్పి వచ్చింది.. పాపవినాశనం ఘటనపై ఎందుకు పవన్ కల్యాణ్ స్పందించలేదని ప్రశ్నించారు. తిరుమలలో మద్యం, మాంసం దొరుకుతున్నాయి.. బాలాజీ నగర్ లో మద్యం పట్టు-కున్నట్లు- పోలిసులు బిల్ డప్ ఇచ్చారు.. తిరుమలలో మద్యం విచ్చలవిడిగా దొరుకు తుంది.. మద్యం, గంజాయి సేవించిన ఇద్దరు యువకులు యాత్రికులను కోట్టారు.. ఇంత జరుగుతున్నా టిడిపి స్పందించడం లేదు.. గుట్కా, హాన్స్, గంజాయి అమ్ముతున్నారు.. అయినా ప్రభుత్వం నుండి స్పందన లేదు.. అటవీశాఖ అధికారి పై ఎందుకు చర్చలు తీసుకోలేదు.. లడ్డు కల్తీ అంటూ అసత్య ప్రచారం చేశారు. వైసిపి మీద చేసినా ఆరోపణలు ఒక్కటి నిరూపించలేకపోయారు.. చంద్రబాబు, పవన్ కల్యాణ్, బిజెపి తిరుమలను నాశనం చేశాయి.. పాపవినాశనం ఘటనపై అటవీశాఖ మంత్రిగా పవన్ సమాధానం చెప్పాలి.. వెదరుకుప్పంలో పంచాయతీ ఆఫీస్ పై టిడిపి జెండా ఎగురవేశారు.. తిరుపతి కొ-కై-న్, గంజాయి విచ్చలవిడిగా అమ్ముతున్నారు. గంజాయి వనంగా తిరుపతిని మార్చారు. చిత్తూరు మురళి రెడ్డిపై ముప్పైమంది టిడిపి రౌడిలు దాడులు చేశారు.

# ఆదర్శం కోసం పుట్టిన పార్టీ టిడిపి

## టిడిపిలో కార్యకర్తలే ఫస్ట్..తరవాతే నాయకులు

## మనమంతా వారసులమే కానీ..నాయకులం కాము

## పార్టీ ఆవిర్భావ వేడుకల్లో చంద్రబాబు వెల్లడి

**అమరావతి,మార్చి 29(సమయజ్యోతి):**




ఒక మహనీయుడి విజన్ తెలుగుదేశం పార్టీ అని... ఎన్టీఆర్ వంటి వ్యక్తి మళ్లీ పుట్టరని టిడిపి అధినేత, సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. ఒక ఆదర్శం కోసం పుట్టిన పార్టీ టీడీపీ అని చెప్పుకొచ్చారు. పార్టీ పెట్టిన 9 నెలల్లో అధికారంలోకి వచ్చిన ఏకైక పార్టీ టీడీపీ అని అన్నారు. యువతను రాజకీయాల్లోకి తెచ్చిన నేత ఎన్టీఆర్ అని తెలిపారు. పార్టీకి మనమంతా వారసుల మని.. పెత్తం దారులం కాదన్నారు. 'నేను కూడా పార్టీకి అధ్యక్షుడిని.. టీమ్ లీడర్‌ను మాత్రమే. నా చుట్టూ తిరిగితే పదవులు రావు.. క్షేత్రస్థాయిలో పనిచేస్తేనే పదవులని అన్నారు. టీడీపీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేళ పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో బాబు మాట్లాడారు. పార్టీ శ్రేణులకు శుభాకాంక్షలు తెలిపారు. టీడీపీలో కార్యకర్తలే ఫస్ట్.. తర్వాతే నాయకులన్నారు. మంచికి మంచిగా ఉంటా.. లేదంటే తాట తీస్తానని హెచ్చరించారు. ఎవరు తప్పు చేసినా శిక్షించాల్సిందే అని అన్నారు. పార్టీలో కొత్తవాళ్లు, పాతవాళ్లు కలిసి పనిచేయాలని సూచించారు. కార్యకర్తలు హుషారుగా ఉంటే పార్టీకి ఓటమి ఉండదన్నారు. కార్యకర్తల్లో జోష్ తగ్గినప్పుడే ఇతర పార్టీలకు కొమ్ములొస్తాయన్నారు. తన జీవితంలో ఓటమిని అంగీకరించనని.. ఏపీని అభివృద్ధి చేసి నెంబర్ 1గా నిలబెడతానని స్పష్టం చేశారు. ప్రతి కార్యకర్తకు న్యాయం చేసే బాధ్యత తనదన్నారు. క్షేత్రస్థాయిలో పనిచేసేవారికి అండగా ఉంటానని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. రాష్ట్రంలో యువతకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శుభవార్త చెప్పారు. ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న డీఎస్సీపై సీఎం కీలక ప్రకటన చేశారు. ఏప్రిల్‌లో మెగా డీఎస్సీ నోటిఫికేషన్‌ను ఇవ్వనున్నట్లు ముఖ్యమంత్రి వెల్లడించారు. అలాగే మేలో తల్లికి వందనం పథకం అమలులోకి తీసుకువస్తామని తెలిపారు. అంతేకాకుండా రేపు మరో చరిత్రకు శ్రీకారం చుట్టబోతున్నామని చెప్పారు. పేదరికం లేని సమాజం కోసం పీ4, మార్గదర్శి - బంగారు కుటుంబం తీసుకొస్తున్నామని తెలిపారు. సంపద సృష్టించాలి.. ఆ సంపద పేదలకు చేరాలనేదే తన లక్ష్యమని స్పష్టం చేశారు. పేదరిక నిర్మూలనకు అందరూ సహకరించాలని కోరారు. జనాభా పెంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఇద్దరు పిల్లలకు తక్కువ కాకుండా కనాలని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. టీడీపీని లేకుండా చేయాలని చాలా మంది చూశారని.. టీడీపీని నాశనం చేయాలనుకున్నవారు కాలగర్భంలో కలిసిపోయారన్నారు. పార్టీని స్థాపించిన ముహూర్త బలం చాలా గొప్పదని తెలిపారు.తెలుగువారు ఉన్నంత రకు టీడీపీ ఉంటుందని వెల్లడించారు. తెలుగువారికి ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తెచ్చిన జెండా టీ-డీపీ అని అన్నారు. అన్ని వర్గాలకు టీ-డీపీ న్యాయం చేస్తుందని చెప్పారు. బీసీలంటే సమాజానికి వెన్నెముక అని గుర్తించిన పార్టీ టీ-డీపీ అని.. పదవుల్లో అన్ని సామాజిక వర్గాలకు ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. పార్లమెంట్‌లో ప్రధాన ప్రతిపక్షంగా పనిచేసిన పార్టీ టీ-డీపీ అని.. చరిత్రలో టీ-డీపీ నాటి స్వర్ణయుగం అని చెప్పుకునే రోజులు వస్తాయని అన్నారు. ఏపీని అప్పుల కుప్పగా మార్చి వెళ్లారని మండిపడ్డారు. విధ్వంసమైన రాష్ట్రాన్ని నిలబెట్టాలని ఆలోచించామని.. రాష్ట్రం కోసం జనసేన, బీజేపీతో జతకట్టామని తెలిపారు. 93 శాతం స్ట్రయిక్ రేట్‌తో అద్భుత విజయం సాధించామని.. నాడు టీ-డీపీ చేసిన పనులతో ఇప్పుడు తెలంగాణ నెంబర్ వన్‌గా ఉందన్నారు. ఐటీ- విప్లవాన్ని తీసుకొచ్చింది తెలుగుదేశం పార్టీయే అని చెప్పుకొచ్చారు. 83 రోజుల్లో కోటి సభ్యత్వాలు చేసిన ఏకైక పార్టీ టీడీపీ అని అన్నారు. 43వ ఆవిర్భావ వేడుకల్లో పలువురు మంత్రులు, పార్టీ ఎంపిలు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. ఈ క్రమంలో మంగళగిరి పార్టీ కార్యాలయంలో పండగవాతావరణం నెలకొంది.

# వక్ఫ్ బిల్లుకు వ్యతిరేకంగా ధర్నా

## మద్దతుగా పాల్గొన్న వైకాపా నేతలు

**విజయవాడ,మార్చి 29(సమయజ్యోతి):**

వక్ఫ్ సవరణ బిల్లు 2024కి వ్యతిరేకంగా ముస్లీం వర్గాలు చేస్తున్న మహా ధర్నాకి వైసీపి మద్దతు ఇచ్చింది. ఈ ధర్నాకు హాజరైన మాజీ మంత్రి పేర్నినాని, ఎమ్మెల్సీ అప్పిరెడ్డి, వైసీపీ నేతలు షేక్ ఆసిఫ్, నూరి ఫాతిమా, నారాయణమూర్తి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా పేర్ని నాని మాట్లాడుతూ.. వక్ఫ్ సవరణ బిల్లుకి వ్యతిరేకంగా జరుగుతున్న ఆందోళనకు మద్దతు ఇస్తున్నాం.. పార్లమెంట్ లో కూడా బిల్లుకు వ్యతిరేకంగా ఓటు వేస్తామని తేల్చి చెప్పారు. ఇక, ముస్లిం వ్యక్తుల సంప్రదాయాలు, వ్యవహారాల్లోకి రావడాన్ని వ్యతిరేకిస్తున్నాం.. ముస్లింలకు రంజాన్ తోఫా ఇస్తామని అధికారంలోకి వచ్చిన టీ-డీపీ.. రంజాన్ సమయంలో జరుగుతున్న దాడిని ఖండించడం లేదు అని మాజీమంత్రి పేర్నినాని పేర్కొన్నారు. ఇక, టీడీపీ పాలనకు బ్రిటిష్ పాలనకు పెద్ద తేడా లేదు అని పేర్నినాని ఆరోపించారు. సీఐఐకి వ్యతిరేకంగా అసెంబ్లీలో తీర్మానం చేసిన ఘనత జగన్ ది.. జగన్ చేసినట్లు- చంద్రబాబు చేయగలడా అని ప్రశ్నించారు. 40 ఏళ్ల అనుభవం నాలుగు సార్లు ముఖ్యమంత్రి అని చెప్పుకుంటే కాదు ఆచరణలో చేసి చూపించాలి.. పార్లమెంట్లో వక్ఫ్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా వైసీపీ పోరాటం చేస్తుంది అని వెల్లడించారు.

# మంచు విష్ణు కన్నప్ప విడుదల వాయిదా

**హైదరాబాద్,మార్చి29(సమయజ్యోతి):**

మంచు విష్ణు హీరోగా రూపొందుతున్న మైథలాజికల్ చిత్రం 'కన్నప్ప'. అయితే ఈ సినిమా ఏప్రిల్ 25వ తేదీన విడుదల కావాల్సింది. కానీ, విఎఫ్ఎక్స్ పనులు ఇంకా మెరుగ్గా రావడం కోసం ఈ సినిమా విడుదలను వాయిదా వేస్తున్నట్లు- విష్ణు స్వయంగా ప్రకటించారు. ఈ విషయాన్ని ఆయన ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు. ఈ సినిమా ద్వారా అత్యున్నత ప్రమాణాలు కలిగిన సినిమాటిక్ అనుభూతిని కలిగించాలి.. అందుకు కొన్ని వారాల సమయం కావాలి. విఎఫ్ఎక్స్ పనులు ఇంకా పూర్తి కాలేదు.

# పాస్టర్ ప్రవీణ్ డెత్ మిస్టరీపై దర్యాప్తు

## ఆయన ఎక్కడెక్కడికి వెళ్లిందనేదానిపై ఆరా

## ఏలూరు రేంజ్ ఐజీ అశోక్ కీలక ప్రకటన

**ఏలూరు,మార్చి 29(సమయజ్యోతి):**

సంచలనం సృష్టించిన పాస్టర్ ప్రవీణ్ మిస్టరీ డెత్ కేసుపై ఏలూరు రేంజ్ ఐజీ అశోక్ కీలక ప్రకటన చేశారు. పాస్టర్ ప్రవీణ్ ఈనెల 24వ తేదీన హైదరాబాద్ నుండి బయలుదేరి, రాజమండ్రి శివారు కొంతమూరు వద్ద అనుమానాస్పద రీతిలో మృతిచెందిన విషయం తెలిసిందే. ఐజీ అశోక్ మాట్లాడుతూ, పాస్టర్ ప్రవీణ్ 24వ తేదీ ఉదయం 11 గంటలకు హైదరాబాద్ నుంచి బయలుదేరారు. మధ్యాహ్నం 1 గంటకు చౌటుప్పల్ టోల్ గేట్ వద్దకు చేరుకున్నారు. విజయవాడలో 3 నుండి 4 గంటల పాటు గడిపారు. ఆయన అక్కడ ఎవరిని కలిశారు? ఏం చేశారు? అనే విషయంపై దర్యాప్తు కొనసాగుతోందని వెల్లడించారు. పాస్టర్ ప్రవీణ్ అనుమానాస్పద మృతి కేసులో ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు నాయుడు ప్రత్యేక చొరవ తీసుకుని, నిష్పక్షపాతంగా విచారణ జరిపించాలని అధికారులను ఆదేశించారు. ఈ కేసును ప్రతిష్టాత్మకంగా తీసుకున్న పోలీసు శాఖ, ఉన్నతాధికారుల సూచనల మేరకు దర్యాప్తును వేగవంతం చేసింది. పోలీసులు హైదరాబాద్ నుండి రాజమండ్రి వరకు పాస్టర్ ప్రవీణ్ ప్రయాణించిన మొత్తం 15 గంటల సీసీ కెమెరా ఫుటేజ్‌ను సేకరించి పరిశీలిస్తున్నారు. ప్రయాణ సమయంలో ఆయన ఎవరితో ఉన్నారు? ఎవరిని కలిశారు? వంటి అంశాలపై వివరంగా దర్యాప్తు చేపట్టారు.పాస్టర్ ప్రవీణ్ మృతదేహంపై నిర్వహించిన పోస్టుమార్టం ప్రాథమిక నివేదిక ఇప్పటికే అందింది. అయితే నివేదికలో పూర్తి వివరాలు అందలేదు. పోస్టుమార్టం రిపోర్ట్‌లో ఇంకా విశ్లేషణ అవసరమైన కీలక అంశాలు ఉన్నాయని పోలీసులు తెలిపారు. పాస్టర్ ప్రవీణ్ మృతదేహాన్ని పరిశీలించగా, చేతులు, కాళ్లపై రాపిడి గాయాలు ఉన్నట్లు- గుర్తించారు.

# పాస్టర్ హత్యకేసును తప్పదోవ పట్టించే యత్నం

## అంజలి ఆత్మహత్యపై సూసైడ్ నోట్ రాసినా చర్యలేవీ-మండిపడ్డ మాజీ ఎంపి మార్గాని భరత్

**రాజమండ్రి,మార్చి29(సమయజ్యోతి):**

తూర్పుగోదావరి జిల్లాలోని రాజమండ్రి గడిచిన నాలుగైదు రోజులుగా అట్టుడికి పోతుందని మాజీ ఎంపీ, వైకాపా నేత మార్గాని భరత్‌రామ్ ఆరోపించారు. మహిళలపై వేధింపులు మానభంగాలు జరుగుతున్నాయి.. పాస్టర్ ప్రవీణ్ మృతి కేసులో మంత్రి లోకేష్ బాధ్యత రహితంగా ట్విట్ చేయటం దారుణం.. పోస్టుమార్టం రిపోర్ట్ బయటకు రాకుండానే యాక్సిడెంట్ అని ఎలా నిర్ధారించారని ప్రశ్నించారు. ఇది బాధ్యతారహిత్యం కాదా.. క్రైస్తవ సంఘాలు ఇది హత్య అని ఘోషిస్తున్నాయి.. అలాగే, ఫార్మసిస్ట్ అంజలి తన ఆత్మహత్యకు సంబంధించిన పూర్తి వివరాలు సూసైడ్ నోట్లో వెల్లడించింది.. బొల్లినేని కిమ్స్ ఎంజీఎం దీపక్ ట్రాక్ రికార్డు కూడా చాలా బ్యాడ్ గా ఉంది.. అమ్మాయిని కొట్టిన ఫోటోలు కూడా త్వరలో విడుదల చేస్తామని మార్గాని భరత్ పేర్కొన్నారు. ఈ వ్యవహారంలో ప్రభుత్వ వైఫల్యం కొట్టొచ్చినట్లు కనిపిస్తుందని మార్గాని భరత్ ఆరోపించారు. సమస్యను పక్కదారి పట్టించే ప్రయత్నం జరుగుతుంది.. అమ్మాయి ఏ ఇంజక్షన్ తీసుకుందో ఆ విషయాన్ని తల్లిదండ్రులకు మూడో రోజున తెలిపారు.. తన అవయవాలు దానం చేయాలని, తాను మళ్ళీ పుట్టాలనుకోవడం లేదని సూసైడ్ నోట్ లో బాధితురాలు రాసింది.. నిందితుడు దీపక్ దీన్ని తారుమారు చేసే ప్రయత్నం చేశాడు.. ఆస్పత్రిలో సీసీ టీవీ రికార్డులను పూర్తిగా బయట పెట్టండని ఆయన డిమాండ్ చేశారు. బాధితురాలికి, ఆ కుటుంబానికి న్యాయం జరిగే వరకు పోరాడుతాం.. ఈనెల 23న రాత్రి 11 గంటలకు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు.. ఎఫ్ఐఆర్ డేట్ ను ఎందుకు మార్చారు.. ఇది అనేక అనుమానాలు తావిస్తుంది అని మార్గాని భరత్ రామ్ తెలిపారు. అయితే, హాస్పిటల్ మేనేజ్మెంట్ ను ఎందుకు ఎఫ్ఐఆర్ లో చేర్చలేదు అని మార్గాని భరత్‌రామ్ ప్రశ్నించారు. యువతి సూసైడ్ నోట్ దొరికిన తర్వాతే దీపక్ అబ్ స్కాండ్ అయ్యాడు.. దీపక్ తెలుగుదేశం పార్టీకి చెందిన వ్యక్తి, అతని మామ రాజమండ్రిలో క్రియాశీలక నాయకుడు అని పేర్కొన్నారు. అధికార పార్టీకి చెందినవారు కనుక ఈ అంశాన్ని తారుమారు చేసే ప్రయత్నం జరుగుతుందని అనిపిస్తుంది.. ఈ వ్యవహారంలో రాజకీయాలకు తావులేదు.. బాధితురాలి కుటు-ంబానికి న్యాయం జరగాలని కోరారు. ఈ వ్యవహారంలో స్థానిక ఎమ్మెల్యే కూడా అనేక అబద్ధాలు చెబుతున్నారు.. కూటమి ప్రభుత్వంలో విచ్చలవిడితనం పెరిగిపోయిందని వైసీపీ నేత మార్గాని భరత్ చెప్పుకొచ్చారు.



# శ్రీలంకలో ఎంజాయ్ చేస్తున్న భాగ్యశ్రీ

## ఫాటోల్ షేర్ చేస్తూ హంగామా

హీరోయిన్ భాగ్య శ్రీ బోర్సే గురించి ఎంత చెప్పినా తక్కువే. అందం, అభినయం ఈ ముద్దుగుమ్మ సొంతం. ప్రస్తుతం ఈ బ్యూటీ వరస సినిమాలతో ఫుల్ జోష్‌లో ఉంది. రవితేజ మిస్టర్ బచ్చన్ మూవీతో టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చింది ఈ చిన్నది. ఈ సినిమా తర్వాత ఈ అమ్మడు క్రేజ్ అమాంతం పెరిగింది. దీంతో వరసగా ఆఫర్స్ క్యూ కట్టాయి. ఇక ఎప్పుడూ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉండే ఈ చిన్నది తాజాగా తన సోషల్ మీడియాలో శ్రీలంకలో వెకేషన్ ఎంజాయ్ చేస్తున్న ఫొటోలను షేర్ చేసింది. శ్రీలంకలో వెకేషన్ ఎంజాయ్ చేస్తూ.. బెడ్ పై మామిడిపండ్ల ముక్కలను పెట్టుకొని, వాటిని వయ్యారంగా తింటూ ఫొటోలకు ఫోజులిచ్చింది. ఈ ఫొటోలను ఈ ముద్దుగుమ్మ తన ఇన్ స్టాలో షేర్ చేస్తూ.. శ్రీలంక వైబ్ కు మ్యాచ్ అయ్యేలా కాస్త స్వీట్ నెస్.. ఎవరైనా మామిడిని ప్రేమించే వారున్నారా అంటూ క్యాప్షన్ ఇచ్చింది. ప్రస్తుం ఈ ఫొటోస్ నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి.

## తెలుగులో చేసింది ఒక్కసినిమానే అయినా అమ్మడు అందాలు మాత్రం అదుర్స్



తాన్య రవిచంద్రన్... తెలుగు సినీప్రియులకు పరిచయం అవసరంలేని హీరోయిన్. ఉదయనిధి నటించిన నెంజుక్కు నీది చిత్రంతో సినీరంగంలోకి అడుగుపెట్టింది. మొదటి సినిమాతోనే అందం, అభినయంతో ప్రేక్షకులను కట్టిపడేసింది. ఆ తర్వాత ఆయన శిబిరాజ్ 'మాయోన్' , రవి మోహన్ 'అకిలన్' చిత్రాలలో నటించింది. ఇటీవలే అర్జున్ దాస్ ప్రధాన పాత్రలో నటించిన రసవాడి చిత్రంతో ఆడియన్స్ ముందుకు వచ్చింది. ప్రస్తుతం అరుణ్ విజయ్ నటిస్తున్న రెట్ట తల చిత్రీకరణలో బిజీగా ఉంది. తమిళంలో వరుస సినిమాలతో బిజీగా ఉన్న తాన్య.. ఇప్పుడు సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉంటుంది. తాజాగా ఈ అమ్మడు షేర్ చేసిన ఫోటోస్ ఇప్పుడు నెటిజన్స్ దృష్టిని ఆకర్షి స్తున్నాయి. లెహంగాలో మైండ్ బ్లాంక్ చేస్తోంది తాన్య. లెహంగాలో ట్రెడిషనల్ టచ్ ఇస్తూనే గ్లామర్ పోజులతో మతి పోగొట్టేస్తుంది తాన్య. నిషా కళ్లతో తాన్య మరింత గార్జియస్ గా కని పిస్తుంది. ప్రస్తుతం ఈ అమ్మడు షేర్ చేసిన ఫోటోస్ ఇప్పుడు నెట్టింట చక్కర్లు కొడు తున్నాయి. మెగాస్టార్ చిరంజీవి నటించిన గాడ్ ఫాదర్ చిత్రంలో కని పించింది తాన్య రవిచంద్రన్. ఇందులో చిరు, నయన తార చెల్లి పాత్రలో నటిం చింది. ఈ సినిమా తర్వాత తెలుగులో ఈ అమ్మడుకు అంతగా అవకాశాలు రాలేదు.

## దర్శకుడి కోసం కష్టపడుతున్న హృతిక్‌రోషన్

హృతిక్ రోషన్.. పేరుకి బాలీవుడ్ హీరో అయినా కూడా తెలుగులోనూ ఈయనకు ఫ్యాన్ ఫాలోయింగ్ బాగానే ఉంది. పైగా ఇప్పుడు ఎన్టీఆర్‌తో కలిసి వార్ 2లో నటిస్తున్నారు కాబట్టి హృతిక్ సినిమాల గురించి మనోళ్లు కూడా ఆరా తీస్తున్నారు. ఈ క్రమంలోనే వార్ 2 తర్వాత క్రిష్ 4 చేయబోతున్నారు హృతిక్ రోషన్. దీనికి దర్శకుడెవరో కూడా తేలిపోయిందిప్పుడు. హృతిక్ కెరీర్‌లో ఎన్ని సినిమాలున్నా.. క్రిష్ ఫ్రాంచైజీకి ప్రత్యేక స్థానం ఉంది. ఈ సిరీస్‌లో వచ్చిన కోయి మిల్ గయా, క్రిష్ 2, క్రిష్ 3 బ్లాక్‌బస్టర్ అయ్యాయి. అందుకే క్రిష్ 4 కోసం చాలా ఏళ్లుగా వేచి చూస్తున్నారు ఫ్యాన్స్. బడ్జెట్ కారణంగా హోల్డ్‌లో ఉన్న ఈ ప్రాజెక్ట్ ఎట్టకేలకు కన్ఫర్మ్ అయింది. హృతిక్ రోషన్ ఈ సినిమాతో దర్శకుడిగా మారుతున్నారు. 25 ఏళ్ళ కింద నిన్ను హీరోగా పరిచయం చేసిన నేను.. ఇప్పుడు దర్శకుడిగానూ పరిచయం చేస్తున్నానంటూ రాకేష్ రోషన్ ట్వీట్ చేసారు. ఆదిత్య చోప్రాతో కలిసి క్రిష్ 4 నిర్మిస్తున్నారీయన. త్వరలోనే ఈ సినిమా షూట్ షురూ కానుంది. మరి హీరోగా సక్సెస్ అయిన హృతిక్.. దర్శకుడిగానూ తన మార్క్ చూపిస్తారా లేదా అనేది చూడాలిక.





# టాలీవుడ్‌లో వరుస సినిమాలతో కీర్తిసురేష్ బిజీబిజీ

భోళా శంకర్ వచ్చి రెండేళ్లు కావొస్తుంది.. ఇప్పటి వరకు మరో తెలుగు సినిమా సైన్ చేయలేదు కీర్తి సురేష్. దానికి ముందు దసరాలో నానితో నటించారీమే. ఈ సినిమాలో వెన్నెల పాత్రకు మంచి రెస్పాన్స్ వచ్చింది. ఆ తర్వాత ఆఫర్స్ కూడా బాగానే వచ్చాయి. కానీ తమిళం, హిందీపైనే ఎక్కువగా ఫోకస్ చేసారు కీర్తి. తాజాగా మళ్లీ ఈమె చూపులు టాలీవుడ్‌పై పడుతున్నాయి. కీర్తి సురేష్ ఓకే అనాలే గానీ తెలుగులో ఈమెకు అవకాశాల కొరత ఎప్పుడూ రాలేదు. కాకపోతే చాలా సెలెక్టివ్‌గా కథలు ఎంచుకుంటారు కీర్తి. పైగా పెళ్లి హడావిడి, బాలీవుడ్ డెబ్యూ ఇవన్నీ ఉండేసరికి తెలియకుండానే తెలుగులో భారీ బ్రేక్ వచ్చేసింది. దీన్ని ఒకేసారి తీర్చేయాలని చూస్తున్నారు ఈ బ్యూటీ. అందుకే రెండు తెలుగు సినిమాలు సైన్ చేసినట్లు తెలుస్తుంది. కీర్తి సురేష్ నటిస్తున్న రివాల్వర్ రీటా, కన్నివేది త్వరలోనే విడుదల కానున్నాయి. వీటితో పాటు మలయాళంలో టొవినో థామస్‌తో ఓ సినిమా చేస్తున్నారు. అలాగే హిందీలో రణ్‌బీర్ కపూర్ సినిమాలోనూ ఆఫర్ వచ్చినట్లు టాక్. ఇవన్నీ ఉండగానే.. తాజాగా తెలుగులో నితిన్, విజయ్ దేవరకొండ సినిమాల్లో కీర్తికి ఆఫర్ వచ్చినట్లు తెలుస్తుంది. నితిన్ హీరోగా వేణు తెరకెక్కించబోయే ఎల్లమ్మ సినిమాలో కీర్తి సురేష్ హీరోయిన్‌గా ఎంపికైనట్లు ప్రచారం జరుగుతుంది. అలాగే విజయ్ దేవరకొండ, రవికిరణ్ కోలా రౌడీ జనార్ధనలోనూ ఈ భామే హీరోయిన్. ఈ రెండూ దిల్ రాజే నిర్మించబోతున్నారు. గతంలో ఇదే బ్యానర్‌లో నేను లోకల్ చేసారు కీర్తి. మొత్తానికి కాస్త గ్యాప్ ఇచ్చినా.. ఒకేసారి రెండు క్రేజీ ప్రాజెక్ట్‌లతో రాబోతున్నారు ఈ బ్యూటీ.

## రిలేషన్‌ను కాపాడుకోవడం ఎంతో కష్టం : విజయ్‌వర్మ

మొన్నటివరకు ప్రేమపక్షుల్లా విహరించిన మిల్కీ బ్యూటీ తమన్నా, నటుడు విజయ్ వర్మ రిలేషన్‌కి ఫులిస్టాప్ పడిందని కొద్ది రోజులుగా జోరుగా చర్చ నడుస్తుంది. ఇక వారిద్దరు కలిసి ఉండలేరని, ఎవరి దారులు వారు చూసుకున్నారంటూ కూడా ప్రచారం జరిగింది. ఈ సమయంలో విజయ్ వర్మ స్పందిస్తూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. రిలేషన్‌షిప్‌ను కాపాడుకోవడం ఎంతో కష్టమైన పని. దాన్ని ఐస్‌క్రీమ్ తిన్నట్లుగా ఆస్వాదించాలి. అప్పుడే సంతోషంగా ఉంటాము. సంతోషాన్ని కాదు బాధ, కోపం, చిరాకు.. ఇలా ప్రతి అంశాన్ని స్వీకరిస్తూ ముందుకుపోతేనే జీవితం బాగుంటుంది. మరోవైపు ఒక బంధాన్ని సంతోషంగా మార్చుకొనే సమయంలో ఎలాంటి పరిస్థితులనైనా స్వీకరించాల్సి ఉంటుందని విజయ్ వర్మ అన్నారు. ఇటీవల తమన్నా- విజయ్ వర్మ బ్రేకప్‌కి సంబంధించి కూడా అనేక ప్రచారాలు నడిచాయి. ఆ సమయంలో ఓ వేదికపై తమన్నా ప్రేమ గురించి మాట్లాడారు. నిస్వార్థమైన ప్రేమను నేను నమ్ముతాను. ప్రేమను ఎప్పుడైతే వ్యాపార లావాదేవీగా చూడటం మొదలుపెడతామో అప్పుడే సమస్యలు ఉత్పనన్నమవుతాయి అని ఓపెన్‌గా చెప్పుకొచ్చింది. తాను రిలేషన్‌లో ఉన్నప్పుడు కన్నా లేనప్పుడే చాలా ఆనందంగా ఉన్నాను. భాగస్వామి విషయంలో జాగ్రత్తగా లేకపోతే ఇబ్బందులు తప్పవు అని కూడా తమన్నా హెచ్చరించింది. విజయ్ వర్మ, తమన్నా దాదాపు రెండేళ్లు చెట్టాపట్టాలేసుకుని తిరిగారు. కాని ఇటీవల తమన్నా, వర్మలు జంటగా కనిపించడమే లేదు. ఏ కార్యక్రమానికైనా విడివిడిగానే హాజరవుతుండడంతో అందరిలో అనేక అనుమానాలు కలిగాయి. ఈ మధ్య రవీనా టాండన్ నివాసంలో జరిగిన హోలీ వేడుకల్లోనూ తమన్నా ఒంటరిగానే పాల్గొన్నారు. విజయ్ వర్మ సపరేట్‌గా వచ్చారు. సెలబ్రేషన్స్ కూడా విడివిడిగానే జరుపుకున్నారు. ఇక 2023లో విడుదలైన 'లస్ట్ స్టోరీస్ 2'లో తమన్నా, విజయ్ వర్మ నటించారు. ఈ సిరీస్ చిత్రీకరణ సమయంలోనే వీరిద్దరూ ప్రేమలో పడ్డారు. అప్పటి నుండి ఇద్దరు చాలా అన్యోన్యంగా ఉంటూ కలిసి తిరిగారు. కాని ఈ మధ్య మాత్రం ఎక్కడా ఇద్దరు కలిసున్న ఫొటోలు కూడా లేవు. దీంతో ఈ జంట నిజంగా విడిపోయారని ప్రచారం మొదలైంది.



EDITED, PRINTED AND PUBLISHED BY FAISAL KHAN PRINTED AT UJALA PRESS, LIG, 211 APHB COLONY ADILABAD, TELANGANA.
PUBLISHED FROM H.NO.4-4-120/C/3, SANJAY NAGAR COLONY, ADILABAD, TELANGANA STATE. EDITOR : FAISAL KHAN, RNI : APTEL/2013/53323, CELL : 94400 62685